# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | మంగళవారం, 15 అక్టోబర్ 2024 | సంపుటి: 17 | సంచిక: 158 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

శ్రీ క్రోధి నామ సంవత్సరం , ఆశ్వయుజ మాసము , దక్షిణాయణము , శరద్ రుతువు , సూర్యోదయం : 06:08 AM , సూర్యాస్తమయం : 06:03 PM. దిన ఆనందాది యోగము : రాక్షస యోగము, ఫలితము: కార్య నాశనం మిత్ర కలహం

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


### ఇండియన్ కోస్ట్‌గార్డ్ కొత్త చీఫ్‌గా

## ఎస్ పరమేష్

కేంద్ర ప్రభుత్వం ప్రకటన

న్యూఢిల్లీ,అక్టోబర్14(ప్రజాజ్యోతి: భారత తీర రక్షక దళం ఇండియన్ కోస్ట్ గార్డ్ కొత్త చీఫ్‌గా ఎస్ పరమేష్‌ను నియమిస్తున్నట్లు భారత ప్రభుత్వం సోమవారం ప్రకటించింది. ఈయన అక్టోబరు 15న అధికారికంగా బాధ్యతలు చేపట్టనున్నారు. గత నెలలో పూర్వపు చీఫ్

### దసరా పండగతో పెరిగిన మద్యం అమ్మకాలు

ఒక్కరోజే 200 కోట్ల అమ్మకాలు

హైదరాబాద్,అక్టోబర్14(ప్రజాజ్యోతి: దసరా పండుగ నేపథ్యంలో తెలంగాణలో జోరుగా మద్యం అమ్మకాలు కొనసాగాయి. రాష్ట్రంలో దసరా మద్యం అమ్మకాలు రూ. 1100 కోట్లు దాటాయి. ఈ నెల 11న ఒక్కరోజే రూ.200.44 కోట్లు, 10న రూ.152 కోట్ల మద్యం

## నేడు దామగుండం అడవిలో రాడార్ స్టేషన్ శంకుస్థాపన

- హాజరుకానున్న రక్షణ శాఖ మంత్రి రాజ్నాథ్ సింగ్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్




వికారాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 14(ప్రజా జ్యోతి): వికారాబాద్ జిల్లా దామగుండం అటవీ ప్రాంతంలో విఎల్ఎఫ్ ( వెరీ లో ఫ్రీక్వెన్సీ ) నేవీ రాడార్ స్టేషన్ శంకుస్థాపన కార్యక్రమ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ కేంద్ర నావికాదళ అధికారులతో కలసి క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి పరిశీలించారు. వికారాబాద్ సమీపలోని దామగుండం ప్రాంతంలో కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి లు మంగళవారం నేవి రాడర్ కేంద్రంకు

మిగతా 12లో..



### పెట్టుబడులు పెట్టే కంపెనీలకు

# ప్రోత్సాహం

## ఫాక్స్‌కాన్ కంపెనీ పురోగతిని పరిశీలించిన రేవంత్

హైదరాబాద్,అక్టోబర్14(ప్రజాజ్యోతి: తెలంగాణలో పెట్టుబడులు పెట్టడానికి ముందుకొచ్చే కంపెనీలకు కావలసిన మౌలిక సదుపాయాలు కల్పిస్తామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ విషయంలో సంస్థలకు ఎలాంటి అనుమానాలు అక్కరలేవన్నారు. పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబుతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి హైదరాబాద్ శివారు కొంగరకలాన్‌లోని ఫాక్స్ కాన్ కంపెనీని సోమవారం సాయంత్రం సందర్శించారు.



తెలంగాణలో మరిన్ని విభాగాల్లో పెట్టబడులకు ఫాక్స్ కాన్ ప్రతినిధులను సీఎం రేవంత్ రెడ్డి ఆహ్వానించారు. కొంగరకలాన్ లో ఫాక్స్‌కాన్ ప్రతినిధులతో సమావేశమై కంపెనీ పురోగతి, ఇతర అంశాలను సీఎం రేవంత్ రెడ్డి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఫాక్స్‌కాన్ చైర్మన్ యాంగ్ లియూతో సీఎం రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. రాష్ట్రంలో ఫాక్స్ కాన్ కంపెనీకి కావాల్సిన మౌలిక సదుపాయాల కల్పనలో అన్ని విధాలుగా సహకరిస్తామని స్పష్టం చేశారు.

### డోనాల్డ్ ట్రంప్‌పై మరోమారు హత్యాయత్నం

రెండు గన్‌లతో సంచరించిన వ్యక్తి అరెస్ట్

న్యూయార్క్,అక్టోబరు 14(ప్రజాజ్యోతి: అమెరికా మాజీ అధ్యక్షుడు, రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ పై మరోసారి హత్యాయత్నానికి ప్రయత్నించడం తీవ్ర కలకలం రేపింది. ఇటీవల కాలిఫోర్నియాలోని కోచెల్లాలో నిర్వహించిన ట్రంప్ ర్యాలీ నిర్వహిస్తున్న సమయంలో ఓ వ్యక్తి

మిగతా 12లో..




### క్యాట్‌ను ఆశ్రయించిన ఐఏఎస్‌లు

తెలంగాణలోనే కొనసాగించాలని రిక్వెస్ట్

హైదరాబాద్,అక్టోబర్14(ప్రజాజ్యోతి: తెలంగాణ కేడర్‌కు చెందిన పలువురు ఐఏఎస్ అధికారులను డీవోపీటీ ఏపీకి కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. తక్షణమే ఏపీలో రిపోర్ట్ చేయాలని ఆదేశించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో నలుగురు ఐఏఎస్ అధికారులు సోమవారం కేంద్ర పరిపాలన ట్రెబ్యునల్‌ను

మిగతా 12లో..



### తెలంగాణ ప్రయోజనాలు

# తాకట్టు

### మూసీ ఉనికినే దెబ్బతీసేలా రాడార్ సెంటర్

ఇక మూసీ సుందరీకరణలో అర్థం లేదు

వీఎల్ఎఫ్ రాడార్ స్టేషన్ ఏర్పాటుపై కేటీఆర్ ఆగ్రహం



హైదరాబాద్,అక్టోబర్14(ప్రజాజ్యోతి: వికారాబాద్ జిల్లా దామగుండంలో వీఎల్ఎఫ్ రాడార్ స్టేషన్ ఏర్పాటుకు కాంగ్రెస్ ప్రభుత్వం సన్నాహాలు చేయడంపై బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ మండిపడ్డారు. బిఆర్ఎస్ హయాంలో దీనిని రాకుండా చూశామని అన్నారు. వికారాబాద్ జిల్లా దామగుండం అటవీ ప్రాంతంలో నేవీకి సంబంధించిన వీఎల్ఎఫ్ రాడార్ స్టేషన్ నిర్మాణం ఏర్పాటును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు కేటీఆర్ తెలిపారు. ఓ వైపు మూసీ సుందరీకరణ ప్రాజెక్ట్ పేరుతో లక్షా 50 వేల కోట్లు ఖర్చు చేస్తామని చెబుతూనే మరోవైపు మూసీ నదిని పూర్తిగా ప్రమాదంలో పడేసే రాడార్ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం అంగీకారం తెలపడమేమిటని కేటీఆర్ ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఇదెక్కడి ద్వంద్వ వైఖరంటూ రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. ఏం ప్రయోజనాలు ఆశించి తెలంగాణ ప్రయోజనాలను తాకట్టు పెడుతున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ నెల 15వ తేదీన కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో కలిసి

మిగతా 2లో..

## సాయిబాబాకు ఘనంగా నివాళి

### గన్‌పార్క్ వద్ద నివాళి అర్పించిన ప్రముఖులు

### అనంతరం గాంధీ ఆస్పత్రికి బాడీ అప్పగింత

హైదరాబాద్,అక్టోబర్14(ప్రజాజ్యోతి: గన్‌పార్కులోని అమరవీరుల స్థూపం వద్ద ప్రొఫెసర్ సాయిబాబా పార్థివదేహానికి పలువురు నివాళులర్పించారు. అనంతరం ఇంటికి తరలించగా పలువురు నివాళి అర్పించారు. తదుపరి పార్థివదేహాన్ని గాంధీ ఆస్పత్రికి అప్పగించారు. అంతకుముందు గన్ పార్క్ వద్ద సీపీఐ నేత నారాయణతో పాటు పలువురు వామపక్ష నేతలు అంజలి ఘటించారు. సాయిబాబా అభిమానులు పెద్ద ఎత్తున అక్కడికి తరలివచ్చారు. కామ్రేడ్ సాయిబాబా అమర్‌రహే, లాల్ సలాం, ఇంక్విలాబ్ జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. గన్‌పార్కు వద్ద 5 నిమిషాల సంతాప

మిగతా 2లో..




### హైడ్రా ఆగితే.. హైదరాబాద్

# మరో వయనాడ్

కాంగ్రెస్ ప్రభుత్వం మీద బిజెపి, బిఆర్ఎస్ దుష్ప్రచారం

సాధ్యమైనంత తొందరగా లోకల్ బాడి ఎన్నికల నిర్వహణ

టీపీసీసీ చీఫ్ మహేష్‌కుమార్ గౌడ్ కీలక వ్యాఖ్యలు

నిజామాబాద్,అక్టోబర్14(ప్రజాజ్యోతి: ప్రభుత్వ భూములు, చెరువులు, కుంటలు, నాలాల పరిరక్షణ కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన హైడ్రా ఆగిపోతే.. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ మరో వయనాడ్ అవుతోందని టీపీసీసీ చీఫ్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. హైడ్రా అంశంలో వెనక్కి తగ్గేది లేదని.. హైడ్రా, మూసీ ప్రక్షాళన నిరంతరంగా కొనసాగుతోందని తేల్చి చెప్పారు. హైడ్రా, మూసీ ప్రక్షాళన మీద కేటీఆర్, హరీష్ రావు, కిషన్ రెడ్డిలవి చిల్లర మాటలని ఫైర్ అయ్యారు. నిజామాద్ జిల్లాలో పర్యటించిన మహేష్ కుమార్ గౌడ్.. ఎమ్మెల్సీ ఎన్నికలపై కాంగ్రెస్ కార్యకర్తలతో చర్చించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్‌దే విజయమని ధీమా వ్యక్తం చేశారు. గత పదేళ్లలో యువతకు ఉ ద్యోగాలు ఇవ్వని బీఆరెస్‌కు గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో పోటీ చేసే అర్హత లేదని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే పెద్ద ఎత్తున ఉ ద్యోగాలిచ్చామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మీద దుష్ప్రచారం చేయటానికి బీఆర్ఎస్, బీజేపీ ఒకటయ్యాయని.. సోషల్ మీడియా వేదికగా తప్పుడు ప్రచారం చేస్తున్నాయని

మిగతా 2లో..

### సమాజ శ్రేయస్సులో సంస్థల పాత్ర

ఆర్థికశాస్త్రంలో ముగ్గురికి నోబెల్

స్టాక్‌మోమ్,అక్టోబర్14(ప్రజాజ్యోతి: ఆర్థికశాస్త్రంలో ముగ్గురు శాస్త్రవేత్తలకు నోబెల్ బహుమతి వరించింది. రాయల్ స్వీడిష్

మిగతా 12లో..



## హెజ్బొల్లా భీకర దాడి..

### ఇజ్రాయెల్ ఆర్మీ చీఫ్ దుర్మరణం?

లెబనాన్,అక్టోబర్14(ప్రజాజ్యోతి: ఏడాదిగా సాగుతున్న హమాస్-ఇజ్రాయెల్ యుద్ధంలో కీలక మలుపు. ఇటీవలి కాలంలో హమాస్ ను వదిలేసి లెబనాన్ ఉగ్ర సంస్థ హెజ్బొల్లాను టార్గెట్ చేసిన ఇజ్రాయెల్ కు భారీ షాక్.. ఎవరూ ఊహించని విధంగా.. కనీసం కలలో కూడా తలచుకోని రీతిగా ఇజ్రాయెల్ కు ఎదురుదెబ్బ తగిలింది. అది కూడా ఏకంగా ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్ (ఐడీఎఫ్) చీఫ్ మృతి చెందినట్లు ప్రచారం జరుగుతోంది. అదే నిజమైతే గనుక తీవ్ర పరిణామాలే ఉంటాయి. అమెరికా నుంచి శ్రీలంక వరకు ప్రపంచంలో ఎన్నో దేశాలకు సైన్యాలు ఉండొచ్చు. కానీ,

మిగతా 12లో..



### ఉపాధి రంగాల్లో దివ్యాంగులకు

## అవకాశాలు తక్కువ

సాధారణస్థాయి వారితో పోటీ పడలేక పోతున్నారు

వికాలాంగుల కోసం జాబ్ పోర్టల్ ప్రారంభించిన మంత్రి సీతక్క




హైదరాబాద్,అక్టోబర్14(ప్రజాజ్యోతి: ఉపాధి రంగాల్లో దివ్యాంగులకు అవకాశాలు తక్కువగా ఉన్నాయని.. పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. ఇతర వర్గాల వారిలా ఫైట్ చేయాలంటే ఎన్నో అవరోధాలు

మిగతా 12లో..

### బిఆర్ఎస్ బాటలోనే

# కాంగ్రెస్ పాలన

తక్కువ కాలంలోనే అప్రతిష్ట మూటకట్టుకున్న రేవంత్

మూసీ పేరుతో పేదల ఇళ్లు కూలగొడుతున్నారు

నవంబర్ 1నుంచి బిజెపి ఉద్యమబాటు పడుతుంది

కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వెల్లడి

వరంగల్,అక్టోబర్14(ప్రజాజ్యోతి: నవంబర్ 1 నుంచి బీజేపీ ఉద్యమ బాట పట్ట నుందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. తెలంగాణ సాధించుకున్న తర్వాత 10 సంవత్సరాల పాలనలో గత ప్రభుత్వాలు రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించాయని మండిపడ్డారు. కేసీఆర్ కుటుంబ పాలనలో రాష్ట్రం వెనుకబడిందన్నారు. రాష్ట్రంలో ఎలాంటి సంక్షేమ సరిగా పథకాలు అమలు కాలేదని ఆరోపించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం

మిగతా 12లో..

# సంపాదకీయం

## రాజకీయ సంస్కరణలతోనే సురాజ్యం సాధ్యం !

కోట్లాదిమందిని పేదరికం నుంచి విముక్తం చేసామని ప్రధాని మోడీ గత దశాబ్ద కాలంగా పదేపదే ప్రకటి స్తున్నారు. దేశం ఆర్థిక అభివృద్ధిలో దూసుకుని పోతోందని అంటున్నారు. కానీ క్షేత్రస్థాయిలో పరిస్థితులు వేరుగా ఉన్నాయి. వీటిని పట్టించుకోవడం లేదు. అంతెందుకు అంత్యోదయ అన్నయోజన కింద సరఫరా చేసే ఉచిత బియ్యం పథకాన్ని వచ్చే డిసెంబర్ వరకు పొడిగించారు. అంటే పేదరికం ఉన్నట్లా లేనట్లా అన్నది గమనించాలి. ధరలు దాడులు చేస్తుంటే.. మధ్యతరగతి వారు కూడా పేదలుగా మారుతున్నారు. ఉప్పులు పప్పులు, బియ్యం ధరలు పెరుగుతున్నా కేంద్ర రాష్ట్రాలు వీటి గురించి పట్టించుకోవడం లేదు. ధరలను అదుపు చేసే ప్రయత్నాలు చేయడం లేదు. ధాన్యం రాశులు కుప్పలుతెప్పలుగా మూలుగుతున్నా బియ్యం ధరలు అదుపు కావడం లేదు. కూరగయాల ధరలు విపరీతంగా పెరిగి పోతున్నాయి. పప్పులు, ఉల్లిగడ్డలు, నూనెల ధరలు కూడా అడ్డూ అదుపులేకుండా పెరుగుతున్నాయి. ధరలను అదుపు చేసే విషయంలో కేంద్రం కనీసంగా అయినా రాష్ట్రాలతో మాట్లాడడం లేదు. ఎంతసేపు రాజకీయాలు, ఎన్నికల గొడవ తప్ప ప్రజల అవస్థలు పట్టడం లేదు. రాజకీయ అవినీతి కారణంగా ప్రజల సమస్యలు పక్కకు పోతున్నాయి. అలాగే రాజకీయ నాయకుల అవినీతిపై తక్షణం విచారణ జరిగేలా చట్టాల్లో మార్పులు రావాలి. సామాన్యులకు ఎలా అయితే చట్టబద్ధ విచారణ సాగి, శిక్షలు పడుతున్నాయో రాజకీయాల ను, పాలనను అడ్డం పెట్టుకుని కోట్లు గడిస్తున్న నాయకులకు కూడా అలాగే విచారణ జరగాలి. అందుకు తగ్గ కఠిన శిక్షలు పడాలి. ఇలాంటి సంస్కరణలపై దేశవ్యాప్తంగా చర్చ జరగాలి. అక్రమంగా వేలకోట్లు సంపాదిస్తున్న వారంతా మహా నేతాలుగా చలామణి అవుతున్నారు. ఇకపోతే రాష్ట్రాల్లో అధికారంలో ఉండగా అవినీతికి పాల్పడిన నేతలను విచారించి కఠినచర్యలు తీసుకునే అధికారం కేంద్రప్రభుత్వానికి ఉండాలి. కేంద్రంలో అవినీతి జరిగితే కూడా నేతలను తక్షణం విచారించే రాజ్యాంగ వ్యవస్థ రావాలి. ఎప్పటికప్పుడు సంస్కరణలు చేసుకుంటూ.. రాజ్యాంగాన్ని సవరించుకుంటున్న మనం ఈ విషయంలో కూడా సవరణలకు పూనుకోవాలి. ప్రాంతీయ పార్టీలు అధికారంలోకి రావడం వల్ల ఆయా నేతల కారణంగా ఎక్కువ శాతం అవినీతికి ఆస్కారం ఏర్పడింది. అలాంటి వారి పనిపట్టే చట్టబద్ధ వ్యవస్థ ఉండాలి. రాజకీయ పార్టీల నేతల అవినీతిపై సత్వర విచారణకు సుప్రీం సూచించినా అడుగు ముందుకు పడడం లేదు. ఈ క్రమంలో రాజకీయ వ్యవస్థలో మార్పులు రావాల్సిన అవసరం ఉంది. భారత జనాభా 140 కోట్లకు చేరిన క్రమంలో ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేరడం లేదు. పెరుగుతున్న ప్రజల అవసరాలకు అనుగుణంగా పంటల ఉత్పత్తి పెంచాలి. జనాభా నియంత్రణ చర్యలు కఠినంగా అమలు చేయాలి. పాలకుల్లో మార్పులు రావడం లేదు కనుక ప్రజల్లో చైతన్యం రావాలి. ఒకే పార్టీలో ఉంటున్న కొందరు గుత్తాధిపత్యం చెలాయి స్తున్నారు. పాలనలో ఒక్కరే నిరంతరంగా ఉండే విధానం పోవాలి. పార్లమెంట్, అసెంబ్లీలకు ఒక్కరినే నిరంతరంగా ఎన్నుకునే విధానం కూడా మంచిది కాదు. ఇలా చేయడం వల్ల కొందరే అధికారాన్ని గుప్పిట్లో పెట్టుకుని పెత్తనం చెలాయిస్తున్నారు. ఐదేళ్ల కాలానికి ఎన్నికైతే మరో ఐదేళ్ల అధికారం కోసం మాత్రమే ఓటుబ్యాంక్ ప్రణాళికలు అమలు చేస్తున్నారు. ఈ క్రమంలో రాజకీయాల్లో రొటేషన్ పద్ధతి రావాలి. అమెరికా తరహాలో కేవలం రెండు పర్యాయాలు మాత్రమే ఎన్నికల్లో పోటీచేసే విధానం రావాలి. ఒక్కరే ఏళ్లతరబడి ఎంపిలుగా, ఎమ్మెల్యేలుగా గెలవకుండా రెండు టర్ముల కాలాన్ని పరిగణించాలి. దానిని కూడా నాలుగేళ్లకే కుదించాలి. ఈ మేరకు రాజ్యాంగంలో సవరణలు రావాల్సి ఉంది. అప్పుడే యువతకు అవకాశం వస్తుంది. యువత రాజీకాయల్లోకి వస్తేనే మార్పులు కూడా వస్తాయి. ఎన్నికల్లో పోటీ చేసేవారికి అర్హతలను కూడా నిర్ణయించాలి. ఇలా అర్హతలు లేకపోవడం వల్లనే స్వాతంత్ర్యానంతరం ప్రజాస్వామ్య ఫలాలు అందరికీ అందడం లేదు. కొందరే పాలకులుగా ఉంటూ..ప్రజల ఆకాంక్షలను విస్మరిస్తున్నారు. అందుకే 77 ఏళ్ల స్వాతంత్ర్యోత్సవంలో ఇంకా పేదలు పేదలుగానే ఉన్నారు. ఆకలి కోసం అలమటిస్తున్న వారు అలాగే ఉన్నారు. రాజకీయ నేతలు కూడా పేదల పేరు చెప్పి పబ్బం గడుపుకుంటున్నారు. ఇదంతా కూడా పాలకుల నిర్లక్ష్యంగానే చూడాలి. మనం వేసే ఓటు సక్రమంగా పనిచేస్తుందా లేదా అన్నది ప్రజలు ఆలోచన చేయాలి. రాజకీయ నేతలను నిలదీయాలి. గ్రామస్థాయిలో నిలదీతలను ప్రజలు అలవర్చుకోవాలి. మన ఓటును ఆయుధంగా చేసుకుని దేశాన్ని సక్రంగా ముందుకు తీసుకుని వెళుతున్నారా లేదా అన్న ఆలోచన చేయాలి. ఏదో ఓటేశామన్న నిర్లిప్త ధోరణి కారణంగా పాలకులు రాజకీయాలను వ్యాపారంగా మార్చుకుని, అధికారం చేతబట్టి శాసిస్తున్నారు. వారి కుటుంబాలను యావత్తూ రాజకీయాల్లోకి దింపి వ్యాపారాలు చేసుకుంటున్నారు. ప్రజలను ఓటుబ్యాంకుగా తయారుచేసుకుని వారిని మభ్యపెట్టడం అలవర్చుకున్నారు. ఎన్నికల అక్రమాల్లో ఆరితేరిన నేతలంతా పాలకులుగా పెత్తనం చెలాయిస్తున్నారు. ఓట్లను కొనుగోలు చేయడం ఎలాగో నేర్చుకున్నారు. తమకు అనుకూలమైన ఎన్నికల అధికారులను, పోలీస్ అధికారులను అడ్డం పెట్టుకుని ఓట్లను వేయించుకుని ఎన్నికవుతున్నారు. ఈ విధానం పోవాలంటే ఎన్నికల్లో భారీ సంస్కరణలు రావాలి. ఒక్కరే నిరంతరంగా సర్పంచ్ నుంచి ఎంపి వరకు ఎన్నికయ్యే పద్ధతికి స్వస్తి పలకాలి. చట్టసభల్లో అమెరికా లాగా కేవలం రెండు పర్యాయాలు మాత్రమే పోటీచేసే అవకాశం మాత్రమే ఉండాలి. ఎంపి, లేదా ఎమ్మెల్యేగా గెలిచిన వారు రెండు టర్మ్‌లకు మించి పనిచేయకుండా చట్టబద్ధ విధానం అమల్లోకి తీసుకుని రావాలి. అలాగే ఒక్కచోట నుంచి పోటీ చేసేలా కూడా మార్పులు రావాలి. జీవితాంతం ఒక్కరే ఎంపిగా లేదా ఎమ్మెల్యేగా ఉండే విధానం పోవాలి. దీనికి తక్షణ రాజ్యాంగ సవరణ అవసరం. దీనిపై ప్రజల్లో చైతన్యం వస్తే తప్ప వారు ప్రజల సమస్యలను చర్చించారు.కొందరు నాయకులు మాత్రమే నిరంతరంగా అధికారాన్ని అడ్డం పెట్టుకునే ఆగత్యం ఉండదు. అలాగే కుటుంబంలో ఒక్కరికి ఒకే పదవి అన్న విధానం కూడా రావాలి. వారసత్వ రాజకీయాలను అడ్డుకోవడానికి ఇది దోహద పడగలదు. దేశంలోని యువత, మేధావులు దీనిపై చర్చచేయాలి. రాజకీయ అవినీతిని నిరోధించేలా రాజ్యాంగ సంస్కరణలకు శ్రీకారం చుడితేనే మన ప్రజాస్టామ్యానికి అర్థం ఉంటుంది. మన ప్రజాస్వామ్యం బలపడుతుంది. ఇలాంటి విషయాల్లో ఎంతమేరకు సత్ఫలితాలు సాధించామో ప్రజలు,మేధావులు చర్చించావాల్సిన అవసరం ఇప్పుడు ఏర్పడింది. అలాగే కొందరే ఎల్లకాలం పాలకులుగా ఉండడంతో భారత పాలనా తీరులో మార్పు రావడంలేదు. అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా పరిఢవిల్లుతున్నా అది కేవలం పాలకులకు మాత్రమే ఉపయోగపడుతోంది. ఈ రకమైన సంస్కరణలకు జనం ఉద్యమించాలి. అప్పుడే పార్లమెంటులో చట్టం రాగలదు.

# ఉక్కిరిబిక్కి చేస్తున్న వైవిధ్య వాతావరణం

**గ్లోబల్ వార్మింగ్, క్యుములోనింబస్ మేఘాల ప్రభావం**
**అప్పుడే ఎండ..అప్పుడే వానల పరిస్థితి**
**అడపాదడపా తప్పని కరెంట్ కోతలు**

హైదరాబాద్,అక్టోబరు 14(ప్రజాజ్యోతి: అక్టోబర్ నెలలో సాధారణంగా చలి ఉండాలి. కానీ ఇప్పుడు భిన్నమైన వాతావరణంతో ప్రజలు గందరగోళానికి గురవుతున్నారు. ఉక్కపోతులు ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. ఉదయం ఎండలు దంచేస్తుంటే.. సాయంత్రం అడపాదడపా వర్షం కురుస్తుంది. ఆ వెంటనే చలి తీవ్రత ఉంటుంది. ఇక రాత్రి ఉక్కపోతతో ప్రజలు ఉక్కిరిబిక్కిరవుతున్నారు. ఇలా రాష్ట్రవ్యాప్తంగా విరుద్ధమైన వాతావరణంతో ప్రజలు సతమతమవుతున్నారు. ఇలాంటి వాతావరణం గతంలో ఎన్నడూ చూడలేదని స్థానికులు పేర్కొంటున్నారు. ఉదయం 7 నుంచే సూర్యుడు తన ప్రతాపం చూపుతున్నాడు. సాయంత్రం 5 వరకు ఎండ తీవ్రత ఉంటున్నది. ఎండ తీవ్రతతోపాటు ఉకపోత అధికంగా ఉంటుంది. ఈ వేడికి వృద్ధులు, చిన్న పిల్లలు తీవ్ర అస్వస్థతకు గురవుతున్నారు. పల్లె, పట్టణం అనే తేడా లేకుండా.. ఇలాంటి వాతావరణం గత వారం రోజులుగా ఉంటున్నది. 20 నిమిషాలు బయట తిరిగితేనే.. త్వరగా డీహైడ్రేషన్‌కు గురై.. తొందరగా అలిసిపోతున్నారు. పట్టణాలతో పోలిస్తే గ్రామాల్లో ఈ పరిస్థితులు అధికంగా ఉన్నాయి. కొన్ని జిల్లాల్లో గరిష్ఠ పగటి ఉష్ణోగ్రతలు 36 డిగ్రీల వరకు నమోదవుతున్నాయి.ఈ వేడి కారణంగా తాము పని చేసుకోలేకపోతున్నట్టు రైతులు వాపోతున్నారు. పంటలు చేతికొచ్చే సమయం కావడంతో ఇబ్బంది పడుతున్నారు. రాత్రంతా ఫ్యాన్లు, ఏసీలు తిరుగుతున్నా ఉకపోత నుంచి ఉపశమనం లభించడం లేదని ప్రజలు వాపోతున్నారు. గ్లోబల్‌వార్మింగ్‌కు తోడు క్యుములోనింబస్ మేఘాల ప్రభావంతో ఈ వైవిధ్యమైన వాతావరణ పరిస్థితులు నెలకొన్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు అంటున్నారు. దీనికితోడు కరెంట్ కోతలు పెరిగాయి. గతంతో పోలిస్తే కరెంట్ కట్స్ నిత్యం కనిపిస్తున్నాయి. నిరంతరాయంగా విద్యుత్ సరఫరా మాత్రం సాగడం లేదు. ఎసిలు, ఫ్యాన్లు లేకుండా గడపలేని పరిస్థితి వచ్చింది. కరెంట్ ఛార్జీలు కూడా పెరుగుతున్నాయి. విద్యుత్ వినియోగం కూడా పెరిగిందని అధికారులు కూడా అంచావేస్తున్నారు.

## తెలంగాణ ప్రయోజనాలు

# తాకట్టు



మొదటిపేజీ తరువాయి..

ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేస్తుండటాన్ని బీఆర్ఎస్ పార్టీ వ్యతిరేకిస్తుందన్నారు. రామగుండంలో రాడార్ ఏర్పాటు కారణంగా పర్యావరణానికి తీవ్రంగా నష్టం వాటిల్లుతుందని కేటీఆర్ చెప్పారు. దాదాపు 2900 ఎకరాల అటవీ భూభాగంతో పాటు 12 లక్షల చెట్లను నరికివేసి ఈ ప్రాజెక్ట్ నిర్మాణం చేపట్టనున్నారన్నారు. జనవాసాలే లేని చోట ఏర్పాటు చేయాల్సిన రాడార్ కేంద్రాన్ని ఎందుకు తెలంగాణలో నిర్మిస్తున్నారో చెప్పాలన్నారు. మాట్లాడితే మూసీ పరిరక్షణ అని చెబుతున్న ముఖ్యమంత్రి మూసీనే ప్రమాదంలో పెట్టే ఈ ప్రాజెక్టుకు ఎందుకు అంగీకారం తెలిపారో చెప్పాలన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న పదేళ్ల సమయంలో ఎంత ఒత్తిడి తెచ్చినప్పటికీ తమ ప్రభుత్వం ఈ ప్రాజెక్టుకు అంగీకారం తెలపలేదని కేటీఆర్ గుర్తు చేశారు. దేశంలోనే అటవీ సామర్థ్యాన్ని పెంచేందుకు హరితహారం చేపట్టి అటవీ విస్తీర్ణాన్ని బీఆర్ఎస్ సర్కార్ పెంచిందన్నారు. అలాంటిది రేవంత్ రెడ్డి సర్కార్ అధికారంలోకి వచ్చిన వెంటనే దాదాపు 2900 ఎకరాల అటవీ భూభాగాన్ని నాశనం చేసేలా చర్యలు చేపట్టడమేమిటని కేటీఆర్ ప్రశ్నించారు. ంగానది జన్మస్థానం గంగోత్రి వద్ద 150 కిలోమీటర్ల పరిధిని కేంద్రం ఎకో సెన్సిటివ్ జోన్‌గా ప్రకటించిన విషయాన్ని కేటీఆర్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. గంగోత్రికి ఒక న్యాయం, మా మూసీ నదికి మరో న్యాయమా అంటూ నిలదీశారు. దామగుండంలో ఏర్పాటు చేస్తున్న రాడార్ కేంద్రం వికారాబాద్ అడవుల్లోనే మూసీ జన్మస్థానంలోనే ఉందన్నారు. నది పుట్టిన ప్రాంతాన్ని 'ఎకో సెన్సిటివ్ జోన్'గా ప్రకటించాలని డిమాండ్ చేశారు. నేవీ రాడార్ ఏర్పాటుతో మూసీ నది అంతర్ధానం అయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. 'సోర్స్ అఫ్ ద రివర్'పై ఇది గొడ్డలి పెట్టని చెప్పారు. మూసీ నది పురుడు పోసుకున్న చోట 12 లక్షల చెట్ల నరికివేతతో కోలుకోలేని అనర్థం జరుగుతుందన్నారు. పర్యావరణ సమతుల్యతకు పెను ప్రమాదాన్ని సృష్టించే ఈ ప్రాజెక్టును విరమించుకోవాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. రాడార్ కేంద్రానికి వ్యతిరేకంగా పర్యావరణ వేత్తలతో కలిసి బీఆర్ఎస్ పోరాటం.. ÷ూసీ నదిని ఫణంగా పెట్టేందుకు సహకరిస్తూ మరో వైపు మూసీ పరిరక్షణ అంటూ ముఖ్యమంత్రి డ్రామాలు చేస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. మూసీ పరిరక్షణపై ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే రాడార్ నిర్మాణానికి ఎట్టి పరిస్థితుల్లో అంగీకారం తెలిపేది కాదన్నారు. మూసీ పేరుతో వేల కోట్ల దోపిడీ చేయాలన్న ఆలోచనే తప్ప నిజంగా నది పరిరక్షణపై ఈ ప్రభుత్వానికి ఎలాంటి చిత్తశుద్ధి లేదన్నారు. దేశ రక్షణ విషయంలో తెలంగాణ ముందుంటుంది కానీ జనావాసాలు లేని చోట ఏర్పాటు చేయాల్సిన రాడార్ కేంద్రాన్ని ఈ ప్రాంతంలో ఏర్పాటు చేసి నష్టం చేస్తామంటే అంగీకరించమని చెప్పారు. రాడార్ కేంద్రానికి వ్యతిరేకంగా పర్యావరణ వేత్తలతో కలిసి బీఆర్ఎస్ పోరాటం చేస్తుందని కేటీఆర్ స్పష్టం చేశారు.

# సాయిబాబాకు ఘనంగా నివాళి

మొదటిపేజీ తరువాయి..

సమావేశం ఏర్పాటు చేస్తామని కుటుంబసభ్యులు, అభిమానులు కోరగా.. పోలీసులు నిరాకరించారు. సాయిబాబా పార్థివదేహాన్ని అంబులెన్స్‌లోనే ఉంచి నిర్వహిస్తామని చెప్పినా అనుమతి ఇవ్వలేదు. దీంతో సాయిబాబా అభిమానులు, పోలీసుల మధ్య వాగ్వాదం జరిగింది. అనంతం సాయిబాబా భౌతికకాయాన్ని మౌలాలిలోని ఆయన నివాసానికి తరలించారు. పుస్తకాలు కాకుండా సమాజాన్ని చదివేవారు మేధావులని సీపీఐ నేత నారాయణ అన్నారు. సాయిబాబా అలాంటి వ్యక్తి అని కొనియాడారు. గన్‌పార్కు వద్ద మీడియాతో ఆయన మాట్లాడారు. సాయిబాబాను పదేళ్లు అన్యాయంగా జైల్లో నిర్బంధించారని ఆవేదన వ్యక్తం చేశారు. దోషి ఎవరో తేల్చాలని సుప్రీంకోర్టు న్యాయమూర్తికి లేఖ రాస్తామని నారాయణ చెప్పారు. సాయిబాబా భౌతిక కాయానికి మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు, ఎమ్మెల్సీ కోదండరామ్ నివాళి అర్పించారు. జైలు నుంచి వచ్చిన కొన్నాళ్లకే సాయిబాబా మరణించడం బాధాకరమని హరీశ్‌రావు అన్నారు. సమాజంలో మార్పు, హక్కుల కోసం పోరాడిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. హక్కుల కోసం పోరాడేవారిపై అక్రమ కేసులు పెట్టడం బాధాకరమన్నారు. సాయిబాబాపై కేంద్రం అణచివేత ధోరణితో వ్యవహరించిందని కోదండరామ్ తెలిపారు. ఆయన మృతికి కేంద్రం బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగ మౌలిక సూత్రాల అమలు కోసం సాయిబాబా పోరాడారని తెలిపారు. ప్రజాస్వామ్యవాదులంతా ఆయన నిర్బంధాన్ని ఖండించారని కోదండరామ్ గుర్తుచేశారు.



## దసరా పండగతో పెరిగిన మద్యం అమ్మకాలు

మొదటిపేజీ తరువాయి..

అమ్మకాలు జరిగాయి. అక్టోబర్ 1 నుంచి 10 వరకు రూ.852.40 కోట్ల విలువైన మందు అమ్ముడైనట్లు ఎక్సైజ్ అధికారులు తెలిపారు. బార్లు, మద్యం దుకాణాలతో పాటుగా పబ్ లలోనూ అమ్మకాలు పెరిగాయి. దీంతో సర్కార్ ఖజానాకు.. మద్యం భారీగా ఆదాయం తెచ్చి పెట్టింది. మద్యం అమ్మకాల్లో ఎప్పటిలాగే హైదరాబాద్ అగ్రస్థానంలో నిలిచింది. ÷ాష్ట్రంలో 2 వేల 260 మద్యం దుకాణాలు, 1,171బార్లు, రెస్టారెంట్లు ఉన్నాయి. వీటితో పాటుగా పబ్బుల్లోనూ మద్యం అమ్మకాలు కొనసాగుతున్నాయి. దసరాకు ముందు నుంచే మొదలైన మద్యం కిక్కు శని, ఆదివారాల్లో పీక్స్‌కు చేరింది. సెప్టెంబర్ 30 వరకు 2 వేల 838 కోట్ల అమ్మకాలు జరగ్గా? అక్టోబర్ నెల ప్రారంభం నుంచి 11వ తేదీ వరకు రూ 1,100 కోట్ల మేర విలువైన 10 లక్షల 44వేల కేసుల మద్యం అమ్మకాలు జరిగినట్లు ఆబ్కారీ అధికారులు చెబుతున్నారు. 10 రోజులవ్యవధిలోనే 17 లక్షల 59 వేల బీర్లు అమ్ముడుపోయాయట. మద్యం అమ్మకాల్లో ఉమ్మడి రంగారెడ్డి టాప్‌లో ఉండగా ఉమ్మడి కరీంనగర్, నల్లగొండ, వరంగల్ జిల్లాలు తర్వాతి మూడు స్థానాల్లో ఉన్నాయి.

## ఇండియన్ కోస్ట్‌గార్డ్ కొత్త చీఫ్‌గా ఎస్ పరమేష్

మొదటిపేజీ తరువాయి..

డిజి రాకేష్ పాల్ గుండెపోటుతో మరణించగా.. పరమేష్ ప్రస్తుతం డైరెక్టర్ జనరల్‌గా విధులు నిర్వహిస్తున్నారు. కొత్త చీఫ్ పరమేష్ న్యూఢిల్లీలోని నేషనల్ డిఫెన్స్ కాలేజీ విద్యార్థి. ఈయనకు మూడు దశాబ్దాలకు పైగా అనుభవం ఉంది. భూమిపై, సముద్రంలో వివిధ హోదాల్లో పనిచేశారు. అధునాతన ఆఫ్‌షోర్ పెట్రోల్ వెసెల్ సమర్, ఆఫ్‌షోర్ పెట్రోల్ వెసెల్ విశ్వాస్ట్ వంటి ప్రధాన నౌకలకు నాయకత్వం వహించారు. ఈయన కోస్ట్ గార్డ్ రీజియన్స్ ఈస్ట్, వెస్ట్‌లకూ నాయకత్వం వహించారు. 2018 జులై నుండి 2023 ఆగస్టు వరకు తూర్పు సముద్ర తీరానికి కోస్ట్ గార్డ్ కమాండర్‌గా పనిచేశారు.

# హైడ్రా ఆగితే.. హైదరాబాద్ మరో వయనాడ్

మొదటిపేజీ తరువాయి..

మండిపడ్డారు. కాళేశ్వరం సహా బీఆర్ఎస్ పాలనలో జరిగిన అవినీతిపై ఉక్కుపాదం మోపతామని హెచ్చరించారు. కాంగ్రెస్ పాలనను వివరిస్తూనే స్థానిక సంస్థలు ఎన్నికలకు వెళతామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించే స్థాయి బీఆర్ఎస్, బీజేపీ నేతలకు లేదని అన్నారు. నిలిచిపోయిన ఎల్ఆర్ఎస్, మాస్టర్ ప్లాన్ అంశాలపై అందరితో చర్చించి త్వరలో నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. లోకల్ బాడి ఎన్నికలను సాధ్యమైనంత తొందరగా నిర్వహించాలనే ఆలోచనలో ఉన్నామని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. రాష్ట్రంలో కుల గణన చేపట్టిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపారు. రుణమాఫీ, రైతు భరోసా, నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇచ్చాం, స్థానిక సంస్థల్లో మెజార్టీ సీట్లు తామే గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే 50 వేల వరకు ఉద్యోగాలు ఇచ్చామన్నారు. కేసీఆర్ ప్రభుత్వం 10 ఏళ్లలో 30 వేల ఉద్యోగాలు కూడా ఇవ్వలేదని ఆరోపించారు. రుణమాఫీ విషయంలో బీజేపీ, బీఆర్ఎస్ ప్రజలను అయోమయానికి గురిచేస్తు న్నాయన్నారు. పదేళ్లలో బీర్ఎస్ ఇచ్చిన రుణమాఫీ ఎంత, కాంగ్రెస్ 9 నెలల్లో ఇచ్చిన రుణ మాఫీ ఎంతో రైతులు గుర్తించాలని సూచించారు. సోషల్ మీడియాని సోషల్ సెన్స్ లేకుండా వాడుతున్నారని పీసీసీ చీఫ్ మండిపడ్డారు. పచ్చి అబద్దాలు ప్రచారం చేస్తున్నారని ఇది తాత్కాలిక ఆనందం ఇచ్చినా దీర్ఘకాలికంగా బి అర్ ఎస్ కు నష్టం చేకూరుస్తుందని హెచ్చరించారు. బీజేపీ, బీఆర్ఎస్ లు ప్రజలను మభ్యపెడుతున్నా యన్నారు. వీలైనంత త్వరలో రాష్ట్ర మంత్రివర్గ విస్తరణ జరుగుతుందని తెలిపారు. మంత్రి కొండా సురేఖ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి వివాదంపై పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ స్పందించారు. పరకాలలో కార్యకర్తల అత్యుత్సాహం వల్లే ఇద్దరి మధ్య వివాదం చెలరేగిందన్నారు. మంత్రి , ఎమ్మెల్యే ఇరువురి తో మాట్లాడినట్లు తెలిపారు.ఈ అంశంపై మాట్లాడాలని ఇన్‌ఛార్జి మంత్రికి చెప్పామన్నారు. మంత్రి సురేఖ, ఎమ్మెల్యే రేవూరి వివాదం పార్టీ అంతర్గత సమస్య త్వరలో సమసిపోతుందని స్పష్టం చేశారు. మరోవైపు ఎమ్మెల్యే పోచారం, మాజీ ఎమ్మెల్యే రవీందర్ రెడ్డి పై మధ్య సయోధ్య కుదిర్చే ప్రయత్నం చేస్తున్నామన్నారు. డీసీసీ అధ్యక్షునికి బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు. కాంగ్రెస్ కార్యకర్తలకు నష్టం జరగకుండా సామరస్యంగా సమస్య పరిష్కరిస్తామన్నారు. ఆదివారం కొండా వర్గం రేవూరి వర్గం మధ్య ఫ్లెక్సీల వివాదం చెలరేగింది. దసరా బతుకమ్మ వేడుకల్లో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో ఎమ్మెల్యే రేవూరి పేరు లేకపోవడంతో వివాదం మొదలైంది. ఎమ్మెల్యే పేరు పెట్టాలంటూ కొండ వర్గానికి రేవూరి అనుచరులు సూచించారు. రేవూరి ఫోటో లేకుండా ఫ్లెక్సీలు పెట్టడంతో ఫ్లెక్సీలను చించేశారు. ఫ్లెక్సీలు చించి వేసారంటూ రేవూరి అనుచరులపై కొండ వర్గం దాడికి పాల్పడ్డారు. దీంతో గాయాల పాలైన రేవూరి అనుచరులు కొండ వర్గంపై ఫిర్యాదు చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని కొండ అనుచరులను అరెస్ట్ చేశారు. ఆధారాలు లేకుండానే తమ కార్యకర్తలను అరెస్ట్ చేశారంటూ కొండ అనుచరులు పేర్కొన్నారు.. గీసుకొండా పోలీస్ స్టేషన్ పరిధిలో 16వ డివిజన్ నర్సంపేట రహదారిపై కొండా వర్గం ధర్నాకు దిగింది. పోలీసులు అదుపులోకి తీసుకున్న తమ వర్గానికి చెందిన కార్యకర్తలను విడుదల చేయాలంటూ ఆందోళన చేపట్టారు. ధర్నా చేస్తున్న కార్యకర్తలపై ప్రయాణికులు అసహనం వ్యక్తం చేశారు. సమస్య వివాదాస్పదం కాకుండా రంగంలోకి దిగిన పోలీసులు ఇరు వర్గాలకు నచ్చచెప్పి ట్రాఫిక్ ని క్లియర్ చేశారు. ఈ ధర్నాతో మరోసారి కొండ, రేవూరి ఆధిపత్య పోరు మరోసారి బట్టబయలైంది.




# కెనడాతో దైత్య సంబంధాలకు విఘాతం

**నిజ్జర్ హత్యకేసులో సంజయ్ కుమార్ వర్మ పేరు**
**తీవ్రంగా స్పందించిన భారత ప్రభుత్వం**
**కెనడా డిప్యూటీ హై కమిషనర్ స్టెవార్డ్ వీలర్‌కు సమన్లు**

న్యూఢిల్లీ,అక్టోబర్14(ప్రజాజ్యోతి: ఇరుదేశాల మధ్య దౌత్య సంబంధాలకు విఘాతం కలిగించేలా కెనడా అనుసరిస్తున్న ఘర్షణాత్మక వైఖరిపై భారత్ మరోసారి తీవ్ర నిరసన వ్యక్తం చేసింది. ఖలిస్థాన్ ఉగ్రవాది నిజ్జర్ హత్య కేసులో భారత హైకమిషనర్ సంజయ్ కుమార్ వర్మతో సహా పలువురు దౌత్యవేత్తలను అనుమానితుల జాబితాలో చేర్చడం తాజాగా న్యూఢిల్లీ ఆగ్రహానికి కారణమైంది. ఆమేరకు కెనడా ప్రభుత్వం నుంచి తమకు దౌత్యపరమైన సమాచారం అందిందని, ట్రూడో ప్రభుత్వ అభియోగం పూర్తిగా అసంబద్ధమని భారత విదేశాంగ శాఖ స్పష్టం చేసింది. తమ నిరసనను తెలిపేందుకు కెనడా డిప్యూటీ హై కమిషనర్ స్టెవార్డ్ వీలర్‌కు సమన్లు పంపింది. కెనడా పౌరుడు హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్యలో భారత ఏజెంట్ల ప్రమేయం ఉందంటూ గత ఏడాది సెప్టెంబర్‌లో కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో తీవ్ర ఆరోపణలు చేసినప్పటి నుంచి భారత్-కెనడా మధ్య దౌత్య సంబంధాలు దెబ్బతిన్నాయి. ట్రూడో ఆరోపణలను భారత్ నిర్ద్వంద్వంగా తోసిపుచ్చింది. రాజకీయ దురుద్దేశాలతోనే ఇలాంటి ఆరోపణలు చేస్తున్నట్టు ఆక్షేపణ తెలిపింది. కెనడా గడ్డపై ఖలిస్థాన్ అనుకూలవాదులకు చోటు ఇవ్వడాన్ని తప్పుపట్టింది. ఇరుదేశాల మధ్య ప్రధాన అంశం ఏదైనా ఉండే ఇదేనని చెప్పింది. భారత్‌లో వేర్పాటువాదాన్ని ఎగదోసే వారిని మంత్రివర్గంలో చేర్చుకోవడాన్ని గుర్తు చేసింది. కెనడా నుంచి ఆదివారంనాడు దౌత్యపరమైన సందేశం రావడంపై భారత విదేశాంగ శాఖ తక్షణం స్పందించింది. ట్రూడో ప్రభుత్వం ఓటు బ్యాంకు రాజకీయాల కోసమే భారత హైకమిషనర్ వర్మపై ఉద్దేశపూర్వకమైన ఆరోపణలు చేస్తోందని, ట్రూడో 2023లో ఆరోపణలు చేసినప్పటి నుంచి తమ ఆరోపణలకు సంబంధించిన ఎలాంటి సమాచారాన్ని భారత్‌తో పంచుకోలేదని విదేశాంగ శాఖ వెల్లడించింది. తాము పలుమార్లు అభ్యర్థనలు చేసినప్పటికీ పట్టించుకోలేదని పేర్కొంది. తాజా పరిణామాలను బట్టి చూస్తే ట్రూడో సర్కార్ విచారణ పేరుతో కేవలం రాజకీయ లబ్ధి కోసమే భారత్‌పై విమర్శలు చేస్తున్నట్టుందని ఆగ్రహం వ్యక్తం చేసింది. భారత రాజకీయాల్లో ట్రూడో నేరుగా జ్యోకం చేసుకునే ప్రయత్నం చేస్తున్నారంటూ తప్పుపట్టింది. భారత హైకమిషనర్ సంజయ్ కుమార్ వర్మకు 36 ఏళ్ల దౌత్య అనుభవం ఉందని గుర్తు చేసింది. భారత దౌత్యవేత్తలపై కల్పిత ఆరోపణలతో కెనడా ప్రభుత్వం చేస్తున్న తాజా ప్రయత్నాలపై తదుపరి చర్యలకు తీసుకునేందుకు భారత్‌కు సర్వ హక్కులు ఉన్నాయని ఎంఈఏ నిష్కర్షగా తేల్చిచెప్పింది. 2018 నుంచే భారత్‌తో ప్రధాని ట్రూడో ఘర్షణాత్మక వైఖరిని అవలంభిస్తున్నట్లు ఆధారాలున్నాయ విదేశాంగ శాఖ ప్రకటనలో పేర్కొంది. ఇదిలా ఉంటే ఇటీవల ఆసియాన్ సమావేశాల సందర్భంగా లావోస్‌లో భారత ప్రధాని మోడీ, కెనడా ప్రధాని ట్రూడో భేటీ అయినట్టు సమాచారం. అయితే ఇరువురి మధ్య ఎటువంటి చర్చలు జరగలేదని భారత్ స్పష్టంచేసింది. కేవలం వారిద్దరూ ఎదురుపడ్డారని భారత్ అధికారులు తెలిపారు.

# మోండాలో ముత్యాలమ్మ విగ్రహం ధ్వంసం

**స్థానికుల ధర్నాతో కుమ్మరిగూడలో ఉద్రిక్తత**
**ఆలయాన్ని సిపితో కలసి సందర్శించిన కిషన్ రెడ్డి**

హైదరాబాద్,అక్టోబరు 14(ప్రజాజ్యోతి:సికింద్రాబాద్‌లోని మోండా మార్కెట్ సమీపంలోని కుమ్మరిగూడలో ముత్యాలమ్మ ఆలయంలో విగ్రహం ధ్వంసమైంది. దీంతో స్థానికంగా ఉద్రిక్తత చోటు చేసుకుంది. ఆలయంలో అమ్మవారి విగ్రహం ధ్వంసమైందని ఉదాయన్నే తెలుసుకున్న స్థానికులు పెద్ద ఎత్తున చేరుకొని ఆందోళన చేపట్టారు. దోషులను వెంటనే పట్టుకొని శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు తరచూ జరుగుతున్నాయని ప్రభుత్వం కఠినంగా ఉండాలని చెబుతున్నారు. సికింద్రాబాద్ మోండా మార్కెట్ సమీపంలోని కుమ్మరిగూడలో ముత్యాలమ్మ ఆలయం అమ్మవారి విగ్రహాన్ని దుండగులు ధ్వంసం చేశారు. ఈ విషయం తెలియడంతో ఆలయం వద్దకు పెద్ద సంఖ్యలో స్థానికులు చేరుకుని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో పోలీసులు భారీగా మోహరించారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఆలయం వద్దకు చేరుకున్నారు. సీపీ సీవీ ఆనంద్‌తో కలిసి గుడి లోపలికి వెళ్లి పరిశీలించారు. పోలీసు ఉన్నతాధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. మరోవైపు కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణెశ్ ఘటనాస్థలికి చేరుకుని స్థానికులతో మాట్లాడారు. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు ఇప్పటికే ఒకర్ని అరెస్టు చేశారు. సికింద్రాబాద్‌లో ఈ మధ్య కాలంలో ఆలయాల్లో విగ్రహాలు తరచూ దుండగులు ధ్వంసం చేస్తున్నారు. ఇలాంటి కేసులు ఈ మధ్య కాలంలోన రెండు నమోదు అయ్యాయి. రెండు రోజుల క్రితం ఓ విగ్రహాన్ని గుర్తు తెలియని వ్యక్తులు విరగొట్టారు. ఆదివారం రాత్రి మరో విగ్రహాన్ని దుండగులు ధ్వంసం చేశారు. ఈ విగ్రహం ధ్వంసం కేసులో ఓ వ్యక్తిని స్థానికులు పట్టుకున్నారు. ఆ ప్రాంతంలో అనుమాస్పదం గా తిరుగుతున్న వ్యక్తికి దేహశుద్ధి చేశారు. అనంతరం పోలీసులకు అప్పగించారు. మరికొందుర పరారైనట్టు స్థానికులు చెబుతున్నారు స్థానికులు చెప్పిన ఆనవాళ్ల ప్రకారం పరారైన వ్యక్తుల కోసం గాలిస్తున్నారు. స్థానికంగా ఉన్న సీసీ కెమెరాల ఫుటేజ్‌ను కూడా పరిశీలిస్తున్నారు. విగ్రహం ధ్వంసమైన ఘటనపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సీరియస్ అయ్యారు. గుడిలోపలికి వెళ్లి వివరాలపై ఆరా తీశారు. అనంతరం మీడియాతో మాట్లాడిన కిషన్ రెడ్డి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అన్ని దేవాలయాల్లో సీసీ కెమెరాలు పెట్టాలని అన్నారు.

**CHANGE OF NAME**

I, **FAROOQ KHAN S/O MOHAMMED MUSTAFA KHAN (old name)** born on 20-08-1982 at Adilabad earlier was Holding Passport No. Y3436816 DT: 11-06-2024 hereby changing my Name and henceforth in future I would be known as **MOHAMMED FAROOQ KHAN S/O MOHAMMED MUSTAFA KHAN (new name)** H.No. 2-5-805, Tirpally, Adilabad-504001, Telangana State.

**DECLARANT.**
**MOHAMMED FAROOQ KHAN**
**S/O MOHAMMED MUSTAFA KHAN**
**Place: Adilabad**
**Date: 13-10-2024**

## స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎంఎస్ఎంఈ వారి ఆధ్వర్యంలో రుణ వితరణ

నిర్మల్ జిల్లా ,అక్టోబర్ 15, ( ప్రజాజ్యోతి ).
నిర్మల్ పట్టణ కేంద్రంలోని స్థానిక ఎన్టీఆర్ మినీ స్టేడియంలో పలువురు ఎస్సీ, ఎస్టీ, మహిళా లబ్ధిదారులకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎంఎస్ఎంఈ వారి ఆధ్వర్యంలో ముద్ర, స్టాండప్ ఇండియా పథకాలలో భాగంగా లబ్ధిదారులకు 12






ఆటోలు, మూడు కార్లు అందజేయడం జరిగింది.
ఈ కార్యక్రమంలో జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ నరసింహ, జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారి రాజేశ్వర్ గౌడ్, ఎంఎస్ఎంఈ చీఫ్ అశోక్, లబ్ధిదారులు, బ్యాంకు అధికారులు, ఇతర శాఖా అధికారులు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నార్నూర్ లో ఘనంగా 68వ ధమ్మచక్ర పరివర్తన్ దివస్ మహోత్సవం

నార్నూర్ అక్టోబర్ 14(ప్రజా జ్యోతి )
నార్నూర్ మండలకేంద్రంలో సోమవారం రోజు ఘనంగా 68వ ధమ్మచక్ర పరివర్తన్ దివస్ మహోత్సవం కార్యక్రమంను నార్నూర్ అంబేద్కర్ అసోసేషన్, అంబేద్కర్ యూత్,విశాఖ మహిళా మండళ్ళ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా స్థానిక మాజీ సర్పంచ్ ప్రజా నాయకుడు బానోత్ గజానంద్ నాయక్ పాల్గొని భగవాన్ బుద్ధ, మరియు పరంపూజ్య డాక్టర్ బాబాసాహెబ్ చిత్ర పటానికి పూలమాల వేసి పూజా కార్యక్రమం నిర్వహిస్తూ అంబేద్కర్ విగ్రహం నుంచి దీక్ష భూమి, జింగూడ అనంతరం అంబేద్కర్ భవన్ వరకు మహా ర్యాలీ నిర్వహించడం



జరిగింది. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు లోఖండే కేశవ్ రావ్. కాంతా రావ్, దేవరావు.కర్మన్ కార్ బ్రీజలాల్, బాలాజీ కాంబ్లె,, విజయ్ ,చంద్ర శేఖర్. చరణ్ దాస్,దుర్గే కేశవ్. రాథోడ్ ఉత్తమ్. సురేష్ ఆడే. యునుస్ అక్బని.మనకు పటేల్, ఆనంద్ రావ్, దుర్గే రుక్మిణి బాయి. నిర్మల, మినా.కాంబ్లె అనిత. రాధ బాయి. లోనబాయి,సేవంత,బౌద్ధ ఉపసక్, ఉపసిక గ్రామస్తులు తదితరులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాతం లో గర్భిణీ లకు వైద్య సేవలు

నార్నూర్ అక్టోబర్ 14(ప్రజా జ్యోతి ):
నార్నూర్ మండలం లోని జీపీ గుంజల లోని గుంజల, సోంజిగూడ లో ఉన్న 12 మంది గర్భిణీ లకు సూపర్ వైజర్ చౌహాన్ చరణ్ దాస్..



ఎం.ఎల్.హెచ్.పి.హిమ బిందు ఆధ్వర్యంలో గర్భిణీ లకు వైద్య పరీక్షలు. బీపీ, షుగర్, బరువు..చేసి గర్భిణీ లకు ఉచిత మందులు ఇచ్చారు. ఈ కార్యక్రమం లో.. అంగన్వాడీ టీచర్. షీలా, లక్ష్మి, రేఖా, ఆశా కార్యకర్తలు సత్య శిలా, నాగు బాయి తదితరులు పాల్గొన్నారు

## సమాజ సేవలో భాగస్వాములు కావాలి

దండేపల్లి,ప్రజాజ్యోతి: మున్నూరు కాపు ఉద్యోగ, విశ్రాంత ఉద్యోగులు సమాజ సేవలో భాగస్వాములు కావాలని తెలంగాణ మున్నూరు కాపు ఉద్యోగ, విశ్రాంత ఉద్యోగుల సంఘం మండల శాఖ అధ్యక్ష కార్యదర్శులు బొలిశెట్టి రాజన్న , పోలంపల్లి శ్రీనివాస్ సూచించారు.దండేపల్లి లో సోమవారం జరిగిన సంఘ సర్వసభ్య సమావేశంలో వారు మాట్లాడుతూ నిరుద్యోగ యువత, విద్యార్థులకు చేయూత నివ్వాలన్నారు. అనంతరం ఇటీవల పదోన్నతులు పొందిన డిగ్రీ లెక్చరర్ మొ రుపుటాల తిరుపతి, రిజర్వ్ ఇన్స్పెక్టర్ మొరుపుటాల ప్రేమ్ కుమార్, జూనియర్ లెక్చరర్ తోట భీమయ్య, తెలుగు ఉపాధ్యాయుడు బక్క శెట్టి వెంకటేష్, హెడ్ కానిస్టేబులు నాసాని రవి, కుంచె గణేష్ లను సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ బొలిశెట్టి బుచ్చన్న, గౌరవాధ్యక్షుడు అన్నం సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు అప్పాల మనోహర్, కోశాధికారి కుంచె కిషన్, గుర్రం గంగన్న, గాండ్ల సత్యనారాయణ, కొండు జనార్ధన్ పాల్గొన్నారు.



## ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి :అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్

నిర్మల్ జిల్లా ,అక్టోబర్ 15 ( ప్రజాజ్యోతి ).
నిర్మల్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి ఆయన దరఖాస్తులను స్వీకరించారు. విద్య, వైద్యం, వ్యవసాయం, పింఛన్లు, ధరణి, భూ సమస్యలు, రెండు పడక గదుల ఇండ్లు వంటి సమస్యలను పరిష్కరించాలని ప్రజలు తమ అర్జీలను సమర్పించారు. ప్రజావాణి కార్యక్రమం అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి దరఖాస్తులను నిర్ణిత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. శాఖల వారీగా ఇప్పటివరకు పెండింగ్ లో ఉన్న దరఖాస్తులు, సీఎం ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. శాఖల వారీగా వచ్చిన దరఖాస్తులను పరిష్కరించినప్పుడు వాటికి సంబంధించిన వివరాలను క్లుప్తంగా రిమార్కుల విభాగంలో పొందుపరుచాలని ఆదేశించారు. దరఖాస్తుదారులకు పరిష్కారానికి సంబంధించిన వివరాలను అందజేయాలన్నారు. ఈ ప్రజావాణిలో ఆర్డీవో రత్నకళ్యాణి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





## సిరికొండ పోలీస్ స్టేషన్‌లో దసరా దావత్

### పోలీసుల మద్య డిష్యూం డిష్యూం (ఘర్షణ) మందలించి వదిలేసిన బాస్

ఆదిలాబాద్ బ్యూరో అక్టోబర్ 14, (ప్రజా జ్యోతి)
ప్రజలకు భద్రత, రక్షణ కల్పిం చాల్సిన పోలీసులు అది మరి చిపోయి పీకల దాకా తాగి త న్నుకున్నారు. క్రమశిక్షణ కు మా రు పేరుగా చెప్పుకునే పోలీసు లు ఒకరి నొకరు డిష్యుం డి ష్యూం అంటూ (తన్నుకున్నా రు) ఘర్షణ చేసుకున్నారు.
క్రమ శిక్షణకు, నిభందనలు, పా టిం చేకేంద్రంగా చెప్పుకునే పోలీస్ స్టేషన్ ను మద్యం సిట్టింగ్ కేం ద్రంగా మార్చేశారు. స్టేషన్ కు బాస్ గా ఉన్న ఎస్ ఐ బదిలీ పై వెల్లడం తో ఇక క్రింది స్థాయి సి బ్బంది ఆ స్టేషన్ ను జల్సాలకు, విందులకు కేంద్రంగా మార్చేశా రు. ప్రజలు ఎలాంటి అరాచకా లకు, అల్లర్లు, గొడవలకు పాల్ప డ కుండా ఎప్పటికప్పుడు నిరో ధిస్తూ శాంతి యుత వాతావర ణాన్ని నెలకొల్పాల్సిన పోలీసు లు వారే పీకల దాకా తాగి స్టేష న్ లో నే తన్నుకున్న (ఘర్షణ ప డ్డ) సంగటన ఒకటి ఆలస్యంగా వెలుగు లోకి వచ్చింది. బయట పడితే ఉ ద్యోగాలు ఊడుతా యని జాగ్రత్త పడుతూ తన్నుకు న్న ఘటనను రహస్యం గా దా చిపెట్టినట్లు తెలుస్తోంది. ఈ ఘ టన పై అధికారికి తెలియడం తో ఆ అధికారి హుటాహుటిన ఆస్టేషన్ కు వెల్లి తన్నుకున్న (ఘర్షణ పడ్డ) వారిని మంద లించినట్లు తెలిసింది. విశ్వస నీయ వర్గాల కథనం ప్రకారం ఆదిలాబాద్ జిల్లా మారుమూల ప్రాంతమైన సిరికొండ మండల కేంద్రము లో ఉన్న పోలీస్ స్టేష న్ లో దసరా పండుగ (విజయ దశమి) ముగిసిన మరుసటి రోజు ఆదివారం కొందరు పోలీ సులు దసరా పండుగ దావత్ చేసుకోవాలని నిర్ణ యించుకు న్నారు. ఈ నిర్ణయం ప్రకారం ఓ నలుగురు పోలీసులు మందు, విందు స్టేషన్ కు తెప్పించుకుని విందు చేసుకున్నారు. పీకల్లోతు తాగారు. ఈ మద్యం మత్తులో మాటా మాటా పెరిగి ఒకరి నొ కరు తిట్టుకుంటూ కొట్టుకున్నా రు. పోలీస్ స్టేషన్ లో ఏదో గొడ వ జరుగు తుందని అటువైపు వెళ్లే కొందరు. విలేకరుల దృష్టికి తెచ్చారు. పలువురు విలేకరు లు అక్కడికి చేరుకునే సరికి గొ డవ పడిన వారందరూ అక్క డినుండి వెళ్లిపోయారు. స్టేషన్ లో ఏమీ జరగలేదు అన్నట్లు మౌనం గా ఉండిపోయారు. పీక లదాకా తాగి తన్నుకున్న వారం దరూ అక్కడినుండి వెళ్లి పో యారు. అందులో నుండి ఓ కా నిస్టేబుల్ బాధిత కానిస్టేబుల్ ఇంకా మత్తులోనే ఉ ండడాన్ని గమనించి ఆయన ను విచారిం చగా జరిగిన ఘటనను పూర్తి గా వివరించాడు. తన పై ఇరు వురు సిబ్బంది దాడి చేసి గాయ పరిచారని, గాయాలు చూపిం చి తన ఆవేదనను వెలి బుచ్చా డు. కారణం ఒక కారణంగా కొ ట్టి గాయపరిచారని ఆవేదన వ్యక్తం చేశాడు. మీరే న్యాయం చేయాలని వేడుకున్నాడు. ఈ ఘటన తన పరిది స్టేషన్ లో జరుగడం తో హుటాహుటిన ఇచ్చోడ సిఐ సిరికొండ పోలీస్ స్టేషన్ కు చేరుకొని గొడవ పడి న వా రందరినీ పిలిచి తీవ్రంగా మంద లించినట్లు తెలిసింది. మరో సారి స్టేషన్ లో తాగినా, ఎలాంటి గొడవ పడినా పరిణా మాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించినట్లు తెలిసింది. ఇక్కడ పనిచేసే ఎస్సై ఇటీవలే బదిలీపై వెళ్లినట్టు తెలుస్తోంది. కొత్త ఎస్ఐ లేకపోవడంతో ఇక క్రింది స్థాయి పోలీసులు ఆడిం దే ఆట పాడిందే పాటగా మారి నట్లు తెలుస్తోంది. కిందిస్థాయి సిబ్బంది పోలీస్ స్టేషన్ లో ఇస్టారాజ్యంగా వ్యవహరిస్తున్న ట్లు ఆరోపణలు వెళ్లు వెత్తుతు న్నాయి. క్రమ శిక్షణతో ఉండా ల్సిన పోలీసు సిబ్బంది మారు మూల ప్రాంతం మైన ఈ పోలీ స్ స్టేషన్ లో ఉన్న తాధికారుల పర్యవేక్షణ ఉండదని భావించి ఇష్టారాజ్యం గా వ్యవ హారిస్తు న్నట్లు తెలుస్తోంది. పోలీస్ స్టేష న్ లోనే ప్రతీ రోజూ మద్యం సేవి స్తున్నట్లు తెలుస్తోంది. పోలీసు లు ఘర్షణకు దిగిన ఈ ఘటన దహనంలా వ్యాపించడం తో చర్చనీ అంశంగా మారింది.

## డిఎస్ సిలో జిల్లాలో తృతీయ స్థానం సాధించిన మౌనిక

బెల్లంపల్లి, అక్టోబర్ 14(ప్రజా జ్యోతి)
టీచర్ పోస్ట్ సాధించాలనే పట్టుదలతో చదివి డి. ఎస్. సి పరీక్షలో జిల్లాలో తృతీయ స్థానం సాధించింది ఆలేటి మౌనిక. బెల్లంపల్లి హనుమాన్ బస్తీ కి చెందిన మౌనిక స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీష్ లో ఈ ఘనత సాధించింది. సింగరేణి ఉద్యోగియైన తండ్రి ఆలేటి లక్ష్మణ్, తల్లి సుజాత ప్రోత్సాహం తో కరీంనగర్ శ్రీనుస్ ఇంగ్లీష్ చాంప్స్ కోచింగ్ సెంటర్లో శిక్షణ తీసుకున్నారు. మొదటి నుండి చదువులో ప్రథమంగా నిలిచిన మౌనిక కొద్ది రోజులు ప్రైవేట్ ఉపాధ్యాయురాలిగా పనిచేశారు. ఈసారి ఎలాగైనా టీచర్ పోస్ట్ సాధించాలనే దృఢసంకల్పంతో మొదటి ప్రయత్నంలోనే టీచర్ గా ఎంపికైనారు. టీచర్ పోస్ట్ సాధించిన మౌనికను కుటుంబ సభ్యులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు అభినందించారు.



## 'మున్సిపల్ కమిషనర్కు వినతి పత్రం అందజేత'

బెల్లంపల్లి, అక్టోబర్ 14(ప్రజా జ్యోతి):
బెల్లంపల్లి మున్సిపల్ కమిషనర్ ను దళిత సంఘాల ఐక్యవేదిక నాయకులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. కొత్త అంబేద్కర్




భవన స్థలంలో ఇసుక, కంకర ఉంచి వ్యాపారం చేసే వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ కమిషనర్కు వారు వినతి పత్రం అందజేశారు. ఈ మేరకు మున్సిపల్ కమిషనర్ సానుకూలంగా స్పందించారని సంఘం నాయకులు పేర్కొన్నారు. ఐక్యవేదిక అధ్యక్షుడు కుంభాల రాజేష్, ప్రధాన కార్యదర్శి ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లిలో సీసీ డ్రైన్ నిర్మాణానికి భూమిపూజ

బెల్లంపల్లి, అక్టోబర్ 14(ప్రజా జ్యోతి):
బెల్లంపల్లి పట్టణంలోని స్థానిక 13వ వార్డులో నూతన సీసీడ్రైన్ నిర్మాణానికి మున్సిపల్ ఛైర్పర్సన్ శ్వేత, కమిషనర్ శ్రీనివాసరావు, వార్డ్



కౌన్సిలర్ కొబ్బరికాయలు కొట్టి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఛైర్పర్సన్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే మున్సిపాలిటీలు అభివృద్ధిలోకి వస్తున్నాయన్నారు. ఎమ్మెల్యే వినోద్ సహకారంతో అన్ని వార్డులలో అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు.

## ఎర్రజెండాలన్నీ ఏకం కావాలి, దోపిడి లేని రాపిడి లేని రాజ్యాన్ని స్థాపించాలి

బెల్లంపల్లి, అక్టోబర్ 14(ప్రజా జ్యోతి)
మంచిర్యాల జిల్లా కమిటీ ఎంసీపీఐయు పార్టీ ఆధ్వర్యంలో బెల్లంపల్లిలోని కొత్త బస్టాండ్ ఎం సి పి ఐ పార్టీ ఆఫీసులో పసులేటి వెంకటేష్ జిల్లా సహాయ కార్యదర్శి అధ్యక్షతన ఎం సి పి ఐ యు పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాధగోని రవి మాట్లాడుతూ ఎం సిపిఐ యు వ్యవస్థాపక నేత, అమరజీవి కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ ఎక్స్ ఎమ్మెల్యే గారి 16వ వర్ధంతి సందర్భంగా 17 అక్టోబర్ 2024న ఉదయం 11 గంటలకు కామ్రేడ్ ఓంకార్ గారి 125 అడుగుల స్థూపం వద్ద మచ్చాపురం వరంగల్ జిల్లా లో జరుగు సదస్సులను జయప్రదం చేయాలని కామ్రేడ్ ఓంకార్, నాటి ఉమ్మడి నల్గొండ నేటి సూర్యాపేట జిల్లా ఆత్మకూర్ మండలం ఏపూరు గ్రామంలో జన్మించారు తన 14వ ఏటనే గ్రామంలో భూస్వాములు నాటి నైజం పరిపాలనలో కాసిం రాజ్వీ సేనలు కొనసాగిస్తున్న దోపిడీ, పెట్టి చాకిరీ బానిసత్వానికి మహిళలపై సాగిస్తున్న దారుణ ఆకృత్యాలకు వ్యతిరేకంగా ఆంధ్ర మహాసభలో చేరి గొరిల్లా శిక్షణ పొందిన సభ్యుడిగా, దళ నాయకుడిగా, ఏరియా దళ కమాండర్ గా నైజాం రజాకారు, భూసాబ్ మీ శక్తుల ఆగడాలపై మడమతిప్పని పోరాటం కొనసాగించారు. ఆ పోరాటంలో భూస్వాముల భూములను పేద ప్రజలకు పెంచడంలో ప్రముఖ పాత్ర పోషించారు. కామ్రేడ్ ఓంకార్ గారు ఉద్యమ పోరాట కాలంలో నల్లగొండ,ఖమ్మం, కరీంనగర్,వరంగల్ జిల్లాల్లో ముఖ్యంగా గోదావరి ప్రాంత పోరాటాలలో ఆదివాసులతో మమేకమై నిర్వహించిన పోరాటపాత్ర గణనీయమైనది. పోరాట విరిన తర్వాత పార్టీ నిర్ణయం మేరకు వరంగల్ జిల్లాలో నాటి ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ, 1964లో మారుతిష్టు పార్టీ నిర్మాణంలో, 1984 నుండి పార్టీ వ్యవస్థాపక నేతగా అమృతం పొంది




వరకు ఎంసీపీఐ పార్టీ నిర్మాణంలో ప్రధాన భూమిక ఓంకార్, పోషించారు ఈ పక్షోత్సవాలను విజయవంతం చేయాలని కోరుతున్నాం ఈ కార్యక్రమంలో ఎంసీపీఐయూ పార్టీ కేంద్ర కమిటీ సభ్యులుగోనె కుమారస్వామి, ఎంసీపీఐయూ ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్యదర్శి కృష్ణారెడ్డి, ఎంసీపీఐయూ పార్టీ జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్ ఎం సి పి ఐ యూ కొండా శ్రీనివాస్ జిల్లా కమిటీ సభ్యులు, ఆరెపల్లి సతీష్, ఆకాష్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్ పై ఆటో యూనియన్ ప్రెసిడెంట్ పై మారణాయుధాలతో దుండగుల దాడి

బెల్లంపల్లి, అక్టోబర్ 14(ప్రజా జ్యోతి)
ఆటో డ్రైవర్ కట్ట రామ్ కుమార్ మరియు ఆటో డ్రైవర్



కంపెల లక్ష్మణ్ లా పై ఆరుగురు వ్యక్తులతో దాడి చేయించిన బొప్ప అంజి అనే వ్యక్తి చంద్రవెల్లికి సంబంధించిన లక్ష్మణ్ అనే ఆటో డ్రైవర్ ఆటోలో మద్యం మద్యం మత్తులో ఆటో ఎక్కి ఆటో డ్రైవర్లు నాన్న ఇబ్బందులు పెడితే కొంచవెల్లి ఆటో స్టాండ్ వద్ద ఉన్న ఆటో డ్రైవర్ కట్ట రామ్ కుమారుని సంప్రదించాడు, తాగి ఆటో డ్రైవర్ల ను ఇబ్బంది పెట్టొద్దు అని ఎంత బతిమిలాడిన వినకుండా నానా బూతులు తిడుతూ అతని కొడుకులకు ఫోన్ చేసి ఆటో డ్రైవర్లు కొడుతున్నారు అని వారిని పిలిపించారు,వచ్చిన వాళ్లు ఎవరితో ఏమి మాట్లాడకుండా నానా బూతులు తిడుతు ఆటో స్టాండ్ అడ్డా దగ్గర కూర్చున్న ఆటో డ్రైవర్ కట్ట రామ్ కుమారును కొంపెల లక్ష్మణ్ ను బొప్పా అంజి బొప్పా అవినాష్ ఎండి సాదిక్ మరియు కొంతమంది వ్యక్తులు మారణాయుధాలతో దాడి చేశారు బయపడి వెంటనే అక్కడి నుంచి కట్ట రామ్ కుమార్ తప్పించుకొని పారిపోయి పోలీస్ స్టేషన్లో సంప్రదించారు పోలీసు వారు వచ్చే సమయానికే కొంపెల లక్ష్మణులు గాయపరిచారు, వీరిద్దరిపై దాడికి నిరసనగా స్వచ్ఛందంగా బెల్లంపల్లి నియోజకవర్గం ఆటో ల బందు పిలుపునివ్వడం జరిగింది ఈరోజు స్వచ్ఛందంగా ఆటోలో బందుకు సహకరించిన ప్రతి ఒక్క ఆటో డ్రైవర్ కు ఓనర్ కు పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాం ఇక ముందు ఇలాంటి దాడులు ఆటో డ్రైవర్ల మీద ప్యాసింజర్లు జరగకుండా చూడాలని, దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని బెల్లంపల్లి వన్ టౌన్ సిఐ గారికి 150 మంది ఆటో డ్రైవర్లు సంతకాలు చేసి వినతిపత్రం ఇచ్చారు ఆటో డ్రైవర్ల పై ఎలాంటి దాడులు జరుగకుండా చూడాలని పట్టణ సీఐ ని కోరడం జరిగింది.

## ప్రధాని మోదీకి దేశ ప్రజలు రుణపడి ఉంటారు

భిక్కనూర్ అక్టోబర్ 14 (ప్రజా జ్యోతి)
దేశ ప్రజలు ప్రధాని నరేంద్ర మోదీకి రుణపడి ఉంటారని మండల బిజెపి అధ్యక్షుడు ఉప్పరి రమేష్ చెప్పారు. ఆయన మాట్లాడుతూ.. గరీబ్ కళ్యాణ్ అన్న యువజన పథకం కింద దేశ ప్రజలకు మరో ఐదు సంవత్సరాలు రేషన్ షాప్ ల ద్వారా ఒక్కరికి 5 కిలోల ఉచిత బియ్యాన్ని పంపిణీ చేస్తానని హామీ ఇచ్చిన ప్రధాని మోదీ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు నర్సింలు , కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



# సమస్యల పరిష్కారానికే ప్రజావాణి

## జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ కె సీతారామారావు

## ప్రజావాణి కి 43 ఫిర్యాదులు

నాగర్ కర్నూల్ అక్టోబర్ 14 (ప్రజా జ్యోతి ప్రతినిధి)

ఎంతో ప్రతిష్టాత్మకంగా భావించి ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజల సమస్యలు పరిష్కరించే దిశగా ప్రతి సోమవారం ప్రజావాణి నిర్వహించడం జరుగుతుందని అదనపు కలెక్టర్ సీతారామారావు పేర్కొన్నారు. సోమవారం నాగర్కర్నూల్ జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణికి వివిధ శాఖలకు చెందిన 43 ఫిర్యాదులు



వచ్చాయని అదనపు రెవెన్యూ కలెక్టర్ సీతారామారావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాకు చెందిన ప్రజలు వివిధ ప్రాంతాల నుంచి తమ సమస్యల పరిష్కారానికి ఎంతో నమ్మకంతో ప్రజావాణికి వచ్చి తమ సమస్యలను ఫిర్యాదు రూపంలో మనకు తెలియజేస్తున్నారని తద్వారా జిల్లా ఉన్నత అధికారులు స్పందించి వారి యొక్క సమస్యలను పరిష్కరించే దిశగా చూడాలని వీలైనంత త్వరగా సమస్యలు పరిష్కారం అయ్యేటట్లు చర్యలు చేపట్టి జిల్లాకు మంచి పేరు తీసుకుని రావాలని అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. కాగా ప్రజావాణికి వచ్చిన ఫిర్యాదులు ధరణి సమస్యలపై 20 ఫిర్యాదులు రాగా రెవెన్యూ శాఖకు సంబంధించి 13 ఫిర్యాదులు జిల్లా వ్యవసాయ శాఖకు సంబంధించి మూడు ఫిర్యాదులు జిల్లా విద్యాశాఖకు సంబంధించి రెండు ఫిర్యాదులు ఏ డి ఎస్ ఎల్ ఆర్ ఎలక్ట్రిసిటీ ఎల్డీఎ, డి డబ్ల్యు ఓ, ఐ టి డి ఏ శాఖకు సంబంధించి ఒక్కొక్క ఫిర్యాదులు అందాయని ఈ సందర్భంగా కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ ఏవో చంద్రశేఖర్ వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు ఫిరాదుల బాధితులు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుదాం: జి.బలరాంరెడ్డి

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,అక్టోబర్ 14 (ప్రజా జ్యోతి): త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో మఖ్తల్ నియోజకవర్గంలోని అన్ని సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాల్లో బిజెపి బలపరిచిన అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించుకోవడం ద్వారా




నియోజకవర్గంలో మరోసారి బీజేపీ సత్తా చాటుదామని మాజీ ఎంపిటిసి జి.బలరాం రెడ్డి అన్నారు. సోమవారం నారాయణపేట జిల్లా మఖ్తల్ మండలం గుర్లపల్లి గ్రామంలోని 148వ పోలింగ్ బూత్ పరిధిలో బిజెపి పార్టీ ప్రతిష్టాత్మకంగా కొనసాగిస్తున్న బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పోలింగ్ బూత్ పరిధిలో కనీసం 200 లకు తగ్గకుండా బిజెపి సభ్యత్వాలను నమోదు చేయించాలని కార్యకర్తలకు సూచించారు. ప్రతి ఒక్క కార్యకర్త క్రమశిక్షణ కలిగిన సైనికుడి వలె పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు నరసింహారెడ్డి, పాపిరెడ్డి,శీను,హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులకు సకాలంలో పరిష్కారం చూపాలి:జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి అక్టోబర్14: నారాయణపేట జిల్లాలో ప్రజావాణి దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్



సూచించారు.సోమవారం కల్లెక్టరేట్ సమావేశం హాలు నందు జరిగిన ప్రజావాణికి వివిధ ప్రాంతాల నుంచి వచ్చి అందించిన ప్రజా వినతులు,ఫిర్యాదులను ట్రైనీ కలెక్టర్ గరిమ నరుల తో కలిసి ఆమె స్వీకరించారు. ప్రజావాణిలో భూ సమస్యలు, ఇతర సమస్యల కు సంబంధించి ధరఖాస్తులు వచ్చాయని, స్వీకరించిన వాటిలో ప్రాధాన్యతను బట్టి సత్వరమే కొన్నింటిని పరిష్కరించారు. వివిధ శాఖలకు చెందిన అర్జీలను సంబంధిత శాఖ అధికారులకు పంపించి పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ



జిల్లాలో వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు చేసుకున్న దరఖాస్తులను సాధ్యమైనంత త్వరగా పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో వారికి తగిన సూచనలు ఇవ్వాల్సిందిగా అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టరు గరిమా నరుల, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. కాగా సోమవారం నాటి ప్రజావాణి కార్యక్రమానికి 30 అర్జీలు వచ్చినట్లు కలెక్టరేట్ ప్రజావాణి సిబ్బంది తెలిపారు.

# చాక చక్యంగా పామును పట్టుకున్న కృష్ణ సాగర్

వనపర్తి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 14(ప్రజా జ్యోతి ): పానగల్ మండలం చిన్నచింతకుంట గ్రామ సమీపంలో ఉన్న శివమ్మ అనే మహిళా రైతు తన పొలం దగ్గర పొలంలో మినుములు



విత్తడానికి ట్రాక్టర్ డ్రైవర్ కోట్ల రాముడితో కలిసి పొలంలో దుక్కి చేస్తున్న సమయంలో పెద్ద నాగుపాము వచ్చి పడగ విప్పుకొని నిలబడి%శీ%ది.బుసలు కొడుతున్న పాము ను చూసిన శివమ్మ ఒక్కసారిగా భయం ఆందోళనకు గురైంది.ట్రాక్టర్ ని వెనక్కి తీస్తుండగా ట్రాక్టర్ ఎటు వెళ్తే అటుగా నాగుపాము రావడంతో,దీంతో శివమ్మ గ్రామ యువకుడైన పరమేష్ ఫోన్ ద్వారా వనపర్తి సాగర్ స్నేక్ సొసైటీ అధ్యక్షులు కృష్ణసాగర్ కి సమాచారం చేరవేయగా హటావోటిన వనపర్తి నుంచి చిన్నచింతకుంట శివమ్మ పొలం దగ్గరికి చేరుకున్నారు.ట్రాక్టరు ముందర పెద్ద పడగ విప్పుకొని ఉన్న నాగుపామును గమనించిన కృష్ణ సాగర్ ట్రాక్టర్ ని వెనక్కి తీయాలని ట్రాక్టర్ డ్రైవర్ రాముని కోరగా వెనక్కి తీసుకున్న క్రమంలో కూడా నాగుపాము ట్రాక్టర్ టైర్ల జాడలు వెంట ట్రాక్టర్ వైపుకు పోవడం జరిగింది.కృష్ణ సాగర్ వెంటనే నాగుపాము ను చాకచక్యంగా బంధించారు.అనంతరం కృష్ణసాగర్ మాట్లాడుతూ పాములు ఎక్కువగా ఆకలితో ఉన్నప్పుడు మనుషులను కానీ శబ్దాలను కానీ గ్రహించిన పెద్దగా పట్టించుకోకుండా ఆహారం పైనే ఎక్కువ దృష్టి పెట్టి ఆహారం కొరకు వెతుకుతా ఉ ంటాయి.ఇందులో భాగంగానే శివమ్మ ట్రాక్టర్ దునిస్తున్న క్రమంలో రంధ్రాల నుంచి ఎలుకలు బయటికి రావడంతో మనుషులు ఉ న్న పెద్దగా పట్టించుకోకుండా ఆహారం కొరకు వెతకడం జరిగిందని తెలిపారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో సురక్షితమైన, సాధారణ ప్రసవాలు

## కొత్తకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రసవించిన కమాలొద్దిన పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డా.సౌజన్యలత

## జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. జయచంద్ర మోహన్

వనపర్తి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 14(ప్రజా జ్యోతి)

:ప్రసుత్వ ఆసుపత్రిలో సురక్షితమైన సాధారణ ప్రసవాలు జరుగుతాయని,పెద ప్రజలు



అనవసరంగా ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లి డబ్బులతో పాటు ఆరోగ్యం పాడు చేసుకోవద్దని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. జయచంద్ర మోహన్ అన్నారు.కమాలొద్దీన్ పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర మెడికల్ ఆఫీసర్ అయిన డా. సౌజన్యలత గర్భిణీ అయిన తను స్వయంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కొత్తకోటలో చేరి సోమవారం పండంటి బిడ్డను జన్మనిచ్చినట్లు తెలిపారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బిడ్డకు జన్మనిచ్చిన డా. సౌజన్యలత ఒక రోల్ మోడల్ గా నిలిచిందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కొనియాడారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కొత్తకోట చేరుకొని తల్లి బిడ్డలను పలకరించి శుభాకాంక్షలు తెలిపారు.ప్రైవేట్ ఆసుపత్రుల్లో అవసరం ఉన్న లేకున్నా సీజేరియన్ అని ఇతరత్రా కారణాలు చూపించి డబ్బులు వసూలు చేస్తారని,ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉ చితంగా సురక్షితమైన పద్ధతిలో సాధారణ ప్రసవాలు జరిపిస్తారని ఆయన వివరించారు.ప్రభుత్వ ఆసుపత్రుల్లో అనుభవజ్ఞులైన వైద్య సిబ్బంది ఉండటం వల్ల సాధారణ ప్రసవాలు చేయించడానికి ప్రాధాన్యత ఇస్తారు కాబట్టి ప్రతి గర్భిణీ ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు జరిగే విధంగా చూడాలని సూచించారు.

# ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన సంఘటన

గద్వాల్( ప్రజాజ్యోతి) అక్టోబర్ 14: జోగులాంబ గద్వాల జిల్లా కేటిదొడ్డి మండలం పాగుంట గ్రామానికి చెందిన మహేష్ అనే దళితుడి పై ఆ కారణంగా దాడి చేసిన వ్యక్తులు,పొలం కబ్జాకు పాల్పడి నాపై దాడి చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోండి అంటున్న బాధితుడు.కులంపేరుతో దూషించిన వ్యక్తులపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి. డీఎస్పీకి సమస్యపై ఫిర్యాదుచేసిన అనంతరం మాకు న్యాయం చేయాలని కోరిన బాధితులు,ఇటి విషయంపై కేటిదొడ్డి ఎస్ఐ కి,ఫిర్యాదు చేసిన రెండు నెలలు గడుస్తున్నా తమకు న్యాయం జరగటంలేదని,ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి తమకు న్యాయం చేయాలని బాధితులు సోమవారం రోజున గద్వాల డిఎస్పికి తమ సమస్యపై ఫిర్యాదు చేశారు.ఎలా జరిగింది? ఎందుకు జరిగింది? అసలు దళితులమీద ఎందుకు అంత ద్వేశం? రెండు నెలలు అయినా దళితునికి న్యాయం కాలేదు అంటే అసలు ఇంతకంటే దౌర్భాగ్యం ఇంకోటి ఉండదు.పోలీస్ డిపార్ట్మెంట్ ఎవరికి న్యాయం చేస్తారు అందరికీ సమానంగా న్యాయం చేయాలి కదా. మరి మాకు ఎందుకు చేయడం లేదు,ఇలాంటి దాడులు ఇతర రాష్ట్రాల్లో జరుగుతున్నాయి కానీ. తెలంగాణ రాష్ట్రంలో జోగులాంబ గద్వాల జిల్లాలో ఇలాంటి



దారుణాలు చోటు చేసుకుంటున్నాయంటే ఎంత దారుణంగా ప్రవర్తిస్తున్నారో మను వాదులు అర్థం కాని పరిస్థితి నెలకొంది.పూర్తి వివరాల్లోకి వెళ్తే పాగుంట గ్రామానికి చెందిన మహేష్ అనే దళితుడు ఈర్లబండ గ్రామ శివారులోని సర్వే నంబర్ 150 లో గతంలో కొంత భూమిని కొనుగోలు చేసిసాగు చేస్తున్నాడు. అయితే పాగుంట గ్రామానికి చెందిన కొందరు రమేష్,వీరేష్,లొడ్డిత, రగు అనే వ్యక్తులు 22.8.2024 రోజున అట్టి పొలంలో వ్యవసాయం చేస్తున్న సమయంలో పొలంలోకి ప్రవేశించి నువ్వు తక్కువ కులంవాడివి అని కులం పేరుతో దూషించడమే కాకుండా అకారణంగా నాపై మూకుమ్మడిగా దాడి చేశారు.ఈ విషయంపై కెటిదొడ్డి పోలీసులకు ఫిర్యాదు చేసి 2 నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు తమకు ఎలాంటి న్యాయం జరగలేదని డిఎస్పీకి సమస్య వివరించి నాపై అకారణంగా దాడిచేసి కులం పేరుతో దూషించిన వ్యక్తులపై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని కోరారు.డిఎస్పి న్యాయం చేస్తే సరే లేదా ఎస్పీకి కంప్లీట్ చేస్తామని బాధితులు తెలపడం జరిగింది.ఎందుకంటే దళితులు స్వేచ్ఛగా బ్రతకకూడద? దళితులు ఎదగకూడదా? దళితులు మీ పంట పొలాల పక్కన ఉండకూడదా? మరియు దళితులతో మీ పొలాల్లో ఎందుకు పని చేయించుకుంటారు పనిచేసినప్పుడు లేని అంటారనితనం మీ పొలాల పక్కన ఉంటే ఎందుకంత కసి. ఇటివారిపై చర్యలు తీసుకోవాలని లేదా ఇలాగే వదిలేస్తే ఇలాంటి దాడులుఅనేకమైనటువంటి గ్రామాల్లో చూడవలసి వస్తుందని బాధితుల యొక్క ఆవేదన చెందడం జరిగింది.

# ప్రధాన మంత్రి భీమా యోజన అమలుపై బ్యాంకర్లు నిర్లక్ష్యం

వనపర్తి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 14(ప్రజా జ్యోతి ):

పేదల అభ్యున్నతి, సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం చట్ట సభల్లో బిల్లు పెట్టి అమలు చేస్తున్న ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి, ప్రధాన మంత్రి సురక్ష యోజన, ఆటల్ భీమా యోజన వంటి ముఖ్యమైన పథకాల పై ప్రజల్లో అవగాహన కల్పించకుండా లక్ష్యం సాధించడంలో బ్యాంకర్లు నిర్లక్ష్యం వహిస్తున్నాయని వనపర్తి జిల్లా దిశ కమిటీ చైర్ పర్సన్, నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డా మల్లు రవి అన్నారు.సోమవారం వనపర్తి జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశం నిర్వహించగా డా. మల్లు రవి అధ్యక్షత వహించారు.ఈ సమీక్ష సందర్భంగా మొదటగా బ్యాంకర్ల ద్వారా నిర్వహిస్తున్న కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు వాటి లక్ష్య సాధన పై సమీక్ష నిర్వహించారు.ఒక్కో బ్యాంకు కు నిర్దేశించిన లక్ష్యాలు, సాధించిన అంశాల పై లీడ్ బ్యాంక్ మేనేజర్, బ్యాంక్ మేనేజర్ లను వివరాలు అడిగారు.ప్రధానమంత్రి జీవన్ జ్యోతి పథకానికి కేవలం సంవత్సరానికి 430 కడితే 2 లక్షల జీవిత భీమా వస్తుందని, అదే ప్రధానమంత్రి సురక్ష భీమా యోజన పథకంలో సంవత్సరానికి కేవలం 20 రూపాయలు చెల్లిస్తే ప్రమాదం జరిగినప్పుడు పాక్షిక అంగవైకల్యం ఏర్పడితే ఒక లక్ష రూపాయలు, శాశ్వత అంగ వైకల్యం ఏర్పడితే 2 లక్షల రూపాయల ఇన్సూరెన్స్ వస్తుందన్నారు.అటల్ భీమా యోజన పెన్షన్ స్కీం కింద నెలకు రూ. 300/- చెల్లిస్తే 60 సంవత్సరాల తర్వాత నెలకు 5000 రూపాయల పెన్షన్ ఇవ్వడం జరుగుతుందన్నారు.ఇంత ముఖ్యమైన భీమా పథకాలను ప్రజలకు చెరవేయడంలో బ్యాంకులు పూర్తిగా నిర్లక్ష్యం వహించాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఒక్కో



బ్యాంకు ఒక్కరూ, ఇద్దరు రెండంకెల సంఖ్యలో భీమా చేయించారని వాటిని రెన్యువల్ వచ్చేసరికి జీరో అయ్యిందని అన్నారు.ఇంత నిర్లక్ష్యం ఏమిటని బ్యాంకర్లను ప్రశ్నించారు.ముద్ర రుణాలు,టర్మ్ లోన్,ప్రయారిటీ సెక్టార్, నాన్ ప్రయారిటీ సెక్టార్ వారీగా ఇవ్వాల్సిన రుణాలు సైతం నిర్దేశించిన లక్ష్యాలు సాధించలేదని ఆగ్రహం వ్యక్తం చేసారు.పంట రుణాలు సైతం బ్యాంకర్లు లక్ష్యం మేరకు రైతులకు రుణాలు ఇవ్వడం లేదని అసహనం వ్యక్తం చేశారు.వచ్చే దిశ సమావేశం నాటికి ప్రజలకు అవగాహన కల్పించి లక్ష్యాలు సాధించాలని ఆదేశించారు.రైతులకు లక్ష్యం మేరకు రుణాలు ఇవ్వాలని ఆదేశించారు.ఎస్సి సంక్షేమ శాఖ ద్వారా యువతకు,మహిళలకు స్వయం ఉపాధికి 80 శాతం సబ్సిడీ తో 2021-22 లో మంజూరు అయిన రుణాలు ఇప్పటి వరకు గ్రౌండింగ్ కాకపోవడం పై చైర్ పర్సన్ ఆగ్రహం వ్యక్తం చేశారు.80 శాతం డబ్బులు ప్రభుత్వం ద్వారా మంజూరు అయి బ్యాంకుల్లో డబ్బులు మూలుగుతున్న బ్యాంకులు ఇవ్వాల్సిన 20 శాతం ఇవ్వకుండా తాత్సారం చేయడం ఏంటని ప్రశ్నించారు.వారం రోజుల్లో సబ్సిడీ రుణాలు గ్రౌండింగ్ చేయాలని ఆదేశించారు.కొంతమంది బ్యాంక్ మేనేజర్లు సమావేశానికి గైర్హాజరు కావడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.గైర్హాజరు పై కలక్టర్ కు సంజాయిషీ ఇవ్వాలని ఆదేశించారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా పేద ప్రజల సంక్షేమం , అభివృద్ధి కొరకు అమలు చేస్తున్న పథకాలను అధికారులు,బ్యాంకర్లు సమన్వయంతో పని చేసి పకడ్బందీగా అమలు చేస్తే ప్రజలకు ఫలాలు అందుతాయని సూచించారు.సమాజంలో కుల మత భేదభవాలు లేకుండా అందరికీ సమాన అవకాశాలు కల్పించేందుకు రాష్ట్రంలో అంతర్జాతీయ ప్రమాణాలతో 28 సమీకృత గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేయడం జరుగుతుందనీ తెలియజేశారు.అన్ని మతాలు కులాల విద్యార్థులు ఒకేచోట నాణ్యమైన విద్యను అభ్యసించెందుకు ఒక్కోటి 25 ఎకరాల్లో సమీకృత



గురుకుల పాటశాలలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలియజేశారు.వనపర్తి జిల్లాలోని ప్రస్తుతం ఉన్న అన్ని గురుకుల పాఠశాలలు, వసతి గృహాల్లో విద్యార్థులకు అవసరమైన మేరకు మరుగుదొడ్లు,వాటి మరమ్మతులకు ప్రతిపాదనలు ఇవ్వాలని,ఎంపీ నిధులు మంజూరు చేసి మరుగుదొడ్ల నిర్మాణాలు, మరమ్మతులు పూర్తి చేయిస్తామని సూచించారు.అనంతరం విద్యా, వైద్యం, గ్రామీణ అభివృద్ధి శాఖ, మిషన్ భగీరథ, పౌర సరఫరాల శాఖ, పంచాయతీరాజ్, విద్యుత్ శాఖ పై సమీక్ష నిర్వహించారు.అన్ని గురుకుల పాఠశాలల్లో ఉన్న విద్యార్థుల ఖాళీలను భర్తీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతం పెంచాలని, జీరో ఎన్రోల్మెంట్ ఉన్న పాఠశాలల్లో విద్యార్థులను నమోదు చేయించడానికి దిశ సభ్యులకు బాధ్యతలు అప్పగించారు.వనపర్తి జిల్లా నుండి మిల్లర్లు ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు ఇవ్వాల్సిన బియ్యం పై వివరాలు అడిగి తెలుసుకున్నారు.బియ్యం ఇవ్వని మిల్లర్ల నుండి డబ్బులు వసూలు చేయాలని సూచించారు.విద్యుత్ శాఖపై సమీక్ష నిర్వహిస్తూ జిల్లాలో ఇళ్లపై నుండి వెళుతున్న విద్యుత్ తీగలు తొలగింపు, కొత్త ట్రాన్స్ఫార్మర్లు, విద్యుత్ సబ్ స్టేషన్ లో అవసరం పై పూర్తి నివేదిక ఇవ్వాలని విద్యుత్ శాఖ ఎస్. ఈ ను ఆదేశించారు.బి.ఎస్.ఎన్.ఎల్ శాఖ సమీక్ష సందర్భంగా జిల్లాలో సెల్ ఫోన్ సిగ్నల్ కు సమస్య రాకుండా కొత్త సెల్ టవర్ల కు ప్రతిపాదనలు పంపించాలని ఆదేశించారు.ఈ సమావేశంలో దాదాపు అన్ని శాఖల పై సంక్షిప్త సమీక్ష నిర్వహించారు.అక్టోబర్ 22 న నాగర్ కర్నూలు జిల్లాలో నేషనల్ స్మాల్ ఇండస్ట్రీస్ ఒక రోజు వర్క్ షాప్ ఉంటుందని వనపర్తి జిల్లా సంబంధిత అధికారులు సైతం పాల్గొని వర్క్ షాప్ ను విజయవంతం చేయాలని సూచించారు.జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి మాట్లాడుతూ సంక్షేమ శాఖల ద్వారా సబ్సిడీ రుణాల గ్రౌండింగ్ పై నివేదిక ఇవ్వాలని, అధికారులను ఆదేశించారు.ఈ సమీక్ష సమావేశంలో స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి, దేవరకద్ర శాసన సభ్యులు జి. మధుసూదన్ రెడ్డి, డి.సి.సి.బి. చైర్మన్ విష్ణు వర్ధన్ రెడ్డి, మైనారిటీ బోర్డు చైర్మన్ ఒబెదుల్ల కొత్వాల్,అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్,దిశ కమిటీ సభ్యులు కే. వీరయ్య,గంధం ఆంజనేయులు,చిన్నమ్మ థామస్, వెంకటేష్, శంకర్ నాయక్, ధనలక్ష్మి,డి.ఆర్డీఏ పి.డి. ఉ మాదేవి, జిల్లా అధికారులు,లీడ్ బ్యాంక్ మేనేజర్ కౌశల్ కిషోర్ పాండే ,బ్యాంకర్లు తదితరులు పాల్గొన్నారు.

# చట్టాలపై అవగాహన కలిగిస్తున్న డిఫెన్స్ లీగల్ ఎడ్ కౌన్సిల్ జి. ఉత్తరయ్య

వనపర్తి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 14(ప్రజా జ్యోతి ): జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో సోమవారం సవాయిగూడెం గ్రామంలో జిల్లా న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా లీగల్ ఏడ్ డిఫెన్స్ కౌన్సిల్ జి. ఉత్తరయ్య మాట్లాడుతూ నిషేద భూములు మరియు లావుని పట్టా భూముల చట్టాలు,మోటార్ వెహికల్స్ చట్టాలపై అవగాహన కల్పించారు.తల్లిదండ్రులు తన యొక్క పిల్లలకు వాహనాలు




ఇచ్చేటప్పుడు జాగ్రత్త వహించాలాని, లేనిపక్షంలో వారిపై క్రిమినల్ కేసులు అయిన తర్వాత ఎలాంటి ప్రభుత్వ ఉద్యోగాలకు అర్హులు కారని. కావున బంగారు భవిష్యత్తును చేతులారా మనమే నాశనం చేసిన వాళ్ళం అవుతామని తెలియజేశారు.డిఫెన్స్ కౌన్సిల్ శ్రీదేవి మాట్లాడుతూ సైబర్ క్రైమ్స్ వేక్ అప్ గురించి తెలియజేస్తూ అత్యాశకు పోయి తమ డబ్బులు పోగొట్టుకోకూడదని తెలిపారు.నేటి యువత ఆన్లైన్ గేమ్స్ కు బానిసలై తల్లిదండ్రుల వద్ద డబ్బులను తీసుకుని అనేక చెడు అలవాట్లకు పాల్పడి పోగొట్టుకుంటున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ జగదీశ్వర్ రెడ్డి,గ్రామ పెద్దలు లోకదాలత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి కి వచ్చిన అర్జీలను వెంటనే పరిష్కరించాలి జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్

గద్వాల అక్టోబర్ 14(ప్రజా జ్యోతి ప్రతినిధి): ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ,ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులకు సూచించారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 20 ఫిర్యాదులను స్వీకరించడం జరిగిందన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు సమర్పించిన




దరఖాస్తులను అదనపు కలెక్టర్లు నర్సింగ్ రావు,లక్ష్మీనారాయణతో కలసి కలెక్టర్ స్వీకరించారు.వచ్చిన అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ,సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈకార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఈ నెల15న అరుణాచలానికి ప్రత్యేక బస్సు

## -డిపో మేనేజర్ ఏ. యాదయ్య

నాగర్ కర్నూల్ ప్రజా జ్యోతి 14 అక్టోబర్: అశ్వియుజ పౌర్ణమిని పురస్కరించుకొని నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రం నుండి ఈనెల 15 న (మంగళవారం)అరుణాచలానికి ప్రత్యేక బస్సును నడుపుతున్నట్లు డిపో మేనేజర్ ఏ.యాదయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రత్యేక బస్సు మంగళవారం రాత్రి 9 గంటలకు నాగర్ కర్నూల్ నుండి బయలుదేరి కాణిపాకం మహాగణపతి దేవాలయం,గోల్డెన్ టెంపుల్ దర్శనం అనంతరం అరుణాచలం చేరు కుంటుందని పౌర్ణమి రోజు అరుణాచల గిరి ప్రదర్శన అనంతరం నాగర్ కర్నూల్ కు ఈనెల 17న సాయంత్రం నాలుగు



గంటలకు బయలుదేరుతుందని డిఎం తెలిపారు.బస్సు టికెట్ ధర పెద్దలకు రానుపోను 3600,పిల్లలకు 2400 నిర్ణయించినట్లు డిఎం తెలిపారు.మరిన్ని వివరాలకు 9490411590-7382827638 లో ఆర్టీసీ సిబ్బంది సంప్రదించాలని తెలిపారు.

# ఇందిరమ్మ ఇండ్ల కమిటీలు గ్రామ సభ ద్వార ఎంపిక చేయాలి



**కొత్తగూడ అక్టోబర్14 (ప్రజాజ్యోతి)** సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య ప్రభుత్వ పథకమైన ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని తమపార్టీ సొంత పథకం లాగా భావిస్తూ ఇందిరమ్మ ఇండ్ల కమిటీలను గుట్టుగా తమపార్టీ కార్యకర్తలతో నింపుకోవటం కాంగ్రెసు పార్టీ బరితెగింపు చర్యలకు నిదర్శనమని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య విమర్శించారు. ఈరోజు పాకాల కొత్తగూడ పాలడుగు క్రిష్ణ భవన్ లో పార్టీ కార్యకర్తలతో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు కోసం పంచాయతీ స్థాయి కమిటీలు వేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని,గ్రామసభలు జరిపి ఈకమిటీల ఎంపిక చేయాల్సి వుండగా ఎలాంటి నిబంధనలను పాటించకుండా కాంగ్రెస్ పార్టీ స్వంత కమిటీలలాగా వేసుకోవటం విడ్డూరంగా వుందని ఆయన అన్నారు. బీఆరెస్ నియంతృత్వ పాలనకు చరమగీతం పాడి తాము ప్రజాపాలన సాగిస్తున్నామని గొప్పలు చెప్పుకొంటున్న కాంగ్రెస్ పార్టీ అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నదని అన్నారు. కమిటీల ఎంపిక చేయాల్సిన పంచాయతీ కార్యదర్శి మొదలు కలెక్టర్ వరకు అందరినీ పక్కన పెట్టి ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ నాయకులు ఏకపక్షంగా కమిటీలను వేసుకోవటం, దానికి అధికారులతో ఆమోద ముద్ర వేయించుకోవటం రాజ్యాంగాన్ని అపహాస్యం చేయటమే నన్నారు.పంచాయతీ ఎన్నికలు జరపకుండా స్పెషల్ ఆఫీసర్లను నియమించి స్థానిక సంస్థలపై ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ నాయకులు పెత్తనం చేస్తున్నారని ఆరోపించారు. రాజ్యాంగం ద్వారా స్థానిక సంస్థలకు లభించిన అధికారాలను, హక్కులను హరించి ఏకపక్షంగా వ్యవహరించటం దేనికి నిదర్శనమో కాంగ్రెస్ పార్టీ సమాదానం చెప్పాలని అన్నారు. ఇందిరమ్మ కమిటీలను స్వంత పార్టీ కార్యకర్తలతో వేసుకొంటున్న కాంగ్రెస్ పార్టీ వారు భవిష్యత్తులో ప్రభుత్వం నుండి వచ్చే ఇందిరమ్మ ఇండ్లను పారదర్శకంగా కేటాయిస్తారంటే ఎవరూ నమ్మరని ఆయన అన్నారు. చట్ట విరుద్ధంగా, ఏకపక్షంగా వేసుకొన్న ఇందిరమ్మ కమిటీలను రద్దు చేయాలని,షెడ్యూల్ విడుదల చేసి గ్రామ సభల ద్వారా కమిటీలను ఎంపిక చేయాలని ఐలయ్య డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా, సబ్ డివిజన్ నాయకులు బూర్క వెంకటయ్య, ఆగబోయిన నర్సక్క, ఇడంపాక శ్రీశైలం, గజ్జి లింగన్న, యాదగిరి యుగేందర్,బొమ్మగాని వెంకన్న,గట్టి సురేందర్, బూర్క బుచ్చి రాములు, రాజమల్లు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**రాయపర్తి మండలం అక్టోబర్ 14 ప్రజా జ్యోతి.** స్థానిక పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు హనుమాన్ల యశస్విని ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం రాయపర్తి మండలం, మహబూబ్ నగర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు సయ్యద్ మైనోదిన్ నాన్న సయ్యద్ గోరేమియా , గత కొద్ది రోజుల క్రితం మరణించగా,సోమవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందించిన మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి ఈ కార్యక్రమంలోపాలకుర్తి సోమనాథ ఆలయ డైరెక్టర్ పెండ్లి మహేందర్ రెడ్డి మండల సీనియర్ నాయకులు ఏసి రెడ్డి శ్రీనివాస్ రెడ్డిఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ ఇల్లందుల భగవాన్, గ్రామ పార్టీ అధ్యక్షులు పెండ్లి మొగిలి ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు చిర్రా మల్లయ్య, మరియు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక



**మొగుళ్లపల్లి అక్టోబర్ 14 ప్రజాజ్యోతి:** ఎక్కడో పుట్టి.. ఎక్కడో పెరిగి.. ఇక్కడే కలిశాము.. చదువులమ్మ చెట్టు నీడలో అంటూ మొగుళ్లపల్లి మండలంలోని కోర్కిశాల మోడల్ స్కూల్ లో 2015-2016 పదవ తరగతి బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థులు సోమవారం ఉల్లాసంగా, ఉత్సాహంగా గడిపారు.పాఠశాలలో చదివిన విద్యార్థులు డాక్టర్స్ గా,సాఫ్ట్ వేర్ ఇంజనీర్లుగా ఎక్కడెక్కడో స్థిరపడిన వారంతా ఒకేచోటుకు చేరుకొని ఆప్యాయంగా పలకరించుకున్నారు. ఒకరినొకరు అలింగనం చేసుకొని తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎండీ అక్బర్,మహమూద్, విక్రమ్, కొమురెల్లి, ప్రతిభా, శైలజ విద్యార్థులు కట్ల రాకేష్, అనిల్, దానవేణి దేవేందర్,మాధవి, అనూష కల్పన పూజిత అఖిల తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఆన్ మ్యాన్డ్ ఉద్యోగుల వేతనాలు పెంచడం హర్షణీయం

* ఆన్ మ్యాన్డ్ డిస్ట్రిబ్యూషన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వేముల కిరణ్ గౌడ్



**మొగుళ్లపల్లి అక్టోబర్ 14 ప్రజాజ్యోతి:** టిజి ఎన్పిడిసిఎల్ కంపెనీలో విద్యుత్ ఆన్ మ్యాన్డ్ కార్మికులుగా విధులు నిర్వహిస్తున్న ఆన్ మ్యాన్డ్ కార్మికుల వేతనాలు పెంచడం హర్షనీయమని తెలంగాణ విద్యుత్ ఆన్ మ్యాన్డ్ డిస్ట్రిబ్యూషన్ భూపాలపల్లి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వేముల కిరణ్ గౌడ్ ఆశభావం వ్యక్తం చేశారు. ఈ సందర్బంగా అయన మాట్లా డుతూ ఆన్ మ్యాన్డ్ వర్కర్లకు కొంతమేర జీతాలు పెరగడం సంతోష మని గత బిఆర్ఎస్ ప్రభుత్వం కాంట్రాక్టు ఎంప్లాయిస్ ను రెగ్యులరైజ్ చేస్తామని కొంతమందిని మాత్రమే ఆర్టిజన్లుగా గుర్తించడం జరిగిందని ఆన్ మ్యాన్డ్ వర్కర్లను విస్మరించడం జరిగిందని ఆన్ మ్యా న్డ్ వర్కర్లు రెగ్యులర్ ఎంప్లాయిస్ తో సమానంగా పనిచేస్తు న్నప్పటికి ఈపిఎఫ్, ఈఎస్ఐ లేదని సాకుతో ఆర్టిజన్లుగా గుర్తించలేకపోయారని రెగ్యులర్ అయ్యేంత వరకు ఇదే ఐకమత్యంతో పోరాడాలని ఆన్ మ్యాన్డ్ కార్మికుల సీల్డ్ వేతనాల పెంపుదలకు కృషి చేసిన ప్రభుత్వానికి, యాజమాన్యానికి ఎన్పిడిసిఎల్ సిఎండీ కర్నాటి వరుణ్ రెడ్డికి,ఐ ఎన్టియుసి 327 యూనియన్ సెక్రటరీ జనరల్ ఇనుగాల శ్రీధర్,సిఐ టియు రాష్ట్ర అధ్యక్షులు ఈశ్వర్ టిఆర్వికే ఎస్ అధ్యక్షులు జాన్సన్, 1104యూనియన్ పెద్దలు సాయిబాబలకు ఆన్ మ్యాన్డ్ కార్మికుల తరుపున కిరణ్ గౌడ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## వెంచర్ రోడ్డు.. ఉపయోగం ఇలా..

* రైతులకు ఉపయోగకరంగా వెంచర్ సిసి రోడ్డు



**ఆత్మకూరు అక్టోబర్ 14 (ప్రజాజ్యోతి):** ఆత్మకూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన వెంచర్ కు సంబంధించిన సీసీ రోడ్డు రైతులకు ఉపయోగకరంగా మారింది. కొద్ది రోజుల క్రితం మండల కేంద్రంలో నేషనల్ హై వే పై నాన్ లేఔట్ వెంచర్ వెలిసింది. ఈ వెంచర్ చుట్టూ కాంపౌండ్ ఏర్పాటు చేసి, ఏకంగా సిసి రోడ్ వేశారు. కొన్ని ప్లాట్లు అమ్ముడు పోగా ఇంకా కొన్ని ప్లాట్లు మిగిలి ఉన్నాయి. ఈ ప్లాటింగ్ లో ఏర్పాటు చేసిన సీసీ రోడ్డు ప్లాట్లు కొనుగోలు చేసిన వారికి ఉపయోగంలోకి రాలేదు. అయినా ఈ సిసి రోడ్డు రైతులు పంట ఆర బోసుకోవడానికి ఉపయోగకరంగా మారింది. ప్లాట్లు కొనుగోలు చేసిన వారికి ఉపయోగపడకుండా ఉన్న సీసీ రోడ్డును రైతులు ఈ విధంగా ఉపయోగించుకుంటున్నారు. వర్షం పడిన సమయంలో సులువుగా పర్దాలు కప్పుతూ ఉపయోగించుకుంటున్నారు.

# ఝాన్సీరెడ్డిని కలిసిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు



**రాయపర్తి మండలం అక్టోబర్ 14 ప్రజా జ్యోతి.**ఝాన్సీ రాజేందర్ రెడ్డి కాలికి తీవ్రమైన గాయమై శస్త్ర చికిత్స అనంతరం జూబ్లీహిల్స్ లోని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటుండగా మేడం ను సోమవారం కలిసిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పాలకుర్తి నియోజకవర్గం ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి పరామర్శించిన ఇల్లంద వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ ముద్ర బోయిన వెంకటేశ్వర్లు.తొర్రూర్ షాపింగ్ మాల్ ఓపెనింగ్ లో స్టేజి కూలిపోవడం వల్ల పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి కాలికి తీవ్రమైన గాయమై శస్త్ర చికిత్స అనంతరం జూబ్లీహిల్స్ లోని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటుండగా ,ఝాన్సీ రెడ్డి కలిసి పరామర్శించిన రాయపర్తి మండల నాయకులు, మహిళా నాయకులు. వారందరూ ఝాన్సీ రెడ్డి యొక్క ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, వారు ఎప్పటిలాగే ప్రజా క్షేత్రంలో సేవలందించడానికి తొందరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. పరామర్శించిన వారిలో మండల పార్టీ ఉపాధ్యక్షుడు వల్లెపు కుమార్, మండల బీసీ సెల్ అధ్యక్షుడు మచ్చ కుమార స్వామి,మండల పార్టీ మహిళా అధ్యక్షురాలు ఊగ మునిత,మండల పార్టీ మహిళా ప్రధాన కార్యదర్శి బద్దం లక్ష్మి, మండల నాయకులు గజవెల్లి రామశేఖర్, జినుగు సోమిరెడ్డి, గుడి రామచంద్రారెడ్డి, వశపాక ఎల్లయ్య పాల్గొన్నారు.

# బ్యానర్ చింపిన వారిపై చర్యలు తీసుకోండి..

* వరుసగా బ్యానర్ లు చింపిన ఘటనలు
* పోలీసులకు ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ నాయకుడు



**ఆత్మకూరు అక్టోబర్ 14 (ప్రజా జ్యోతి):** బ్యానర్ చింపిన వారిపై చర్య తీసుకోవాలని కాంగ్రెస్ నాయకుడు గుండెబోయిన శ్యామ్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో వరంగల్ కుడా చైర్మన్ ఇనుగాల వెంకటరామిరెడ్డి పుట్టినరోజు వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసిన బ్యానర్ గుర్తు తెలియని వ్యక్తులు చింపి వేశారని ఆయన పేర్కొన్నాడు. బ్యానర్ చింపిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు చెప్పాడు. ఆత్మకూరు పోలీస్ స్టేషన్ కు కూత పెట్టు దూరంలోనే ఈ సంఘటన జరిగిందని తెలిపాడు. సీసీ కెమెరాల ద్వారా బ్యానర్ చింపిన వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నాడు. గత రెండు రోజుల క్రితం కామారం గ్రామంలో కాంగ్రెస్ నాయకులకు చెందిన బ్యానర్ చింపిన సంఘటన జరిగింది. వరుసగా బ్యానర్ లు చింపిన సంఘటనలు జరుగుతుండటంతో కాంగ్రెస్ కార్యకర్తలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.


# స్కాలర్ షిప్, ఫీజు రీయింబర్స్‌లను తక్షణమే విడుదల చేయాలి

- యూఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి వీరబాబు




**మరిపెడ,అక్టోబర్14 (ప్రజా జ్యోతి)** పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్,ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని కోరుతూ డిగ్రీ,పీజీ కళాశాలలా యజమాన్యాలు నిర్వహిస్తున్న బంద్ కు భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ మహబూబాబాద్ జిల్లా కమిటీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి వీరబాబు పెద్ద బోయిన పత్రికా ప్రకటన ద్వారా వారుతెలిపారు.అనంతరం వారు మాట్లాడుతూ మా ప్రభుత్వం స్కాలర్షిప్ ప్రీయంబర్స్మెంట్ వచ్చిన పథకమని గొప్పలు మాట్లాడే కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు విడుదల చేయట్లేదని ప్రశ్నించారు.అనేక కళాశాలలు స్కాలర్షిప్, రియంబర్స్మెంట్ ఆధారపడి డిగ్రీ కళాశాల నడుపుతున్నాయని అనేకమంది ఉపాధి కూడా కోల్పోయే ప్రమాదం ఉందని మండిపడ్డారు. అలాగే డిగ్రీ కళాశాలలో సేవా దృక్పథంతో అనేకం ఉన్నాయని కార్పొరేట్ విద్యా సంస్థల లాగా ఫీజులు వసూలు చేయడం లేదని వారు సామాజిక స్పృహతో పని చేస్తున్నారని కక్షపూరితంగా వ్యవహరిచడం సరైంది కాదని అన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యంగా వహిస్తే అనేకమంది ఉపాధి పై కూడా ప్రభావం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.అలాగే అనేక మంది విద్యార్థులు స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ పై ఆధారపడి చదువుకుంటున్నారని కానీ గత ప్రభుత్వం లాగే కాంగ్రెస్ ప్రభుత్వం కూడా పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ చెల్లించకుండా కాలయాపన చేయడం సిగ్గుచేటు అన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల కొన్ని యజమాన్యాలు ఆత్మహత్యలు సైతం చేసుకున్నాయని తెలిపారు విద్యార్థులు పై చదువుల కోసం అప్పులు చేసి సర్టిఫికెట్లు తీసుకునే దుస్థితి ఏర్పడిందని వారు మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం కోట్లాది రూపాయలను అనేక పథకాల కోసం ఖర్చు చేస్తున్న విద్యార్థులకు మాత్రం స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ ఎందుకు విడుదల చేయట్లే అని ప్రశ్నించారు. దాదాపు 8,000 కోట్లపైగా ఉన్న స్కాలర్షిప్ రియంబర్స్ ను తక్షణ విడుదల చేయాలని డిమాండ్ చేశారు అలాగే యజమాన్యాలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే చర్చలకు పిలిచి విద్యార్థులు చదివి నష్టపోకుండా తరగతులు నిర్వహించే విధంగా కృషి చేయాలని అన్నారు.గత ప్రభుత్వ లాగే ఈ ప్రభుత్వం కూడా నిర్లక్ష్యం వహిస్తే విద్యార్థుల ఆగ్రహానికి గురికాక తప్పదని వీరబాబు హెచ్చరించారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వహిస్తే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు మండల అధ్యక్షులు సుజిత్, సురేష్,ప్రణయ్,స్వప్న, లహరి,ప్రియాంక,ఉమా సంధ్య, కరిష్మా తదితరులు పాల్గొన్నారు.

# పార్టీలో కష్ట పడ్డ వారికే సముచిత న్యాయం



-పార్టీ పటిష్ఠత, బలోపేతానికే ప్రాముఖ్యత, వ్యక్తిగత లాభాపేక్షకు తావు లేదు

-రెండు సంవత్సరాల్లో అభివృద్ధిలో కడియం మార్క్ చూపిస్తా.

**స్టేషన్ ఘనపూర్ ప్రతినిధి, అక్టోబర్ 14 ( ప్రజాజ్యోతి ) :** ఒడల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో సోమవారం అట్టహాసంగా మార్కెట్ కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారం నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జూలుకుంట్ల శిరీష్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఉప ముఖమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి హాజరయ్యారు. స్టేషన్ ఘనపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ ప్రమాణస్వీకారం కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జూలుకుంట్ల లావణ్య రెడ్డి, వైస్ చైర్మన్ నూకల ఐలయ్య తో పాటు డైరెక్టర్లను కడియం శ్రీహరి శాలువాలతో, పూలమాలతో ఘనంగా సన్మానించి వారిని అభినందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం పని చేస్తుందన్నారు. నూతనంగా ఏర్పడిన మార్కెట్ కమిటీ పాలకవర్గం రైతుల అభివృద్ధికి కృషి చేయాలని, రైతులకు అందుబాటులో ఉండాలని సూచించారు. పార్టీ కోసం కష్టపడే వారికి రానున్న రోజుల్లో మంచి భవిష్యత్తు ఉంటుందని స్పష్టం చేశారు. మరో 2 రోజుల్లో ఇందిరమ్మ కమిటీలు వేసుకోబోతున్నామని పేర్కొన్నారు. ఈ కమిటీల్లో కాంగ్రెస్ పార్టీ కోసం పని చేసే పాతవారికి, కొత్తవారికి సమన్యాయం చేసే విధంగా ఇందిరమ్మ కమిటీలు ఉండబోతున్నాయని తెలియజేశారు. రానున్న రోజుల్లో పదవుల్లో, అభివృద్ధి పనుల్లో, ప్రభుత్వ పథకాల్లో మొదటి నుండి కాంగ్రెస్ జెండాను మోసిన వారికే న్యాయం జరుగుతుందని, ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. అభివృద్ధి పథకాల్లో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు ఇస్తున్నారని తెలిపారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం గడిచిన 15 ఏళ్లలో అభివృద్ధికి నోచుకోలేదని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం తాను పార్టీ మారనన్నారు. నిలిచిపోయిన ఎన్నో అభివృద్ధి పనులు ముందుకు తీసుకెళ్లేందుకు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి ల నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీలో పని చేస్తున్నానని అన్నారు. కేంద్ర రాష్ట్ర కమిటీలు కడియం శ్రీహరి పార్టీలోకి రావాలని నన్ను ఆహ్వానించడం జరిగిందని ఏఐసీసీ, పీసీసీ ఆహ్వానం మేరకు పార్టీలోకి వచ్చానని తెలియజేశారు. పైరవీలు, లాబీలు చేసే వారికి నా దగ్గర అవకాశాలు రావని, ప్రజలకు అందుబాటులో ఉండి గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తున్న వారికి అవకాశాలు ఉంటాయని ఎమ్మెల్యే కడియం స్పష్టం చేశారు. నియోజకవర్గ అభివృద్ధికి స్పష్టమైన ఎజెండాతో ముందుకు వెళుతున్నానని, ప్రతి గ్రామంలో కడియం శ్రీహరి మార్క్ కనిపిస్తుందన్నారు. త్వరలో నియోజకవర్గ అభివృద్ధి పనులకు సంబంధించి ప్రభుత్వ ఉత్తర్వులు వస్తాయని, టెండర్లు పిలిచి అగ్రిమెంట్లు చేసుకొని పనులు ప్రారంభిస్తామని వెల్లడించారు. గ్రూపు రాజకీయాలకు తావు లేకుండా నియోజకవర్గ అభివృద్ధికి ప్రతి ఒక్కరి సహకారం అందించాలని పిలుపునిచ్చారు. రైతులు, వ్యాపారులు మార్కెట్ లో ఉన్న అవకాశాలను సద్వినియో గం చేసుకోవాలని సూచించారు. రైతులను వ్యాపారులను ఇబ్బంది పెడితే తన దృష్టికి తీసుకురావాలన్నారు. గత ప్రభుత్వ హయాంలో రైస్ మిల్లర్లు రైతుల దగ్గర ముక్కు పిండి వసూల్ చేశారన్నారు. మిల్లర్ల దగ్గర కమీషన్లు వసూలు చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వమని చెప్పారు. రైతు రుణమాఫీ చేసి నిజమైన ప్రజా పాలన చూపించింది కాంగ్రెస్ సర్కార్ అని అన్నారు. ప్రజలకు నీతివంతమైన, నిజాయితీతో కూడిన సేవలు అందించడమే నా ధ్యేయమని ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతిని ధులు, చింతకుంట్ల నరేందర్ రెడ్డి, బెలిదే వెంకన్న, బూర్ల శంకర్, తోట వెంకన్న, దైద ఎలిషన్, గుజ్జరి రాజు, ఆన్నం బ్రహ్మారెడ్డి, కొలిపాక సతీష్, పోశాల కృష్ణ, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## కలెక్టర్‌ని కలిసిన నరకాసుర వధ ఉత్సవ కమిటీ

**వరంగల్ సిటీ, అక్టోబర్ 14 (ప్రజాజ్యోతి):** నగరంలోని ఉర్సు గుట్ట కుడా మైదానంలో అక్టోబర్ 30న నిర్వహించే నరకాసుర వధ ఉత్సవాలకు ప్రభుత్వపరంగా అన్ని రకాల సదుపాయాలు ఏర్పాటుచేయాలని జిల్లా కలెక్టర్ సత్య శారద ను ఉత్సవ కమిటీ అధ్యక్షుడు మరుపల్ల రవి కోరారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కమిటీ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. నరకాసుర వధ ఉత్సవాలను తిలకించడానికి దాదాపు 20 వేల మందికి పైగా ప్రజలు హాజరవుతారని ఉర్సుగుట్ట వద్ద గల కుడా ప్రాంగణంలో పెద్ద ఎత్తున విద్యుత్తు, ఆధునిక సౌండ్ సిస్టంలతో పాటు ఇతర సౌకర్యాలు కల్పించాలని అధ్యక్షులు మరుపల్ల రవి జిల్లా కలెక్టర్ ను కోరారు. ఈ సందర్భంగా సానుకూలంగా స్పందించిన కలెక్టర్ ఉత్సవానికి పూర్తిస్థాయిలో అన్ని రకాల ఏర్పాట్లు చేపట్టేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. సంబంధిత అధికారులకు తెలియపరచి ఏర్పాట్లు చేయిస్తానన్నారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శి శతపతి శ్యామల రావు, సహాయ కార్యదర్శి ఆవునూరి రామ్మూర్తి, సంయుక్త కార్యదర్శి వనం కుమార్, సభ్యులు దూడ కొమురెల్లి, అన్న కుమారస్వామి, తొటం నరసింహ, గౌడ్ రామ్ తదితరులు ఉన్నారు.

## సబ్ స్టేషన్ లైన్ మెన్‌గా పాషా బాధ్యతలు స్వీకరణ



**మరిపెడ,అక్టోబర్14 (ప్రజా జ్యోతి)** మహబూబాబాద్ జిల్లా మరిపెడ సబ్ స్టేషన్ లైన్ మెన్ గా పాషా బాధ్యతలు స్వీకరించారు.తొర్రూర్ సబ్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న పాషా బదిలీ పై మరిపెడ సబ్ స్టేషన్ కు బదిలీ పై వచ్చారు. సోమవారం ఏఈ పావని కి జైనింగ్ ఆర్డర్ కాపీ అందజేశారు. ఆయన వెంట ఐఎన్ టి యూ సి డివిజన్ కార్యదర్శి వీరసోములు,స్వామి,రెడ్డి,రాష్ట్ర నాయకులు సికిందర్,సైదులు, మరిపెడ విద్యుత్ సిబ్బంది ఉన్నారు.

## పోలీసుల విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తి పై కేసు నమోదు




**దేవరుప్పుల అక్టోబర్ 14, (ప్రజాజ్యోతి):** పోలీసుల విధులకు ఆటంకం కలిగించిన ఓ వ్యక్తిపై కేసు నమోదు అయిన ఘటన దేవరుప్పుల మండలం సింగరాజుపల్లి గ్రామంలో చోటు చేసు కుంది. ఎస్సై సృజన్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. గత శనివారం గ్రామానికి చెందిన ఓ మహిళ గొడవ జరుగుతుందని 100 నంబర్ కు కాల్ చేసింది. కానిస్టేబుల్ మసూద్ ఘటన స్థలానికి వెళ్లి పరిశీలిస్తుండగా గ్రామానికి చెందిన నగేష్ అనే వ్యక్తి దురుసుగా ప్రవర్తిస్తూ దుర్భాషలాడడంతో అతనిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## భువనగిరి ఎంపీ కి వినతి పత్రం అందచేసిన బ్రిడ్జి సాధన సమితి సభ్యులు

**జనగామ జిల్లా అక్టోబర్ 14(ప్రజాజ్యోతి ):** చిటకోడూరు వాగు మీద ఉన్న కల్వర్టు గత సంవత్సరం కురిసిన భారీ వర్షాలకు ఒక్క పక్క కూలిపోవడం జరిగినది అని దీని వల్ల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురుకుంటున్నాము అని పది గ్రామాల ప్రజల కు ఇదే ఏకైక దారి అని ప్రభుత్వం వెంటనే నిధులు మంజూరు చేయాలి అని చిటకోడూరు బ్రిడ్జి సాధన సమితి కన్వీనర్ యాసారపు కరుణాకర్ అన్నారు.ఈ రోజు చిటకోడూరు బ్రిడ్జి సాధన సమితి ఆధ్వర్యంలో భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి కి వినతి పత్రం అందచేయడం జరిగినది అని తెలిపారు.ఈ కార్యక్రమం లో దూడల సిద్దయ్య గౌడ్, మెరుగు బాలరాజు గౌడ్,సలేంద్రి శ్రీనివాస్,చిక్కుడు వెంకటేష్, చామకూర చిరంజీవి,వై కృష్ణం రాజు,వై పరశురామ్,కర్ల శ్రీకాంత్ రెడ్డి,రాజు యాదవ్,చెరుకూరి కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## మహత్మ పూలే విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిని కఠినంగా శిక్షించాలి - జాజుల లింగంగౌడ్

మిర్యాలగూడ, అక్టోబర్ 14,( ప్రజాజ్యోతి ): వరంగల్ జిల్లా దేశాయిపేట వద్ద ఉన్న సామాజిక తత్వవేత్త మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహాన్ని ధ్వంసం చేయడం పట్ల బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేస్తూ సోమవారం పట్టణంలోని సాగర్ రోడ్డులో గల పూలే విగ్రహానికి పాలభిషేకం చేశారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ మాట్లాడుతూ సామాజిక సంఘసంస్కర్త,బడుగు బలహీన వర్గాల పెన్నిధి తన జీవితాన్ని పేద వర్గాలకు అంకితం చేసిన మహనీయుని విగ్రహాన్ని కూల్చడం మూర పు చర్యగాఅభివర్ణించారు. ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భవిష్యత్ లో ఇటువంటివి పునరావృతం గాకుండా చూడవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షులు బంటు వెంకటేశ్వర్లు, ఏఐఎంఐఎం జిల్లా కార్యదర్శి ఎం.డి ఫారూక్,దేవతల సైదులు,నామ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



## పద్మశాలి కి చేయూత ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి బియ్యం అందజేత

పుండరీకం కుటుంబానికి బియ్యం అందజేస్తున్న సభ్యులు

ఆలేరు, అక్టోబర్14(ప్రజాజ్యోతి): ఇటీవల అనారోగ్యంతో ఆలేరు పట్టణం భరత్ నగర్ కాలనీకి చెందిన మండల పుండరీకం మరణించగా వారి కుటుంబ సభ్యులను పద్మశాలి



కి చేయూత సభ్యులు పరామర్శించారు. సోమవారం పుండరీకం పదవరోజు పురస్కరించుకుని వారి కుటుంబ సభ్యులకు 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలికి చేయూత సభ్యులు డాక్టర్ మురహరి, డాక్టర్ సి.హెచ్ వెంకటయ్య, వంగరి శివకుమార్, డాక్టర్ చింతకింది వెంకటేష్, గజ్జల రమేష్, బేతి బాలరాజు, ఎన్నం సోమరాజు, ఎలగందుల దయాకర్, చింతకింది బాలరాజు, భోగ సంతోష్, సందే ఉప్పలయ్య తదితరులు ఉన్నారు.

## పెండింగ్ లో వున్న ఫీజు రియంబర్స్ మెంట్ , స్కాలర్ షిప్ విడుదల చేయాలి



నాంపల్లి, అక్టోబర్,14(ప్రజా జ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ మరియు స్కాలర్షిప్ లను వెంటనే విడుదల చేయాలని భారతీయ జనతా యువమోర్చ మండల అధ్యక్షుడు నాంపల్లి సతీష్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంవత్సరాల తరబడి ఫీజు రియంబర్స్మెంట్ మరియు స్కాలర్షిప్ విడుదల చేయని కారణంగా దాదాపు రూ.7500 కోట్లకు పైగా పెండింగ్ లో ఉన్నాయని నూతనంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం కావస్తున్న పెండింగ్ బకాయిలను చెల్లించకుండా నిర్లక్ష్యం చేస్తూ పేద విద్యార్థుల జీవితాల పట్ల శాపంగా మారారని మండిపడ్డారు. స్కాలర్షిప్స్, ఒకవైపు ఫీజు రియంబర్స్మెంట్ చెల్లిస్తే తప్ప మేము కళాశాలను నడపలేని స్థితిలో ఉన్నామని ప్రైవేట్ యజమాన్యాలు మొరపెట్టుకుంటున్నాయి.ఫీజ్ రియంబర్స్మెంట్ విడుదల చేయని యెడల బీజేవైఎం ఆధ్వర్యంలో విద్యార్థులని కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమాన్ని చెపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## మర్యాదపూర్వకంగా మాజీ ఎమ్మెల్యే, డిసిసిబి చైర్మన్ లను కలిసిన పంతం, జింకల

మాజీ ఎమ్మెల్యే బిక్షమయ్య గౌడ్ కలిసిన నాయకులు

ఆలేరు, అక్టోబర్ 14 (ప్రజాజ్యోతి): బి. ఆర్ ఎస్ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే





బూడిద బిక్షమయ్య గౌడు, డిసిసిబి మాజీ జిల్లా చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి నీ ఆ పార్టీ యువజన నాయకులు పంతం కృష్ణ, జింకల రామకృష్ణ లు మర్యాద పూర్వకంగా కలిశారు. దసరా పండుగ పురస్కరించుకొని ఇరువురి నాయకులను సోమవారం వారి నివాసాలలో కలుసుకొని దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ శాలువాలతో ఘనంగా సత్కరించారు.

## నాంపల్లి లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

నాంపల్లి,అక్టోబర్,14(ప్రజా జ్యోతి): నల్లగొండ జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం నాంపల్లి మండల కేంద్రంలోని స్థానిక మార్కెట్ యార్డులో సింగిల్ విండో చైర్మన్ గట్టుపల్లి నర్సిరెడ్డి ,స్థానిక తహసీల్దార్ గూగులోత్ దేవా సింగ్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ధాన్యం తెచ్చిన వెంటనే పేరు నమోదు చేయించుకోవాలి. రైతులు కల్లాలలో ధాన్యం ఆరబెట్టుకుని, తాలు పెళ్ళలు లేకుండా తేమ17% ఉండే విధంగా చూసుకొని సన్నరకం వరి ధాన్యం కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలన్నారు.రైతులు ధాన్యం తెచ్చేటప్పుడు భూమి పాసుబుక్, ఆధార్ కార్డు, బ్యాంక్ ఖాతా జిరాక్స్ ప్రతులు, మొబైల్ నెంబర్ ఉండాలన్నారు. రైతులు తమ ఫోన్ నెంబర్ ఆధార్ కార్డు నెంబర్ తో అనుసంధానం చేసుకోవాలన్నారు.మధ్య దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం కల్పించే కనీస మద్దతు ధర గ్రేడ్ ఏ రకము రూ. 2320/, సాధారణ రకము రూ. 2300/, పొందాలన్నారు.సన్నరకం ధాన్యం కు రూ.500బోనస్ కల్పిస్తామని చెప్పారు.రైతులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని తెలిపారు. త్వరలో దొడ్డు రకం ధాన్యం కొనుగోలు కేంద్రం మండలంలోని చిట్టెంపాడ్ సమీపంలో ప్రారంభిస్తామని తెలిపారు.అదేవిధంగా పలువురు మాట్లాడుతూ రైతులు ధాన్యం కొనుగోలు చేసిన తర్వాత ట్రక్కు సీటు ఇవ్వాలని, రైతులకు గతంలో కొన్ని ఇబ్బందులు ఏర్పడ్డాయని మళ్లీ అలాంటి ఇబ్బందులు, అవకతవకలు జరగకుండా చూడాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కత్తి రవీందర్



రెడ్డి,మాజీ ఎంపీపీ పూల వెంకటయ్య,కాంగ్రెస్ సీనియర్ నాయకులు పెద్దిరెడ్డి సంజీవరెడ్డి రాజు, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు పానగంటి వెంకటయ్య, వ్యవసాయ అధికారులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ రాగిఫణి అంజాచారి, పూల యాదగిరి, బెల్లి సత్యనారి, త్రివేణి సంగమం సొసైటీ అధ్యక్షులు ఈద శేఖర్, నాయకులు ఎదుల్ల రాములు, గాదేపాక నాగరాజు, హరీష్, మార్కెట్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన పేదలకు రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు అందజేయాలి

ఆలేరు, అక్టోబర్ 14 (ప్రజాజ్యోతి): ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే



అర్హులైన పేదలకు రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు అందజేస్తామని ఇచ్చిన వాగ్దాన్ని వెంటనే అమలు చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేశ్ అన్నారు. సోమవారం ఆలేరు పట్టణంలో గిస్వామి అధ్యక్షతన జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా రేషన్ కార్డులు లేక నిరుపేదలు అధిక ధరలకు సరుకులు కొనుగోలు చేస్తున్నారని, గత కొద్ది రోజులుగా రేషన్ కార్డులు ఇస్తామని ప్రభుత్వం ప్రకటనలు చేస్తున్న అది అమలులో తేవడం లేదని, ఇందిరమ్మ కమిటీల ద్వారా నిరుపేదలకు ఇండ్లు ఇస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటన చేయడానికి స్వాగతిస్తూ వెంటనే ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక కార్యక్రమాన్ని అమలు చేయాలని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు కాలేదని వాటిని వెంటనే అమలు చెయ్యాలని సిపిఐ పార్టీ డిమాండ్ చేస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో మండల పార్టీ నాయకులు చౌడబోయిన కనకయ్య, పార్టీ మండల కార్యదర్శి పోతూ ప్రవీణ్, చౌడబోయిన పరశు రాములు, పొన్నబోయిన రవి, బొడ్డు ఆంజనేయులు, తేదు ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

## భక్త మార్కండేయ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో బియ్యం అందజేత

బొమ్మ చంద్రమౌళి కుటుంబ సభ్యులకు బియ్యం అందజేస్తున్న సంఘం సభ్యులు

ఆలేరు, అక్టోబర్ 14 (ప్రజాజ్యోతి): ఇటీవల అనారోగ్యంతో ఆలేరు పట్టణం బీసీ కాలనీకి చెందిన బొమ్మ సిద్ధమ్మ అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులకు శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి సంఘం సభ్యులు 50 కేజీల బియ్యం అందజేశారు. సోమవారం బొమ్మ సిద్ధమ్మ కుమారుడు బొమ్మ చంద్రమౌళి కుటుంబ సభ్యులను పరామర్శించిన సంఘం సభ్యులు తమ సంతాపాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం అధ్యక్షుడు పాసికంటి ఉపేందర్, ఆంజనేయులు, వెంకటాచలం, మార్కండేయ స్వామి, వెంకటేష్, అశోక్, రాము తదితరులు ఉన్నారు.



## తాహసిల్దార్ ను మూడు రోజులు పోలీస్ కస్టడీ కి అనుమతించిన కోర్టు:

హుజూర్ నగర్ అక్టోబర్ 14 (ప్రజా జ్యోతి) గతంలో హుజూర్ నగర్ తహసిల్దార్ గా విధులు నిర్వర్తించిన జయశ్రీ ని మూడు రోజుల పాటు పోలీస్ కస్టడీకి అనుమతించినట్లు కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. సోమవారం స్థానిక పబ్లిక్ ప్రాసిక్యూటర్ షకీల్ అహ్మద్ అన్సారి తెలిపిన వివరాల ప్రకారం హుజూర్నగర్ మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామం లో ప్రభుత్వ భూములను అక్రమంగా ఇతరుల పేరుతో బదిలీ చేసి ఆ భూములపై వచ్చిన రైతుబంధు పైకాన్ని కాజేశారనే ఆరోపణలతో గత హుజూర్ నగర్ తహసిల్దార్ జయశ్రీ ను అరెస్టు చేయడం జరిగింది. తదుపరి విచారణ కొరకు పోలీస్ కస్టడీకి అనుమతించమని స్థానిక సీఐ చరమందరాజు కోర్టులో పిటిషన్ దాఖలు చేయగా హుజూర్ నగర్ జూనియర్ సివిల్ జడ్జి ఒకరోజు కస్టడీకి అనుమతించారు. తిరిగి సోమవారం స్థానిక సీఐ చరమందరాజు తహశీల్దార్ ను మూడు రోజుల కస్టడీకి కి ఇవ్వమని కోరుతూ హుజూర్ నగర్ న్యాయమూర్తి సెలవులో ఉన్నందున కోదాడ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయస్థానం జయశ్రీ ని మూడు రోజుల కస్టడీకి అనుమతిస్తూ ఆదేశాలు జారీ చేశారు. జయశ్రీ కి బెయిల్ మంజూరి చేయాలంటూ దాఖలైన బెయిల్ పిటిషన్ ను న్యాయమూర్తి కొట్టివేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

## ఇండ్ల పంపిణీకై ఎమ్మెల్యే కుంభంకు సీపీఎం నాయకుల వినతి

భూదాన్ పోచంపల్లి, అక్టోబర్ 14 (ప్రజాజ్యోతి): పట్టణంలో నిర్మాణం పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే పంపిణీ చేయాలని కోరుతూ ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. అలాగే తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి ఎమ్మార్వోకు వినతిపత్రం అందజేసిన సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు కోట రామచంద్రారెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బిఆరెస్ ప్రభుత్వం నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మాణం పూర్తి అయినవి ఇండ్ల పంపిణీ కోసం ప్రజల ద్వారా దరఖాస్తులను స్వీకరించారు. కానీ స్వీకరించిన దరఖాస్తులు పక్కన వేసి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను మాత్రం పంపిణీ చేయలేదని





అన్నారు. దరఖాస్తు చేసుకున్న వారిని విచారణ జరిపి ఇండ్లను దరఖాస్తులకు మాత్రమే పరిమితం చేశారని అన్నారు. ఇప్పటికే అనేకమంది పేద ప్రజలు ఇండ్లులేక అనేక ఇబ్బందులు పడుతూ నేలకు వేలు అద్దె ఇంటికి కట్టలేక ఇబ్బందులు పడుతూ జీవనం సాగిస్తున్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ చేయకుంటే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు మంచాల మధు సభ్యులు లక్ష్మయ్య దుబ్బాక జగన్ నాయకులు శివ నాగేశ్వర్ డబుల్ బెడ్ రూమ్ దరఖాస్తు మహిళలు పాల్గొన్నారు.

## గుడిమెట్ల నాగమణి సంవత్సరకానికి వికలాంగుల ఆశ్రమంలో అన్నదానం

అన్నదానం మహాదానం:గుడిమెట్ల సూరిరెడ్డి

కోదాడ టౌన్ అక్టోబర్ 14 (ప్రజా జ్యోతి) కోదాడ పట్టణానికి చెందిన గుడిమెట్ల సూరిరెడ్డి కుమార్తె గుడిమెట్ల నాగమణి సంవత్సరీకాన్ని పురస్కరించుకొని స్థానిక శనగల రాధాకృష్ణ ఆశ్రమంలో మానసిక వికలాంగులకు సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని



గుడిమెట్ల సూరిరెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా పాప సంవత్సరం క్రితం అనారోగ్యంతో మృతి చెంది ఇప్పటికి సంవత్సరం అయిన సందర్భంగా ఆమె సంవత్సరికం సందర్భంగా మానసిక వికలాంగుల ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం మా కుటుంబానికి ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు.మా పాప కూడా సేవా కార్యక్రమాలు అంటే ఎంతో ఆసక్తికరంగా పాల్గొనేదని అందువల్లనే ఆమె జ్ఞాపకార్థం సందర్భంగా మానసిక వికలాంగులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గుడిమెట్ల వెంకటరెడ్డి,గుడిమెట్ల సుజాత,పల్లపు నాగరాజు, మందలపు కిరణ్,మానసిక వికలాంగుల ఆశ్రమ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తండాల్లో పడకేసిన పారిశుధ్యం

ప్రత్యేక అధికారి పాలనలో గ్రామపంచాయతీ పరిస్థితి అస్తవ్యస్తం

సీజనల్ వ్యాధులతో ఇబ్బందులు పడుతున్న గ్రామ ప్రజలు

పనిచేయకుండా కాలయాపన చేస్తున్న సిబ్బంది, పట్టించుకోని కార్యదర్శి

పనులు మానుకుని ఒకరిపై ఒకరు ఫిర్యాదులు చేసుకోవడానికి మండల కేంద్రం చుట్టూ తిరుగుతున్న గ్రామపంచాయతీ సిబ్బంది

మఠంపల్లి అక్టోబర్ 14 ప్రజా జ్యోతి మండలంలోని రామచంద్రాపురం గ్రామంలో గ్రామ పంచాయతీ సిబ్బంది వల్ల తండా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.గ్రామంలో సీజనల్ వ్యాధుల వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా ఇప్పటివరకు డ్రైనేజ్ తీయడం కానీ బ్లీచింగ్ పౌడర్ చల్లడం కానీ చేయని సిబ్బంది.ప్రత్యేక అధికారి పాలనలో గ్రామపంచాయతీ పరిస్థితి అస్తవ్యస్తంగా మారినా పై అధికారులు ఎందుకు స్పందించడం లేదు అని నిలదీస్తున్న గ్రామ ప్రజలు.ఒకళ్ళ మీద ఒకళ్ళు పోటీలు పడి చాడీలు చెప్పుకొని పూర్తిగా గ్రామపంచాయతీ లోని పనులను చేయకుండా తప్పించుకుంటున్న సిబ్బంది డ్యూటీకి ఎప్పుడు వస్తారో ఎప్పుడు వెళ్తారో వాళ్ళకే తెలియని పరిస్థితి అన్నీ తెలిసిన పట్టించుకోని గ్రామపంచాయతీ కార్యదర్శి గ్రామంలో ఏమైనా కరెంటు సమస్య వస్తే కరెంటు పనిచేసే సిబ్బంది ఎవరో తెలియని పరిస్థితి జీతం మాత్రం నెలనెలా కావాలి పనులు మాత్రం ఈ రోజు అడిగితే 10 రోజుల తర్వాత చేసే పరిస్థితి గ్రామపంచాయతీ లోని సమస్యలను గ్రామంలోని ప్రజలు చెబితే గాని తెలుసుకోలేని పరిస్థితిలో ఉన్న గ్రామపంచాయతీ సిబ్బంది మరియు కార్యదర్శి ఎవరిని అడిగినా నాకు తెలియదు వాళ్లకు చెప్పు వీళ్లకు తెలియదు వీళ్ళకి చెప్పు అంటూ ఒకళ్ళ మీద ఒకళ్ళు చెప్పుకుంటూ కాలం వెళ్లదీస్తున్నారు తప్ప పనులు మాత్రం చేయడం లేదు.పనులు మానుకొని ఒకరిపై ఒకరు ఫిర్యాదులు చేసుకోవడానికి మండల కేంద్రం చుట్టూ తిరుగుతూ పనులకు స్వస్తి చెప్తున్న రామచంద్రపురం గ్రామ పంచాయతీ సిబ్బంది. ఏ గ్రామ పంచాయతీలో లేని సమస్యలు ఒక్క రామచంద్రపురం గ్రామంలోనే ఎందుకు? వీళ్ల వల్ల తండా ప్రజలు ఎందుకు ఇబ్బంది పడుతున్నారో అధికారులకే తెలియాలి.వీళ్ళ పనితనం వల్ల గ్రామంలో పారిశుద్ధ్య పనులు చేయాలన్న ఎవరికి చెప్పాలో ఎవరితో చేయించాలో తెలియని పరిస్థితిలో



గ్రామ ప్రజలు అన్నీ తెలిసిన అధికారులు ఎందుకు




మౌనంగా ఉన్నారో తెలియడం లేదంటూ వాళ్ళు చేయకపోతే వాళ్ళందర్నీ ఆపేసి వేరే వాళ్ళని తీసుకోవాలి,వాళ్ల వల్ల గ్రామంలో పారిశుద్ధ్య ఏ పనులైనా సరే ఆగకుండా చర్యలు తీసుకోవాలి.లేని ఎడల వాళ్లను తీసివేసి వేరే వారిని తీసుకోవాలని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇకనైనా పై అధికారులు వెంటనే స్పందించి పనిచేయని వాళ్ళని వెంటనే పనుల నుంచి తొలగించి వేరే వాళ్ళని తీసుకోవాలని రామచంద్రపురం గ్రామస్తులు కోరుతున్నారు.



## ఈ నెల16న మంద కృష్ణ మాదిగ నిజామాబాద్‌కు రాక



**బోధన్ రూరల్,ప్రజా జ్యోతి,అక్టోబర్ 14 :-** ఎమ్మార్పీఎస్ వర్గీకరణ విజయ సారథి మందకృష్ణ మాదిగ ఈనెల16 న నిజామాబాద్ కు రానున్నట్లు ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి లసిం గారి భూమయ్య మాదిగ ఒక ప్రకటనలో తెలిపారు.ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల రాష్ట్ర స్థాయి కార్యవర్గ సమావేశం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని శ్రావ్య గార్డెన్ నందు ఏర్పాటు చేయనైనదని తెలిపారు.రాష్ట్రసదస్సును విజయవంతం చేయుటకు మాదిగ, మాదిగ ఉపకులాల్లోని విద్యార్థినీ, విద్యార్థులు, నిరుద్యోగులు,యువత, గ్రామ స్థాయి,మండల స్థాయి ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు,నాయకులుఅధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి బండారి పోశెట్టి మాదిగ, ఎమ్మార్పీ సీనియర్ నాయకులు గంధమాల చంద్రయ్య మాదిగ,బోధన్ పట్టణ కార్యదర్శి రవి మాదిగ, ఉపాధ్యక్షులు కుమార్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా అమ్మవారి శోభాయాత్ర



**బోధన్ రూరల్,ప్రజా జ్యోతి,అక్టోబర్ 14 :-** దుర్గామాత శవన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా తొమ్మిది రోజుల పాటు భక్తులతో విశేష పూజలందుకున్న దేవి మాత నిమజ్జన శోభాయాత్ర అంగరంగ వైభవంగా కొనసాగింది. తొమ్మిది రోజుల పాటు పూజలు అందుకున్న అమ్మవారికి బోధన్ సార్వజ నిక్ ఉత్సవ కమిటీ సభ్యులతో పాటు సబ్ కలెక్టర్ వికాస్ మహతో తో శోభాయాత్ర కార్యక్రమం ప్రారంభించారు.ఆదివారం సబ్ కలెక్టర్ వికాస్ మహతో సతీ సమేతంగా పూజలో పాల్గొన్నారు.పూజల అనంతరం భవానిమాత దీక్షా దారులు,భక్తుల భజనలతో కోలాటాల నడుమ అత్యంత వైభవంగా శోభాయాత్ర కొనసాగింది. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ విఠల్,ఆర్ఐ వరుణ్,ఆలయ కమిటీ చైర్మన్ హరికాంత్ చారి,మార్కెట్ కమిటీ చైర్మన్ అంకూ సంధ్య దామోదర్,గ్రామ కమిటీ చైర్మన్ గంగాధర్ రావ్ పట్వారీ,కౌన్సిలర్లు తూము శరత్ రెడ్డి,పిట్ల సత్యనారాయణ,శ్రీకాంత్ గౌడ్,నాయకులు రుద్ర సత్యనారాయణ, బీర్కూర్ శంకర్, పూజారి లింగం,సాయిలు,భక్తులు,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆర్టీసీ ఎండిని కలిసిన మంచాల జ్ఞానేందర్



ప్రజా జ్యోతి నిజామాబాద్ సిటీ : నిజామాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన ప్రముఖ సంఘ సేవ కర్త మంచాల ట్రస్ట్ చైర్మన్ మంచాల జ్ఞానేందర్ ఆర్టిసి ఎండి సజ్జనార్ ను కలిసారు. హైదరాబాద్ సనత్ నగర్ లో జరిగిన ఓ కార్యక్రమంలో ఆర్టిసి ఎండి సజ్జనార్ ను మర్యాద పూర్వకంగా కలిసి మంచాల ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలకు ఆయనకు వివరించారు. మంచాల జ్ఞానేందర్ ను సజ్జనర్ అభినందించారు. రాబోయే రోజుల్లో పేదలకు మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు.

## నేడు డిఎస్సీ 2024 లో ఎంపికైన టీచర్ అభ్యర్థులు కౌన్సిలింగ్ కు హజరు కావాలి....



**ప్రజాజ్యోతి నిజామాబాద్ బ్యూరో** డిఎస్సీ 2024 ఉపాధ్యాయ నియమాకంలో అర్హత సాధించి అపాయింట్ మెంట్ లు పోందిన అభ్యర్థులకు మంగళవారం కౌన్సిలింగ్ కు హజరు కావాలని జిల్లా విద్యాశాఖాధికారి దుర్గా ప్రసాద్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని కొత్త కలెక్టరేట్ ప్రాంగణంలోని రూమ్ నంబర్ 103 నందుకు ఎస్ జిటి సత్ససమాన క్యాడర్ లోని అన్ని మీడియంలలోని ఉపాధ్యాయులకు, పండిత్ లకు, పిఇటిలకు కౌన్సిలింగ్ ఉంటుందని తెలిపారు. స్కూల్ అసిస్టెంట్ క్యాడర్ ఉపాధ్యాయులకు రూమ్ నంబర్ 117 లో కౌన్సిలింగ్ ఉంటుందని పెర్కోన్నారు. ఉదయం 9 గంటల వరకు కౌన్సిలింగ్ హల్ కు హజరు కావాలని కొరారు. కౌన్సిలింగ్ కు అభ్యర్థులకు మాత్రమే అనుమతి ఉంటుందని , సినియార్టి జాబితాను జిల్లా విద్యాశాఖాధికారి వేబ్ సైట్ లో అందుబాటులో ఉంచారు.

# సోషల్ మీడియా ద్వారా బిఆర్ఎస్ పచ్చి అబద్ధాలు..

* సోషల్ మీడియాను సెన్స్ లేని మీడియగా తయారు చేస్తున్న బీ అర్ ఎస్ నాయకులు
* నిజామాబాద్ ను స్మార్ట్ సిటీ దిశగా కృషి చేస్తాం
* రాష్ట్ర పి సి సి అద్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్



ప్రజాజ్యోతి నిజామాబాద్ బ్యూరో : సోషల్ మీడియా ద్వారా హరీష్ రావు, కేటీఆర్ పచ్చి అబద్ధాలు మాట్లాడుతున్నారని, సోషల్ మీడియాను సెన్స్ లేని మీడియగా బీ అర్ ఎస్ నాయకులు తయారు చేస్తున్నారని రాష్ట్ర పి సి సి అద్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. సోమవారం నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం పై తప్పుడు ప్రచారం చేస్తూ దుబాయ్ నుంచి సోషల్ మీడియాను రన్ చేస్తున్నారని, ప్రజలకు అసలు విషయం దాచి వక్రీకరించి అబద్ధాలు ప్రచారం చేస్తున్నారన్నారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం కంటే కూడా ఎక్కువ రుణమాఫీ చేశామని గుర్తు చేశారు.

**రైతు రుణ మాఫీ కి మీరు ఇచ్చిన నిధులు ఎంత ? మేము ఇచ్చిన నిధులు ఎంతని**

హరీష్ రావు, కేటీఆర్ తెలుసుకోవాలని, అబద్ధాలు ప్రచారం చే యడం మంచిది కాదని తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని అన్నారు. తప్పుడు ప్రచారం తాత్కాలిక ఆనందం ఇచ్చినా దీర్ఘకాలికంగా బి అర్ ఎస్ కు నష్టం జరుగుతదని జోస్యం చెప్పారు. ఒక పద్ధతి పాడు లేకుండా పోస్ట్ లు పెడుతూ అసత్య ప్రచారం చేయడం సరికాదని, ప్రజలు నిజా నిజాలు తెలుసుకోవాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం అని, ప్రజల కోసమే సంక్షేమ పథకాలు తీసుకువచ్చామన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 9 నెలల్లో ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నమని అన్నారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో లేని హామీలను కూడా అమలు చేస్తున్నామన్నారు. నీళ్ళు,నిధులు, నియామకాల కోసం యూపీయే ప్రభుత్వం తెలంగాణ ఇచ్చిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే 50 వేల వరకు ఉద్యోగాలు కల్పించామని, కేసీఆర్ ప్రభుత్వం 10 ఏళ్లలో 30 వేల ఉద్యోగాలు కూడా ఇవ్వలేదని ఎద్దేవా చేశారు.

రుణ మాఫీ విషయంలో ప్రజలను అయోమయానికి గురిచేస్తున్నారన్నారు. పదేళ్లలో బి అర్ ఎస్ ఇచ్చిన రుణమాఫీ ఎంత, కాంగ్రెస్ 9 నెలల్లో ఇచ్చిన రుణ మాఫీ ఎంత అర్థం చేసుకోవాలని అసలు విషయం తెలుసుకోకుండా నిందలు చేస్తున్నారన్నారు. ఆర్థికంగా రాష్ట్రాన్ని విచ్ఛిన్నం చేసి ఇచ్చారన్నారు. జిల్లా పారిశ్రామిక అభివృద్ధి పై త్వరలో సిఎం తో చర్చిస్తామని, ప్రాణహిత 20, 21 ప్యాకేజీ పనులు వేగవంతం చేస్తామన్నారు. జిల్లాకు మరో మెడికల్ కళాశాల ఆవశ్యకత ఉందని, జిల్లాలో మంచి స్టేడియం నిర్మాణానికి ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. బిజెపి, బి అర్ ఎస్ లు ప్రజలను మభ్యపెడుతున్నారు. అర్ ఓ బి విషయం లో కేంద్రం నిర్లక్షం గా వ్యవహరిస్తుందని అన్నారు. నిజామాబాద్ స్మార్ట్ సిటీ రావల్సిన అవసరం ఉందని అందుకు ఎంపీ అరవింద్ ఆ దిశగా కృషి చేయాలన్నారు.వీలైనంత త్వరలో మంత్రివర్గ విస్తరణ ఉంటుందని అన్నారు. జిల్లా సీనియర్ నాయకులతో కలిసి జిల్లా అభివృద్ధి కోసం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మోహన్ రెడ్డి, రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తహెర్ బిన్ హందాన్, పీసీసీ ప్రధాన కార్యదర్శి గడుగు గంగాధర్,నగర కాంగ్రెస్ అధ్యక్షులు, నుడా చైర్మన్ కేశ వేణు, ఆర్మూర్ ఇన్చార్జి వినయ్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి,మాజీ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, సిరిసిల్ల గ్రంథాలయ చైర్మన్ సత్యనారాయణ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రత్నాకర్, జిల్లా ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు వేణు రాజ్, ప్రచార కమిటీ మెంబర్ జావేద్ అక్రమ్,పీసీసీ మాజీ కార్యదర్శి రం భూపాల్, సేవాదళ్ సంతోష్,ఓబీసీ నరేందర్ గౌడ్,బొబ్బిలి రామకృష్ణ, కార్పొరేటర్ రోహిత్,అడ్వకేట్ రామకృష్ణ,అబ్దుల్ ఏజాజ్ తదిత రులు పాల్గొన్నారు.

## గౌడ కులస్తుల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక కృషి



* అభివృద్ధికి పార్టీలు అడ్డు కావొద్దు

ప్రజాజ్యోతి నిజామాబాద్ బ్యూరో: తెలంగాణ రాష్ట్రంలో గౌడ కులస్తుల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని పిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. సోమవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఎల్లమ్మ గుట్ట ప్రాంతంలో నూతనంగా నిర్మించిన రేణుక పట్టణ గౌడ సంఘ భవనంను మహేష్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గౌడ సంఘ అభివృద్ధి కోసం తన వంతు ప్రత్యేక కృషి చేస్తానని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క తో చర్చించి నిజామాబాద్ లో గౌడ సంఘం అభివృద్ధి కోసం భవనాల నిర్మాణం కోసం ప్రత్యేక నిధులువెచ్చించి మంజూరు చేయిస్తామని అన్నారు. ఇప్పటికే కొన్ని నిధులు మంజూరు అయ్యాయని మరికొంత అభివృద్ధి కోసం ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి నిధులు కేటాయించడానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా ప్రాంతాల అభివృద్ధికి రాజకీయ పార్టీలు అడ్డుగా మారొద్దని పార్టీల కతీతంగా అన్ని ప్రాంతాల అభివృద్ధి కోసం రాజకీయ పార్టీ నాయకులుముందుకు రావాలని పిలుపునిచ్చారు. గౌడ సంఘం అధ్యక్షులు ఏముల సత్యనారాయణ గౌడ్, డిసిసి అధ్యక్షుడు మోహన్ రెడ్డి, నూతన నూడ చైర్మన్ కేశవేణు, మాజీ పిసిసి కార్యదర్శి నరాల రత్నాకర్, గౌడ సంఘం కార్యవర్గం, పట్టణ గౌడ సంఘం కార్యవర్గం. సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి అర్జీలను పరిశీలించి సత్వర చర్యలు తీసుకోవాలి





- కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**కామారెడ్డి బ్యూరో అక్టోబర్ 15 (ప్రజాజ్యోతి)** ప్రజావాణి లో వచ్చిన అర్జీలను పరిశీలించి సత్వర చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని వివిధ సమస్యల పై దరఖాస్తు దారుల అర్జీలను సమర్పించారు. ఆయా దరఖాస్తులను పరిశీలించి తగు చర్య నిమిత్తం సంబంధిత అధికారులను అందజేశారు. ప్రజా వాణి అనంతరం ఇందిరమ్మ కమిటీలు, ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తులు, ప్రజావాణి పెండింగ్, ధాన్యం సేకరణ అంశాలపై అధికారులకు కలెక్టర్ సమీక్షించి పలు సూచనలు చేశారు. ఇందిరమ్మ కమిటీలను వెంటనే ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేయడం జరిగిందని తెలుపుతూ , గ్రామ స్థాయిలో, మున్సిపల్ వార్డ్ స్థాయిల్లో కమిటీలను ఏర్పాటు చేయాలని అన్నారు. అట్టి కమిటీల వివరాలు తెలుపుతూ సంతకం చేసిన జాబితాలు సమర్పించాలని అన్నారు. ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తుల మేరకు సర్వే టీమ్ లు ప్రభుత్వ నిబంధనల మేరకు సర్వే త్వరితగతిన చేయాలని అన్నారు. క్షేత్ర స్థాయి లో సంబంధిత అధికారులు పరిశీలన చేయాలని తెలిపారు. ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి సత్వర చర్యలు చేపట్టాలని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా గత వారం వరకు 18182 అర్జీలను రాగా వాటిని పరిశీలించి సంబంధిత అధికారులు 17,455 అర్జీలను పరిశీలించి చర్యలు తీసుకోవడం జరిగిందని, మిగతా 727 అర్జీలలో 533 పెండింగులో ఉన్నాయని, 194 దరఖాస్తులు ఇతర శాఖలకు చెందినవి కాగా వాటిని ఆయా శాఖలకు బదిలీ చేశారని తెలిపారు. ఈ రోజున 49 అర్జీలు రావడం జరిగాయని తెలిపారు. పెండింగ్ లో ఉన్న అర్జీలను పరిశీలించి వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ధాన్యం సేకరణకు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఆయా కేంద్రాలలో కనీస సౌకర్యాలు కల్పించాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను సంబంధిత మండల, జిల్లా స్థాయి అధికారులు పరిశీలించాలని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి.శ్రీనివాస్ రెడ్డి, జడ్పీ సి.ఈ. ఒ. చందర్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాది మృతికి నిజామాబాద్ బార్ అసోసియేషన్ సంతాపం

ప్రజాజ్యోతి నిజామాబాద్ బ్యూరో: బోధన్ బార్ అసోసియేషన్ సీనియర్ న్యాయవాది, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ మాజీ సభ్యుడు గాదే సత్యనారాయణ మూర్తి మృతి చాలా బాధాకరమని నిజామాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లెపూల జగన్ మోహన్ గౌడ్ అన్నారు. న్యాయవాది గా ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో ప్రాక్టీస్ చేస్తు న్యాయసేవలు అందించారని కొనియాడారు. మూర్తి మృతికి సంతాప సూచకంగా బార్ సమావేశపు హల్ లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆదిలాబాద్, మెదక్,నిజామాబాద్ ఉమ్మడి జిల్లాలలో రాష్ట్రీయ స్వయం సేవక్ సర్ సంఘ్ చాలక్ గా హిందు సమాజ శ్రేయస్సుకు అవిరల కృషి చేశారని తెలిపారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ సభ్యునిగా న్యాయవాద సమాజానికి అండదండలు అందించారని అన్నారు.1964 లో న్యాయవాది గా బార్ కౌన్సిల్ లో పేరు నమోదు చేసుకుని సుదీర్ఘ న్యాయప్రస్థానం చేసిన మూర్తి కీర్తి అజరామరమని




గౌడ్ పేర్కొన్నారు.మూర్తి మృతికి సంతాపం వ్యక్తం చేస్తు తీర్మానం ఆమోదించినట్లు ,సోమవారం కోర్టులలో విధుల కు దూరంగా ఉన్నట్లు తెలియ జేశారు. సమావేశంలో తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు మంథని రాజేందర్ రెడ్డి, బార్ ఉపాధ్యక్షుడు రాజు,ప్రధాన కార్యదర్శి వసంత్ రావు, కార్యదర్శి సురేష్ దొన్పల్,కోశాధికారి దీపక్, సీనియర్ న్యాయ వాదులు సంగమేశ్వర్ రావు,కృపాకర్ రెడ్డి,ఆకుల రమేశ్,మానిక్ రాజు,మధుసూదన్ రావు అముదాల సుదర్శన్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాజేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాచాపూర్ సొసైటీ పర్సన్ ఇన్చార్జిగా కిష్టా గౌడ్ బాధ్యతలు



**బిక్కనూర్ అక్టోబర్ 14 (ప్రజా జ్యోతి)** బిక్కనూర్ మండలం కాచాపూర్ గ్రామ సొసైటీ పర్సన్ ఇన్చార్జిగా లింగాల కృష్ణ గౌడ్ సోమవారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులకు అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందిస్తానని చెప్పారు. సొసైటీ ద్వారా రైతులకు కావలసిన ఎరువులు, విత్తనాలు, సకాలంలో అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపీపీ గాల్ రెడ్డి, బైండ్ల దశరథం, నర్సింగరావు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతులకు మెరుగైన సేవలు అందించాలి



**బిక్కనూర్ అక్టోబర్ 14 (ప్రజా జ్యోతి)** బిక్కనూరు మండలంలోని బస్వాపూర్ గ్రామ సొసైటీ ద్వారా రైతులకు మెరుగైన సేవలు అందించాలని కామారెడ్డి జిల్లా గ్రంథాల సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి చెప్పారు. మండలంలోని బస్వాపూర్ గ్రామ సొసైటీ పర్సనల్ ఇన్చార్జిగా మల్లారెడ్డి పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి ఇంద్రకరణ్ రెడ్డి, సొసైటీ సీఈవో మహేశ్వరి, నాయకులు రైతులు పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందజేత



**బిక్కనూర్ అక్టోబర్ 14 (ప్రజా జ్యోతి)** బిక్కనూరు మండలం ఇస్సన్న పల్లిగ్రామానికి చెందిన సిద్దయ్య అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన అంత్యక్రియల కోసం 10.000రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఆయన వెంట గ్రామ నాయకులు యాదగిరి, శ్రీనివాస్ రెడ్డి , తిరుమల స్వామి, యాద గౌడ్, తదితరులు ఉన్నారు.

## సీసీ టీవీ కెమెరా శిక్షణ అభ్యర్థులకు సర్టిఫికేట్ పంపిణీ

ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి: నిజామాబాద్ జిల్లాలోని డిచ్ పల్లి మండల కేంద్రంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ నిర్వహించిన సీసీ టీవీ కెమెరా ఇన్స్టలేషన్ స్మోక్ డిటాక్టర్ అలారం సీసీ కెమెరా సర్వీస్ శిక్షణ లో ఎంపికైన సర్టిఫికేట్ ను స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సెంటర్ డైరెక్టర్ శ్రీ సుంకం శ్రీనివాస్ చేతుల మీదుగా సీసీ టీవీ కెమెరా శిక్షణ అభ్యర్థులకు సర్టిఫికేట్ , టూల్స్ కిట్స్, అందజేశారు ఈ సందర్భంగా సుంకం శ్రీనివాస్ మాట్లాడుతూ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రూరల్ సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ ద్వారా గ్రామీణ ప్రాంతాలలో ఉపాధి అవకాశాలు పెంపొందించి వారికి స్వయం ఉపాధికి ప్రోత్సాహం అందిస్తున్న ఈ కార్యక్రమం లో కోర్సులు శ్రద్ధగా నేర్చుకొని యువత స్వయం ఉపాధి అవకాశాలు మెరుగుపరుచుకోవలని పేర్కొన్నారు, బ్యాంక్ ద్వారా స్వయం ఉపాధికి లోన్స్ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఎంపికైన అభ్యర్థులకు సర్టిఫికేట్, టూల్స్ కిట్స్ ను డైరెక్టర్ సుంకం శ్రీనివాస్ చేతులమీద గా అందుకున్న కట్టా నరేశ్ కుమార్ నాయక్ మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో సీసీ టీవీ కెమెరా శిక్షణ అభ్యర్థులకు గ్రామీణ ఉపాధి శిక్షణ సంస్థ ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించిన స్టేట్ బ్యాంక్ ఆఫ్




ఇండియా సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ కు ధన్యవాదాలు తెలిపారు ఈకార్యక్రమంలో కోర్స్ ట్రైనర్ రఘు దీప్, సెంటర్ ఇంఛార్జి రామకృష్ణ, ఫ్యాకల్టీ, రంజిత్, నవీన్ ,భాగ్య లక్ష్మి, ఆఫీసు సిబ్బంది లక్ష్మణ్, రాజు,అభ్యర్థులు, సునీల్,ప్రశాంత్, భాస్కర్ , సంపత్, అశోక్, ధనియాల్, మహేష్,సాయిలు, రమేష్, శంకర్, సుశాంత్,సమీర్ ,నమిత్,భూమేశ్ ,నర్సింలు, సాయి రాజ్,సమీర్ ,తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు

* ధాన్యం కొనుగోలు కేంద్రాలలో సద్వినియోగం చేసుకోవాలి
* రైతును రాజును చేసిన కెసిఆర్
* రైతు హితమే ధ్యేయంగా పనిచేయాలి
* దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి



**రాయపోల్ అక్టోబర్ 14 ప్రజా జ్యోతి** రైతు రుణమాఫీ పూర్తి కాలేదు రైతు భరోసా జాడ లేదు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలు ఇప్పటివరకు నెరవేర్చలేదు మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్ రైతును రాజును చేసిన ఘనత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కుతుందని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు రైతే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేయాలని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు.సోమవారం రాయపోల్ మండల కేంద్రంలో ఐకేపీ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రంను దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ,రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరువుతో విలవిలలాడిన దుబ్బాక నియోజకవర్గంలో గోదావరి జలాలు పారించి సస్య శ్యామలం చేసిన ఘనత కెసిఆర్ కే దక్కుతుది.ఎక్కడో ఉన్న గోదావరి జలాలను కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్ ద్వారా నీళ్లు నిలువ చేసుకోవడం జరిగిందన్నారు.రైతుకు 24 గంటల కరెంటు, రైతు బందు, రైతు బీమా అందించి ఆదుకోవడం జరిగిందన్నారు.కరువు కాటకాలకు నిలయమైన దుబ్బాక నియోజకవర్గం నేడు పంటలకు నిలయంగా మారిందన్నారు.ఉమ్మడి జిల్లాలోనే వరి ధాన్యం ఉత్పత్తిలో దుబ్బాక నియోజకవర్గం ముందు వరుసలో నిలుస్తుంది.రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చి సద్వినియోగం చేసుకోవాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు, ఎన్నో హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిందని రుణమాఫీ పూర్తి చేయలేదని, రైతు భరోసా ఇవ్వలేదని, కల్యాణ లక్ష్మిలో తులం బంగారం ఇవ్వలేదని, ఆసరా పించిన రూ 4 వేలకు పెంచలేదన్నారు. వారు ఇచన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డిపిఎం రాజయ్య, సెర్పుడిఆర్డిఏ ఏపీడి మధుసూదన్, తహసిల్దార్ దివ్య, ఎంపీడీవో బాలయ్య, ఏపీఎం కిషన్, ఏవో నరేష్,ఎంపీవో శ్రీనివాస్,ఆర్ఐ భాను ప్రకాష్, సిసిలు కిష్టయ్య,రాజేశ్వర్ రావు, పంచాయితీ కార్యదర్శి శివ కుమార్, ఏఈవో రజిత, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు వెంకటేశ్వర శర్మ, కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షులు గొల్లపల్లి కనకయ్య, మండల అధ్యక్షులు తప్పేట సుధాకర్, మాజీ జడ్పీటీసీ లింగాయిపల్లి యాదగిరి, బీఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగం నాయకులు అనుమాండ్ల రాజిరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు కల్లూరి శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ రాజు గౌడ్, రంగారెడ్డి, ఇప్ప దయాకర్, బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు వెంకట్ గౌడ్, కర్నాల సత్యనారాయణ, జగపతి రెడ్డి, బాల్ నర్స్, మధు, కాంగ్రెస్ నాయకులు మల్లేశం, దుర్గ ప్రసాద్, గ్రామ సంఘం అధ్యక్షురాలు రజిత, సభ్యులు లక్ష్మి, లావణ్య సిఏ నరసింహులు తదితరులు పాల్గొన్నారు..

## కథల పోటీల్లో జక్కాపూర్ విద్యార్థిని ప్రతిభ



**చిన్నకోడూర్, అక్టోబర్ 14 (ప్రజా జ్యోతి):** చిన్నకోడూర్ (నారాయణరావుపేట): మండల పరిధి జక్కాపూర్ ఉన్నత పాఠశాలకు చెందిన తరగతి విద్యార్థిని కారంకంటి ప్రహర్ణి రాసిన సాహసం కథ ప్రోత్సాహక బహుమతికి ఎంపికైందని పాఠ శాల ప్రధానోపాధ్యాయులు సయ్యద్ షౌకత్ అలీ సోమవారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ కథల పోటీలకు ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి 232 కథలు రాగా అందులో 28 మంది విద్యార్థులు రాసిన కథలను ఉత్తమ కథలుగా ఎంపిక చేసినట్లు .మాచి రాజు బాల సాహిత్య పీఠం నిర్వాహకులు మాచిరాజు కామేశ్వరరావు తెలిపార న్నారు. విజేతలైన విద్యార్థులకు నవంబర్ 3న హైదరాబాద్లోని రవీంద్ర భారతిలో సన్మానంతో పాటు నగదు బహుమతి, జ్ఞాపిక, ప్రశంసా పత్రంతో పాటు బాల సాహిత్యానికి చెందినపుస్తకాలు అందజేస్తార న్నారు.సందర్భంగా ప్రహర్ణిని ప్రోత్సహించిన ఉపాధ్యాయురాలు కర్ణన నుఉపాధ్యాయులు, గ్రామస్థులు, బాల సాహిత్య రచయితలు అభినందించారు.


## పరామర్శ



**సిద్దిపేట ప్రజాజ్యోతి:** ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు బూరుగుపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సడిమేల బాలయ్య విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ బూరుగుపల్లి గ్రామంలోని సోమవారం వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు.ఈ కార్యక్రమంలో అర్బన్ మండల అధ్యక్షులు బిక్షపతి, బోదాసు యాదగిరి, సందీప్, పల్లపు రాజు, దున్నపోతుల స్వామి, పల్లపు వినోద్, యాద గౌడ్, బందేల కనకయ్య, ఈ కార్యక్రమంలో సిద్దిపేట మైనార్టీ టౌన్ ప్రెసిడెంట్ ఎండి సలీం, చెంది శ్రీనివాస్ ముదిరాజ్, అజ్మత్, చోటా అజ్మత్, తదితరులు పాల్గొన్నారు

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

* ఏఎంసి చైర్మన్ నరేందర్ రెడ్డి



**జగదేవపూర్, అక్టోబర్14(ప్రజాజ్యోతి)** కొనుగొలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం జగదేవపూర్ మండలం చాట్లపల్లి గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి పని చేస్తుందని చెప్పారు. దళారుల వ్యవస్థ లేకుండా రైతులకు స్వయంగా న్యాయం చేయాలని ఉద్దేశంతోటే గ్రామీణ ప్రాంతాల్లో దాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలని చెప్పారు. కార్యక్రమంలో ఏవో వసంతరావు, ఏపీఎం కిరణ్ కుమార్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, నాయకులు మచ్చేందర్ రెడ్డి, రాజు, నర్సింలు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



**సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి :**అపూర్వ విద్యార్థుల సమ్మేళనానికి సిద్దిపేట శుభోదయం విద్యాలయం వేదికైంది.ఆ పాఠశాలలో 2000-2001 చదువుకున్న పదో తరగతి విద్యార్థుల అపూర్వ సమ్మేళనం సోమవారం కన్నుల పండుగగా జరిగింది.23 సంవత్సరాల క్రితం చదువులమ్మ ఒడిలో అక్షరాలు దిద్దిన విద్యార్థులు ఏకం కావడంతో ఉబ్బితబ్బియ్యారు. ఒకరికొకరు ఆప్యాయంగా పలకరించుకొని కుశల ప్రశ్నలు వేసుకున్నారు. చదువుకున్న నాటి రోజులను నెమరు వేసుకొని ఈ సందర్భంగా చదువుల్లో ఉత్తమంగా రాణిస్తున్న పేద విద్యార్థులకు బాసటగా నిలవాలని ప్రతిన పూనారు. తమ జీవితాల్లో వెలుగులు నింపిన ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించి తన్మయత్వం పొందారు. ఉపాధ్యాయులు ఎజాస్ అహ్మద్ దేశపతి శ్రీనివాస్ శర్మ బాపురెడ్డి చరణ్ దుర్గయ్య విదుమౌళి పద్మయ్య విద్యార్థిని విద్యార్థులు శివ రంజిత్ పెద్దిఎల్లోహర్ చందు మధు ప్రసన్న వినయ్ అర్చన చందన స్వాతి కల్పన భాగ్యలక్ష్మి లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పాము కాటుకీ పాడి గేదె మృతి

**కోహెడ అక్టోబర్. 14 (ప్రజా జ్యోతి)** పాము కాటుతో.. పాడి గేదె మృతి చెందిన ఘటన కోహెడ మండలంలో సోమవారం చోటుచేసుకుంది. బస్వాపూర్ గ్రామానికి చెందిన రైతు కొమ్మడమైన రమేష్ కథనం మేరకు, రోజూలాగే.. తన పాడి గేదేను వ్యవసాయ పొలం వద్ద మేత కోసమై, కట్టేసి వెళ్ళాడు. తిరిగి వచ్చేసరికి, గేదే పడిపోయి ఉండడంతో.. సంబంధిత పశువులా వైద్యాధికారి సంప్రదించగా.. గేదె పై పాము కాటును గుర్తించారు. ఆకస్మాత్తుగా పాడి గేదె మృతి చెందడంతో.. 70 వేల రూపాయల నష్టం జరిగిందని బాధిత రైతు కుటుంబ సభ్యులు కన్నీరవుతున్నారు, తమను ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు.


# ప్రభుత్వ ఉద్యోగంలో విరబూసిన విద్యా కుసుమం టి.శివాని



* పీచే రాగడి గ్రామం నిరుపేద కుటుంబం టి శివాని
* జెడ్పిహెచ్ఎస్ పాఠశాల చదువుతున్న సమయంలో పాఠాలు బోధించే సమయం లో తరచుగా చెప్పే మట్లా కుచ్ పానా హై తో కుచ్ కోన హై

**జహీరాబాద్, అక్టోబర్ 14( ప్రజా జ్యోతి న్యూస్ )** నియోజకవర్గ కోహిర్ మండలం అల్లంకు పేరుగాంచిన పీచే రాగడి గ్రామం నిరుపేద కుటుంబంలో టి.రాజ్యలక్ష్మి లక్ష్మయ్య దంపతులకు ముగ్గురు ఆడ పిల్లలు. రెండవ కుమార్తె అయిన టి.శివాని చిన్నప్పటి నుండి చదువులో చురుకుగా ఉండేది ప్రాథమిక విద్య తర్వాత 8వ తరగతి నుండి పదవ తరగతి వరకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పీచే రాగడి యందు విద్యను పూర్తి చేశారు. అపై చదువుల కొరకు ప్రభుత్వ కళాశాలలో చదువుతున్న సమయంలో తన తండ్రి టి.లక్ష్మయ్య రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగింది. చిన్నతనము లోనే తన తండ్రిని కోల్పోయిన ఆ కుటుంబం దుఃఖ సాగరంలో మునిగి పోయింది. పుట్టెడు దుఃఖంలో ఉన్న ఆ శివాని పట్టుదలతో ఇంటర్ పూర్తి చేసుకుని ఉపాధ్యాయ వృత్తి కొరకు డీఎడ్ కళాశాల హైదరాబాద్ యందు ప్రవేశం పొంది అక్కడ నుండి డీఎడ్ పూర్తి చేసింది. 2024 డీఎస్సీలో ఉపాధ్యాయ వృత్తిని సాధించిన సందర్భంలో కుమారి టి.శివానికి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ బృందం శాలువా పూలమాలలతో సత్కరించి, అభినందించారు. ఈ అభినందన సందర్భంగా కుమారి టీ.శివాని మాట్లాడుతూ మాది నిరుపేద కుటుంబం మా తల్లి కూలిపని చేస్తూ తండ్రి కూరగాయలు అమ్ముతూ మమ్మల్ని చదివించారు. ఆ సమయంలో దురదృష్టవ శాత్తు రోడ్డు ప్రమాదంలో నాన్నను కోల్పోయారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పీచే రాగడి పాఠశాల యందు చదువుతున్న సమయంలో మా ఉపాధ్యా యులు నాకు మార్గ నిర్దేశం చేశారు. వారు పాఠాలు బోధించే సమయంలో తరచుగా కుచ్ పానా హై తో కుచ్ కోన హై అనేవారు. అప్పుడే నాకు ఉపాధ్యాయ వృత్తిపట్ల మక్కువ పెరిగింది. చేస్తే ఉపాధ్యాయ వృత్తిని చేయాలని నిర్ణయించుకున్నాను. నా మార్గదర్శకులు మా ఉపాధ్యాయులే. అదే స్ఫూర్తితో ఎలాంటి కోచింగ్ సెంటర్లకు వెళ్ల కుండా, మా ఉపాధ్యాయులు నేర్పిన మెలకువలను అనుసరిస్తూ ఇష్టముతో చదివి ప్రభుత్వ ఉపాధ్యాయ వృత్తిని సాధించాను. నేను సాధించిన ఈ విజయాన్ని కీర్తిశేషులు అయిన మా నాన్న కి అంకితం చేస్తున్నాను. ఈ సందర్భంగా పీచే రాగాడ్ పాఠశాల పూర్వ ప్రధానోపాధ్యా యులు ఎం.డి.రహీముద్దీన్ మాట్లాడుతూ టి.శివాని చురుకైన విద్యార్థిని. ఆమెకు చదువుపై చాలా మక్కువ ఉండేది. చదువు తోపాటు ఆట, పాటలలో కూడా పాల్గొనేది. అలాంటి విద్యార్థిని మా పూర్వ పాఠశాల నుండి ప్రభుత్వ ఉద్యోగం సాధించిన రెండవ విద్యార్థిగా టి.శివాని నిలిచారన్నారు. ప్రస్తుత కాలంలో ప్రభుత్వ ఉద్యోగం సాధించాలంటే ఆశామాషి కాదు. ఒక్క పోస్టుకు వేలలో పోటీ ఉంటుంది. అలాంటి పోటీ తత్వంలో ప్రభుత్వ ఉపాధ్యాయ వృత్తిని సాధించిందంటే మాకు చాలా గర్వంగా ఉంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జి. దత్తాత్రేయ, ఎం.గురు లింగయ్య, ఎల్ సి మేడం కె.సునీత, షేక్ వలి, సంజీవ్ కుమార్ పి.వెంకటేశ్వర్లు, పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ కె.కృష్ణ పాల్గొన్నారు.

# కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్ పార్టీ



మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి

**మెదక్ (ప్రజాజ్యోతి )**పార్టీ కార్యకర్తలకు బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని మెదక్ మాజీ ఎమ్మెల్యే జిల్లా పార్టీ అధ్యక్షాలు యం. పద్మ దేవేందర్ రెడ్డి అన్నారు. సోమవారం నాడు హవెలిఘనపూర్ మండలం శమ్నాపూర్ గ్రామానికి చెందిన బీఅర్ఎస్ పార్టీ కార్యకర్త బుస్సా. సత్తయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించారు. అదే విధంగా మెదక్ మండలం రాజ్ పల్లి గ్రామానికి చెందిన మార్గం యాదగిరి ఇటీవల విద్యుత్ షాక్ ప్రమాదంలో మరణించాడు. ఇద్దరికీ పార్టీ సభ్యత్వం ఉండటంతో ప్రమాద బీమా ద్వారా మంజూరైన 2 లక్షల రూపాయల చొప్పున ఇద్దరికీ రూ. 4,00,000/- విలువ గల పార్టీ ఇన్సూరెన్స్ చెక్కులను సత్తయ్య సతీమణి బుస్సా ముత్యాలుకు, యాదగిరి సతీమణి మార్గం లక్ష్మి లకు సోమవారం నాడు పార్టీ కా ర్యాలయంలో అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం కలిగిన కార్యకర్తలకు ప్రమాద వశాత్తు ఏమైనా జరిగితే వారి కుటుంబానికి అండగా ఉండటానికి ప్రమాద బీమా సౌకర్యం కల్పించారన్నారు. ఇంట్లో కుటుంబ పెద్దను కోల్పోయిన వారి కుటుంబ సభ్యులకు రూ.2 లక్షల చెక్కుతో ఆర్థికంగా కొంత ఊరట కలుగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు యం. దేవేందర్ రెడ్డి, హవెలిఘనపూర్ ఘనపూర్, మెదక్ మండల పార్టీ అధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి, అంజ గౌడ్, మాజీ జిల్లా పరిషత్ ఉపాధ్యక్షురాలు యమ్ లావణ్య రెడ్డి. మెదక్ మాజీ వైసీపీ మార్గం అంజనేయులు శమ్నాపూర్ మాజీ సర్పంచ్ లింగం,మాజీ వైస్ ఎంపీపీ రాధాకిషన్ యాదవ్, నాయకులు కిష్టయ్య, రాజు, శ్రీనివాస్, రామచంద్రారెడ్డి, సతీష్ రావు, రాజేశ్వర్ రావు, యువ నాయకులు వినయ్, అనిల్, హరీష్,చంద్రకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఇందిరమ్మ కమిటీలను రెండు రోజులలో ఏర్పాటు

* గ్రామ సభలు ఏర్పాటు ద్వారా అర్హులను గుర్తింపు
* అధికారులు ఆదేశించిన మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ (ప్రజాజ్యోతి )** దసరా సెలవుల అనంతరం పాఠశాలల పునః ప్రారంభమవుతున్న తరుణంలో అన్ని ప్రభుత్వ సంక్షేమ పాఠశాలల్లో శానిటేషన్ కార్యక్రమం పగడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదేశించారు.సోమవారం ప్రజావాణి అనంతరం జిల్లా అభివృద్ధి సంక్షేమంపై పలు శాఖల అధికారులకు సూచన చేస్తూ ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలపై ప్రజలకు అందించేందుకు అధికారులు చొరవ చూపాల న్నారు. దసరా సెలవులు ముగించుకుని జిల్లాలో ప్రభుత్వ మరియు సంక్షేమ పాఠశాలలు వసతి గృహాలు ప్రారంభమవుతున్న తరుణంలో ఫ్రైడే డ్రై డే గా చేపట్టి పరిసరాల పరిశుభ్రత పై చర్యలు తీసుకోవాలని అన్నారు . కలెక్టరేట్ కార్యాలయంలో పలు శాఖలకు సంబంధించిన ఫైల్స్ ఈ ఆఫీస్ విధానం పగడ్బందీగా అమలు చేయనున్నట్లు. ప్రతి ఫైలు ఈ ఆఫీస్ ద్వారానే రావాలని మాన్యువల్ ఫైల్స్ చూడడం జరగదని కలెక్టర్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. .ప్రభుత్వ ఆదేశాలకు మేరకు జిల్లాలో ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటులో భాగంగా అకాల వర్షాల వలన కూలిన పోయిన ఇండ్లకు, మొత్తంగా ఇండ్లు లేని అర్హులైన నిరుపేదలను గుర్తించి రిజర్వేషన్ ప్రతిపాదికన వారికి మొదటి ప్రాధాన్యత గా ఇందిరమ్మ ఇండ్లు. ప్రతి గ్రామ పంచాయతీ లో గ్రామ సభ పెట్టీ అర్హత గల లబ్దిదారులను ఎంపిక చేసి .కేటాయింపు జరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు గ్రామ పంచాయతీ,మున్సిపల్ పరిధిలో ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు చేయాలని కోరారు.ముఖ్యంగా మండల ప్రత్యేక అధికారులు ఇందిరమ్మ కమిటీల మార్గదర్శకాలను చదవాలని సూచించారు ఇందిరమ్మ పథకం కింద ఒక్కో నియోజకవర్గానికి 3500 ఇండ్లను కేటాయించినున్నట్లు ఆయన స్పష్టం చేశారు.ఎంపికైన లబ్ధిదారులకు మూడు దశల్లో ఐదు లక్షలను ప్రభుత్వం చెల్లించనుందని తెలిపారు. పేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టింది అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డి ఆర్ డి ఎ పి డి శ్రీనివాసరావు, సంబంధిత ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**ప్రజా జ్యోతి, సిద్ధిపేట, కొండపాక :** సీఎంఆర్ఎఫ్ నిరుపేదలకు వరం లాంటిదని కాంగ్రెస్ పార్టీ కొండపాక మండల అధ్యక్షుడు వాసరీ లింగారావు, పిఎసిఎస్ డైరెక్టర్ బూర్గుల సురేందర్ రావు అన్నారు. వెలికట్ట గ్రామానికి చెందిన ఎర్రబోయిన నర్సింలు, కిమ్మసారం జ్యోతిలకు సోమవారం సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని, కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ పేదలకు అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో పెరుగు తిరుపతి, సిద్ధులు పాల్గొన్నారు.

## దరఖాస్తుల పరిష్కారానికి అధికారులు సత్వర చర్యలు చేపట్టాలి

* జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ ( ప్రజాజ్యోతి )** ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి అధికారులు సత్వర చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. వివిధ సమస్యలపై ప్రజల నుండి 35 దరఖాస్తుల స్వీకరణ సోమవారం సమీకృత కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్ల తో కలిసి జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి వినతులు స్వీకరించి సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలని అధికారులను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదేశించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా పలు సమస్యలతో కూడిన 35 దరఖాస్తులు.రైతు రుణమాఫీ-02, పింఛన్లు-01,2BHK-01,ఇతర సమస్యలు-16 ప్రజావాణిలో వచ్చాయని తెలిపారు. వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత శాఖలు పరిష్కరించాలని ఎండార్స్మెంట్ చేసినట్లు తెలిపారు. దరఖాస్తులు పరిష్కారానికి కృషి చేయాలన్నారు. దరఖాస్తు పరిష్కార వివరాలు వెబ్ సైట్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. మండల స్థాయిలో ప్రతి తహసిల్దార్ కార్యాలయంలో ప్రజా వాణినిర్వహిస్తున్నామని, మండల పరిధిలోని సమస్య అయితే సంబంధిత తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తులు చేయాలని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఏ పి డి శ్రీనివాసరావు, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య, జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్, విద్యాశాఖ అధికారి రాధాకృష్ణ సంబంధిత ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రిని కలిసిన మల్లిఖార్జున్ గౌడ్

**మెదక్ (ప్రజాజ్యోతి )**మాజీ మంత్రివర్యులు, సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావుని వారి నివాసం హైదరాబాద్లో విజయదశమి పండుగను పురస్కరించుకొని సోమవారం నాడు మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ ఆరేళ్ళ మల్లికార్జున్ గౌడ్ శుభాకాంక్షలు తెలియ జేశారు.వారి వెంట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆకిరెడ్డి కృష్ణారెడ్డి , మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్ ,తాజా మాజీ కౌన్సిల్ సభ్యులు భీమరి కిషోర్ వంజర్ జయరాజ్ మామిండ్ల ఆంజనేయులు ఆర్కే శ్రీనివాస్ కండెల సాయిలు మాయ మల్లేశం ఏనుగుల రాజు యువ ,నాయకులు కిరణ్ అరుణ్ చాన్, రంజిత్ నాయక్ భువనచంద్ర లడ్డు నర్సింలు తదితరులు ఉన్నారు.

# శ్రీ కేతకి సంగమేశ్వర ఆలయంలో నిత్యం పూజలు అందుకుంటున్న శ్రీ దుర్గ భవాని మాత



**జహీరాబాద్, అక్టోబర్ 14( ప్రజా జ్యోతి న్యూస్ )** ఝరాసంగం గ్రామంలో శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి దేవస్థానంలో దాదాపుగా కొన్ని సంవత్సరాల నుండి మండపంలో శ్రీ దుర్గా భవాని అమ్మవారి విగ్రహం హాని ప్రతిష్టించి నవరాత్రులు నిత్యం పూజలు నిర్వహించడం జరుగు తుంది. అమ్మవారు ఒక్కొక్క రోజు ఒక్కొక్క రూపంలో భక్తులకు దర్శనం ఇస్తుంది. ప్రతి సంవత్సారం నవరాత్రులు జరపడం. ఆనవాయితీగా వస్తుంది ఎంతో మహిమ గల అమ్మవారు భక్తులచే పూజలునందు కొని అమ్మవారు భక్తుల పాలిట కొంగు బంగారంగా భక్తులకు వీరజిల్లు తుంది ఝరాసంగం గ్రామ ప్రజలు భక్తులు అమ్మ వారి కృపకు పాత్రులై వారు కోరుకున్న కోరికలు నెరవేరుతాయానీ భక్తుల యొక్క నమ్మకం ఝరాసంగం మండల ఆయా గ్రామ ఆధ్వర్యంలో అమ్మవారిని ఘనంగా సత్కరించి పూజలు చేసి అమ్మవారి ఘనగా అట పాటాలతో ఆడుతూ పడుతూ ఘనంగా అమ్మవారి నీ గంగమ్మ ఒడిలో వేయడం జరిగింది నిమజ్జనం చేసేముందు పూజలు అందుకున్న దుర్గామాత విగ్రహాని ప్రత్యేక పూజలు కూడా నిర్వహించారు.

# పేదింటి బిడ్డకు డాక్టరేట్ పట్టా

## నువ్వులలో జన్యుపరమైన అంచనా అనే అంశంపై రీసెర్చ్ డాక్టరేట్ ప్రదానం చేసిన జవహార్ లాల్ నెహ్రూ కృషి విశ్వవిద్యాలయం రంజిత్ కు అభినందనల వెల్లువ

జమ్మికుంట,అక్టోబర్ 14 ( ప్రజా జ్యోతి): జమ్మికుంట పట్టణానికి చెందిన గంగిశెట్టి రంజిత్ కుమార్‌కు మధ్యప్రదేశ్ లోని జబల్‌పూర్ జవహార్ లాల్ నెహ్రూ కృషి విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రదానం చేసింది. దిగువ మధ్య తరగతి చిరు వ్యాపారి కుటుంబానికి చెందిన రంజిత్ కుమార్.."నువ్వులలో జన్యుపరమైన అంచనా" అనే అంశంపై పీహెచ్‌డీ చేశారు... గంగిశెట్టి స్వరూపరాణి - రవీందర్..దంపతుల మూడో సంతానం రంజిత్ కుమార్ కాగా చిన్నప్పటి నుంచి చదువుల్లో రాణిస్తున్నారు. పిల్లల చదువు నిమిత్తం తల్లిదండ్రులు స్వరూపారాణి రవీందర్.. తమ సొంతూరు జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలకేంద్రం నుంచి జమ్మికుంట పట్టణానికి తమ నివాసాన్ని మార్చుకున్నారు. తల్లిదండ్రుల కష్టాన్ని చిన్ననాటి నుంచి గమనించిన రంజిత్ ఉన్నత చదువులు చదివి ప్రయోజకుడై లెక్చరర్‌గా ఆంధ్రప్రదేశ్ లోని అనంతపురం




శ్రీకృష్ణదేవరాయల ఉద్యాన వన కాలేజీలో ఉద్యోగం చేస్తున్నారు. తాజాగా డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. తమ కుమారుడు డాక్టరేట్ సాధించడం పట్ల తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు..మొగుళ్లపల్లి, జమ్మికుంట లో ప్రాథమిక విద్యాభ్యాసం పూర్తి చేసిన రంజిత్ ఇంటర్..వరంగల్ లో, డిగ్రీ.. హైదారాబాద్ లోని కొండా లక్ష్మణ్ ఉద్యాన వర్సిటీ, పీజీ..పశ్చిమ బెంగాల్ లోని విశ్వభారతి విశ్వ విద్యాలయంలో కంప్లీట్ చేశారు.. పీ హెచ్ డీ ని జవహార్ లాల్ నెహ్రూ కృషి విశ్వవిద్యాలయంలో 'డార్క్ బ్రౌన్ సెసామె జెనెటిక్ అసెస్‌మెం ట్' అనే అంశంపై ప్రొఫెసర్ రజని బిసెన్ మార్గదర్శనంలో రంజిత్ కుమార్ తన రీసెర్చ్ కొనసాగించారు. ఇటీవల జరిగిన స్నాతకోత్సవంలో జవహార్ లాల్ నెహ్రూ కృషి విశ్వవిద్యాలయంలో వర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ పీ కే మిశ్రా డాక్టరేట్ ను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా రంజిత్ కుమార్ ను తోటి స్నేహితులు, విద్యార్థులు, బంధు మిత్రులు, మొగుళ్లపల్లి గ్రామస్తులు, జమ్మికుంట పట్టణవాసులు అభినందిస్తున్నారు. డాక్టరేట్ పట్టా పొందిన ఉన్నత విద్యావంతుడైన రంజిత్ భవిష్యత్‌లో



మరింత ఎత్తుకు ఎదగాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

# క్రీడా రంగం అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ...

## గ్రామీణ క్రీడ రంగానికి అధిక ప్రాధాన్యత.. గత ప్రభుత్వం క్రీడా రంగాన్ని నిర్వీర్యం చేసింది పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు

సుల్తానాబాద్,అక్టోబర్-14 ( ప్రజా జ్యోతి): రాష్ట్రంలో క్రీడా రంగం అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని, క్రీడల్లో అడిషనల్ కలెక్టర్ శ్యాంప్రసాద్ లాల్ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత క్రీడాకారులను కూడళ్లలో ఖరీదైన స్థలాలు ఇస్తూ ప్రోత్సహిస్తుందని అన్నారు. గత ప్రభుత్వం క్రీడా రంగాన్ని నిర్వీర్యం చేసిందని ఎమ్మెల్యే అన్నారు.ఈ కార్యక్రమానికి అధ్యక్షుడు వేల్పుల సురేందర్, జనరల్ సెక్రెటరీ దాసరి రమేష్, సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు కడారి రవీందర్, మాజీ ఎస్ జి ఎఫ్ కార్యదర్శి






తెలంగాణను దేశంలోనే అగ్రగామిగా నిలిపే దిశగా కృషి చేస్తున్నారని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు, అడిషనల్ కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ అన్నారు.సీఎం కప్ రిలే ర్యాలీ సోమవారం సుల్తానాబాద్ పట్టణం శాస్త్రి నగర్ నుండి ప్రారంభమై ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం వరకు పెద్దపల్లి డివైఎస్‌ఓ సురేష్ ఆధ్వర్యంలో కొనసాగింది.ఈ కార్యక్రమానికి పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు, పెద్దపల్లి ప్రోత్సహించేందుకు ప్రభుత్వం నవంబర్లో సీఎం కప్ పోటీలు నిర్వహిస్తుందని అన్నారు.విద్యార్థులు చదువుతోపాటు క్రీడల పట్ల ఆసక్తి చూపాలని, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు సైతం విద్యార్థులను క్రీడలు ఆడే విధంగా ప్రోత్సహించాలని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా క్రీడాకారుడు కావడంతో క్రీడల పట్ల మక్కువ చూపిస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులకు ఉన్నత ఉద్యోగాలతోపాటు నగదు పురస్కారాలు, ముఖ్య ట్రాఫిక్ అంతరాయం కలగకుండా సుల్తానాబాద్ పోలీస్ సిబ్బంది, ట్రాఫిక్ పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కన్నం మధు నోడల్ ఆఫీసర్, గోకుల్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్, రతన్ కుమార్ బోస్ స్పోర్ట్స్ ఆఫీసర్, ఎండి గౌస్ నేషనల్ అథ్లెటిక్ కోచ్,సుల్తానాబాద్ సిఐ సుబ్బారెడ్డి, ఎస్ఐ శ్రావణ్ కుమార్, పెద్దపల్లి ట్రాఫిక్ సిఐ అనిల్ కుమార్, సుల్తానాబాద్ స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు ముస్త్యాల రవీందర్, పెద్దపల్లి జిల్లా పేట శంకరయ్య,బైరగోని రవీందర్, దాసరి ప్రసాద్, అంతర్జాతీయ క్రీడాకారుడు గెల్లు మధుకర్, కుమార్ కిషోర్,క్రీడా సంఘాల నాయకులు పెద్దపల్లి జిల్లా రబ్బీ అసోసియేషన్ అధ్యక్షుడు తాళ్లపల్లి మనోజ్ గౌడ్, టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బొల్లి సత్యనారాయణ, అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గట్టయ్య, వ్యాయామ ఉపాధ్యాయులు ప్రణయ్, కుమార్, సదానందం, వెంకటేష్, హరికృష్ణ, ఇక్బాల్, శివ, అజ్జు, సతీష్, పవన్, సంపత్, మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మీ రాజమల్లు,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, , క్రీడాకారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజా జ్యోతి ఎఫెక్ట్..

## జగిత్యాల గణేష్ భవన్ ఉడిపి హొటల్ సిజ్ తప్పు చేస్తే ఎంతటి వారిని ఉపేక్షిచేది లేదు ఫుడ్ సెక్యూరిటీ ఆఫీసర్ అనూష

ప్రజా జ్యోతి జగిత్యాల అర్బన్ సెప్టెంబర్ 14
జగిత్యాల పట్టణంలోని తహసీల్ చౌరస్తా వద్ద గల గణేశ్‌భవన్ ఉడిపి హొటల్ ను సోమవారం ఫుడ్ సెఫ్టీ ఇన్‌స్పెక్టర్ అనూష తనిఖీ చేశారు.ఆదివారం నాడు ఈ హొటల్






నుండి టిఫిన్ పార్సిల్ తీసుకువెళ్లగా ఇడ్లిలో జెర్రి ఉన్నట్లు గుర్తించారు. వెంటనే సదరు యువతి హొటల్ ఎదుట ఆందోళనకు దిగడంతో పాటు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసింది. వారికి అందిన సమాచారం మేరకు ఫుడ్ ఇన్‌స్పెక్టర్ తనిఖీ చేసి నిబంధనల మేరకు నిర్వాహణ తీరు లేకపోవటంతో హొటల్‌ను సీజ్‌చేశారు. అయితే హొటల్ లో తనిఖీలకు సంబంధించి నివేదిక తయారు చేసి ఉన్నతాధికారులకు నివేదించనున్నట్లు ఫుడ్ ఇన్స్పెక్టర్ అనుష వెల్లడించారు.


## కల్వల వెంకటేష్ ను అభినందించిన ఎమ్మెల్యే విజయ రమణారావు

సుల్తానాబాద్ అక్టోబర్ 14 (ప్రజా జ్యోతి) ఇటీవలే ప్రభుత్వ ఉద్యోగాన్ని సాధించిన కల్వల వెంకటేష్ ను అభినందించిన పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు సుల్తానాబాద్ పట్టణంలోని సుభాష్ నగర్ కు చెందిన కల్వల వెంకటేష్ ఇటీవలే డీఎస్సీ



ఫలితాలు వెలుపడగా అందులో స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ డైరెక్టర్ గా ఉద్యోగాన్ని పొందిన కల్వల వెంకటేష్ ను సోమవారం శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసి అభినందించిన ఎమ్మెల్యే విజయ రమణారావు మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మీ రాజమల్లు ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ అద్యక్షుడు రవి , తిరుపతి కుమార్ కిషోర్ తోపాటు పలువురు పాల్గొన్నారు

## మలేసియా అంతర్జాతీయ సదస్సుకు మండల వాసి ఎంపిక



మల్లాపూర్ అక్టోబర్ 14,ప్రజాజ్యోతి:
జపాన్ లోని ప్రముఖ ఎంగార్డ్ ఎనాజిక్ టెక్నాలజీ సంస్థ వారి ఆధ్వర్యంలో అక్టోబర్ 18 నుండి 20 వరకు మలేసియా దేశం లో నిర్వహిస్తున్న ప్రొడక్ట్ ట్రైనింగ్ అలాగే వ్యాపార నిర్వహణ రహస్యాల వర్క్ షాప్ కి జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలంలోని కుస్తాపూర్ గ్రామానికి చెందిన ప్రముఖ సైకాలజిస్ట్ అడ్డిగ శ్రీనివాస్ ఎంపిక చేయబడ్డారు.డిజిటల్ టెక్నాలజీ, బిజినెస్ బిల్డింగ్ సీక్రెట్స్ పై ఎమ్గార్డ్ ఎనాజిక్ సమ్మిట్ పేరుతో ప్రతిష్టాత్మకంగా మలేసియా దేశం లో మూడు రోజుల పాటు జరిగే అంతర్జాతీయ సదస్సుకి పాల్గొనవాల్సిందిగా ప్రముఖ సైకాలజిస్ట్ అడ్డిగ శ్రీనివాస్ కి ఆహ్వానం అందింది. ప్రపంచం నలుమూలల నుండి 1000 మందికి పైగా వివిధ రంగాల్లో పేరుగాంచిన ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారు. అంతర్జాతీయ సదస్సుల్లో పాల్గొనే అవకాశం వచ్చినందుకు చాలా సంతోషంగా ఉందని ప్రముఖ సైకాలజిస్ట్ అడ్డిగ శ్రీనివాస్ తెలిపారు.

## స్మార్ట్ సిటీ పనులు వేగవంతం చేయండి

ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:
స్మార్ట్ సిటీ పనులను వేగవంతం చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పమేలా సత్పతి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం స్మార్ట్ సిటీలో భాగంగా జిల్లా కేంద్రంలోని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఎదురుగా చేపట్టిన జంక్షన్ నిర్మాణ పనులను, అంబేద్కర్ స్టేడియంలో నిర్మించిన కాంప్లెక్స్ ను కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. స్మార్ట్ సిటీ పనులను అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ పూర్తి చేయించాలన్నారు. నిర్మాణాలలో నాణ్యత ప్రమాణాలు విధిగా పాటించాలని ఆదేశించారు.
ఈ సందర్భంగా సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు.వారి వెంట అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ప్రఫుల్ దేశాయ్, నగరపాలిక కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, ట్రైనీ ఐఏఎస్ అజయ్ కుమార్, మున్సిపల్ అధికారులు ఉన్నారు.




# అక్రమ నిర్మాణాన్ని తొలగించాలని తహశీల్దార్ కి ఫిర్యాదు

## సుమారు ఎకరం భూమి ఆక్రమణ

## కొరపల్లి చెరువులో విద్యుత్ అధికారులు అక్రమ నిర్మాణం

జమ్మికుంట, అక్టోబర్14( ప్రజా జ్యోతి):
జమ్మికుంట మండలంలోని కొరపల్లి గ్రామ పంచాయితీ పరిధిలో ఉన్న గ్రామ చెరువు పరిధిలో విద్యుత్ శాఖ అధికారులు అక్రమంగా



నిర్మిస్తున్న నిర్మాణం ఆపాలని జమ్మికుంట తహశీల్దార్ కి పిర్యాదు చేసినట్లు తాటికంటి దిలీప్ కుమార్ తెలిపారు..ఈ సందర్భంగా తాటికంటి దిలీప్ కుమార్ మాట్లాడుతూ కొరపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న చెరువు పరిధిలో విద్యుట్ శాఖ అధికారులు సుమారు ఎకరం భూమి ఆక్రమించి అందులో సబ్ స్టేషన్ కోసం అ క్రమ నిర్మాణం చేపడుతున్నరని ఇది చెరువులో నీటికి అనుకోని ఉందని ఆరోపించారు..ఈ నిర్మాణానికి ఎవరు అనుమతి ఇచ్చారో సర్వే చేసి అక్రమంగా నిర్మాణం చేస్తున్న విద్యుత్ అధికారులపై, నిర్మాణం చేస్తున్న కాంట్రాక్టర్ పై చట్టరీత్య కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.. ఈ అక్రమ నిర్మాణం ద్వారా చెరువు యొక్క నీటి సామర్థ్యం తగ్గి గ్రామ ప్రజలకు భవిష్యత్తులో నీటి కొరత ఏర్పడుతుందన్నారు..భవిష్యత్ లో అతివృష్టితో వర్షాలు కురిసినట్లయితే సబ్ స్టేషన్ కూడా మునిగిపోయి విద్యుత్ షార్ట్ సర్క్యూట్ అయ్యే అవకాశం కూడా ఉందని అన్నారు.. భవిష్యత్తులో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ఉండాలంటే ఆక్రమించిన భూమిలో అక్రమ నిర్మాణాన్ని తొలగించాలని తహశీల్దార్ ని కోరగా వారు ఇచ్చిన ఫిర్యాదుకు తహశీల్దార్ సానుకూలంగా స్పందించి త్వరలోనే సర్వే చేపించి భూమి అన్యక్రాంతం కాకుండా చూస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు..
జమ్మికుంట తహశీల్దార్ కి కొరపల్లి కి చెందిన తాటికంటి దిలీప్ కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు జమ్మికుంట రూరల్ విద్యుత్ శాఖ ఏఈ రమేష్ ని మీడియా ప్రతినిధులు వివరణ కోరగా ఈ సందర్భంగా ఏఈ రమేష్ మాట్లాడుతూ ఇరిగేషన్ శాఖకు సంబంధించిన అధికారులు సబ్ స్టేషన్ నిర్మాణం కోసం సుమారు ఎకరం భూమి విద్యుత్ శాఖ కి అందించినట్లుగా తెలిపారు.. వీటికి అధికారికంగా ఎలాంటి రాతపూర్వకమైన పత్రాలు లేవని ఇరిగేషన్ శాఖ వారు ఇచ్చిన సూచన మేరకు ఇందులో నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు..

# ప్రొఫెసర్ సాయిబాబా మృతి మానవహక్కుల ఉద్యమానికి తీరనిలోటు

## జైల్లో సరైన వైద్యం అందించకుండా కేంద్రమే సాయిబాబాను హత్య చేసింది. సీపీఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి సహాయ కార్యదర్శి పైడిపల్లి రాజు.

ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:
అణగారిన వర్గాలను పోరాటం వైపు నడిపించిన సేనాధిపతి సాయిబాబా అని, ఆయన మృతి పౌరహక్కుల ఉద్యమానికి తీరని లోటని సీపీఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి సహాయ కార్యదర్శి పైడిపల్లి రాజులు ఒక సంయుక్త ప్రకటనలో అన్నారు. పౌరహక్కుల సంఘం నేత ప్రొఫెసర్ సాయి బాబా మృతిపై సోమ వారం వారు స్పందిస్తూ సాయిబాబాది సాధారణ మృతికాదని కేంద్రం చేసిన హత్య అని ఆరోపించారు.




90శాతం అంగవైకల్యంతో ఉన్న ఆయనపై నక్సలైటుగా ముద్రవేసి ఉపా చట్టం క్రింద ఏండ్ల తరబడి జైల్లో పెట్టి దుర్మార్గంగా వ్యవహరించిందని, అందువల్లే ఆయన ఆరోగ్యం పూర్తిగా క్షీణించి మృతిచెందారన్నారు. జైల్లో ఉన్న సమయంలో వారి మాతృమూర్తి మరణించిన అంత్యక్రియలు కూడా హాజరు కావడానికి బెయిలు ఇవ్వకుండా ఎన్డీఏ ప్రభుత్వం నిరాకరించిందని పేర్కొన్నారు.
నిరుపేద కుటుంబంలో జన్మించిన సాయిబాబా 90% అంగవైకల్యం కలిగిన వికలాంగత శరీరానికి కాదని మనసుకు కాదని భావించి ఉన్నత చదువులు చదివి ఢిల్లీ యూనివర్సిటీలో ప్రొఫెసర్ గా ఇంగ్లీష్ చాలా సంవత్సరాల పాటు బోధించారని ఒక మేధావిగా, రచయితగా, మానవహక్కుల కార్యకర్తగా, ఉద్యమకారుడిగా అంకిత భావంతో పని చేశారని కొని యాడారు.పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సాయిబాబా పోరాడాడని, వికలాంగులకు, దళితులకు, గిరిజనులకు, వెనుకబడిన వర్గాలకు అండగా, వారి హక్కులకోసం పోరాడిన సాయిబాబా మృతి ప్రజా పోరాటాలకు తీరనిలోటని, ఆయన మృతిపట్ల సంతాపాన్ని, కుటుంబసభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు. పేద ప్రజల సమస్యల పరిష్కారానికి పోరాడేందుకు కృషి చేయాలని అదే ఆయనకు నిజమైన నివాళి కాగలదన్నారు.సాయిబాబా పార్థివ దేహాన్ని వైద్య విద్యార్థుల కోసం గాంధీ మెడికల్ కాలేజీకి అప్పగించాలని కుటుంబ సభ్యులు నిర్ణయించడం అభినందనీయం అన్నారు.

# జర్నలిస్ట్ యూసూఫ్ పై పెట్టిన అక్రమ కేసు వెంటనే ఎత్తివేయాలి

**- టిడబ్ల్యూజెఎఫ్ ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా కలెక్టర్, సిపికి వినతి**


ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:
జర్నలిస్టు ఎండి యూసుఫ్ పై చందుర్తి పోలీస్ స్టేషన్లో పెట్టిన అక్రమ కేసును తొలగించి, అతనిని వెంటనే విడుదల చేయాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్



ఫెడరేషన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కే తిరుపతి, కే బాపూరావు లు డిమాండ్ చేశారు. సోమవారం కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేల సత్పతి, కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మహంతిలను కలిసి వినతి పత్రాలు అందజేశారు. కేసుకు సంబంధించిన వివరాలను కలెక్టర్, సిపి దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం వారు మాట్లాడుతూ.. రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండల పోలీసులు ఇటీవల తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ నేషనల్ కౌన్సిల్ మెంబర్, సిరిసిల్ల జిల్లా మీడియా అక్రెడిటేషన్ కమిటీ సభ్యుడైన జర్నలిస్టు ఎండి యూసుఫ్ కు సంబంధంలేని ఒక కేసును అంటగట్టి అతనిపై అక్రమంగా కేసు నమోదు చేశారని తెలిపారు. యూసుఫ్ పై పెట్టిన తప్పుడు కేసును ఉపసంహరింపజేసి, అతనిని వెంటనే విడుదల చేయాలని కోరారు. తప్పు చేయని జర్నలిస్టులపై ఇలా తప్పుడు కేసులు పెట్టడం తగదు. ఈ సంఘటనపై ప్రత్యేక అధికారితో విచారణ జరిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ సెక్రటరీ చట్ల శంకర్, రాష్ట్ర కమిటీ సభ్యుడు గాదె కరుణాకర్, నరేష్, సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు పెరుక రవి జర్నలిస్టులు, ప్రసాద్, అంజయ్య, శంకర్ రెడ్డి, రవీందర్, శ్రీకాంత్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## హ్యాండ్ బాల్,నెట్ బాల్ లో రాష్ట్రస్థాయికి ఎంపికైన ఆల్ఫోర్స్ కళాశాల క్రీడాకారులు

ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:
క్రీడల ద్వారా విద్యార్థులకు చాలా మేలు చేస్తుందని వారిని వివిధ రంగాలలో అగ్రగామిగా కొనసాగినందుకు చేయూతనిస్తుందని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్



వి.నరేందర్ రెడ్డి స్థానిక వావిలాలపల్లి, ఆల్ఫోర్స్ విద్యా సంస్థల కేంద్ర కార్యాలయంలో ప్రత్యక్షంగా ఏర్పాటు చేసినటువంటి విద్యార్థుల అభినందన సభకు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి క్రీడల్లో పాల్గొని మానసిక ఉల్లాసాన్ని పొంది చదువులో రాణించి లక్ష్యాలను సాధించాలని కోరారు అనుభవజ్ఞులైన వ్యాయామ ఉపాధ్యాయలచే కళాశాలలో విద్యార్థులకు శిక్షణ ఇప్పిస్తూ వివిధ స్థాయిలలో నిర్వహింపబడి పోటీలకు ఎంపిక చేస్తున్నామని చెప్పారు. కళాశాల స్థాయిలో అత్యుత్తమంగా ప్రవేశించిన విద్యార్థులు ఇటీవల కాలంలో ఆల్ఫోర్స్ ఈ టెక్నో స్కూల్ కొత్తపల్లిలో నిర్వహించబడిన అండర్ 19 జూనియర్ కళాశాల జిల్లాస్థాయి పోటీలలో కళాశాల చెందిన విద్యార్థినులు నెట్ బాల్ లో జి.ఎలిన జోన్న షారూన్,ఎం రక్షిత,హ్యాండ్ బాల్ లో జి.ఎలిన జోన్న షారూన్ ఎంపికయ్యారని హర్షం వ్యక్తం చేశారు.

# జిల్లా ఎస్పీకి వినతిపత్రం అందజేత

## కానిస్టేబుల్ సాగర్ కుటుంబానికి న్యాయం చేయాలి - సేవాలాల్ సేన జిల్లా కమిటీ

టేకులపల్లి,అక్టోబర్14,ప్రజాజ్యోతి : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు



ను సోమవారం సేవాలాల్ సేన జిల్లా కమిటీ కలిసి కానిస్టేబుల్ సాగర్ కుటుంబానికి న్యాయం చేయాలని జిల్లా ఎస్పీకి వినతిపత్రం అందజేశారు. సేవలాల్ సేన జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ భూక్యా సాగర్ నాయక్ మరణానికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని,భూక్యా సాగర్ నాయక్ కుటుంబానికి 50 లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని, సాగర్ నాయక్ భార్యకు గ్రూప్-2 ఉద్యోగం ఇవ్వాలని, వారి పిల్లలకు ఫ్రీ ఎడ్యుకేషన్ ఇవ్వాలని, ఏదైతే భూక్య సాగర్ నాయక్ తన వాంగ్మూలంలో ప్రస్తావించిన పేర్లను పరిగణలోకి తీసుకొని వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు, పీడీయాక్ట్ కేసు పెట్టి వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు,ఈ కార్యక్రమంలో,సేవలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షులు ధరావత్ ప్రేమ్ చంద్ నాయక్, సేవలాల్ సేన జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్, సేవాలాల్ యువసేన రాష్ట్ర అధ్యక్షులు శీను నాయక్ ,రాష్ట్ర ఉపాధ్యక్షులు భూక్యా రవి రాథోడ్, రాష్ట కార్యదర్శి భూక్యా శీను నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి లావుడియా వెంకటేష్ నాయక్,జిల్లా అధికార ప్రతినిధి బానోతు నాగరాజు నాయక్,జిల్లా ఉపాధ్యక్షులు బోడ రమేష్ నాయక్,లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షులు బోడ బాలు నాయక్, ఇల్లందు మండల అధ్యక్షుడు వాంకుడోత్ రమేష్ నాయక్, బూర్గంపాడు మండల అధ్యక్షులు సపవట్ సీతారాం నాయక్, బూర్గంపాడు ప్రధాన కార్యదర్శి సురేష్ నాయక్, రైతుసేన అధ్యక్షులు బద్రు నాయక్, విద్యార్థి విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగేష్ నాయక్, పాల్వంచ మండల అధ్యక్షులు ధరం సోత్ పవన్ కళ్యాణ్ నాయక్, జూలూరుపాడు మండలాధ్యక్షుడు లక్ష్మణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# 21 ఇంక్లైన్ లోని కార్మికుల ప్రతీకలను పరిశీలించిన జియం

ఇల్లందు, అక్టోబర్ 14, ప్రజాజ్యోతి:
సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియాలోని 21 ఇంక్లైన్ లోని సింగరేణి కార్మికుల



ప్రతీకలను సోమవారం ఏరియా జియం జాన్ ఆనంద్ పరిశీలించారు. సింగరేణి సంస్థలోని కార్మిక పని విధివిధానాలను కనభరిచేలా విగ్రహాలను రూపొందించి ఇల్లందు పట్టణంలోని అనువైన ప్రదేశం పరిశీలించి అక్కడ ఆయా విగ్రహాలను ఏర్పాటు చేసి తద్వారా సింగరేణి సంస్థ సంస్కృతి, వారసత్వాన్ని ప్రతిభింబించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎస్ఓటూ జియం రామస్వామి, డిజియం (పర్సనల్) జివి. మోహన్ రావు, డిజియం సివిల్ రవికుమార్, ఏరియా వర్క్ షాప్, సెక్యూరిటీ అధికారులు నాగరాజు నాయక్, అంజి రెడ్డి, గుర్తింపు సంఘ నేత కె. సారయ్య, ప్రాతినిధ్య సంఘ నేత జె. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఈ రోడ్డుపై నడిచేది ఎట్లా!

## ఎమ్మెల్యే జారే దృష్టి సారించాలి

చంద్రుగొండ, అక్టోబర్ 14, ప్రజా జ్యోతి:
ఏళ్ల తరబడి అదే దుస్థితి... పాదచారులకు, వాహనదారులకు తప్పని కష్టాలు.. పట్టించుకునే నాధుడేడి అంటూ ప్రజల ఆవేదన... చంద్రుగొండ మండల పరిధిలోని గుర్రాయ గూడెంకు వెళ్లే ఆర్ అండ్ బి రోడ్డు సీతారామ ప్రాజెక్టు పనులు నడిచే సమయంలో భారీ వాహనాలు వెళ్లడంతో రోడ్డు మొత్తం గుంతలు తేలి చిన్నపాటి వర్షానికి నీళ్లు నిలిచి తీవ్ర అసౌకర్యానికి గురి చేస్తూ వాహనదారులకు పాదచారులకు చుక్కలు చూపిస్తుందటంలో సందేహం లేదు. ఇది ఇప్పటి సమస్య కాదు సుమారు నాలుగు ఐదు సంవత్సరాల క్రితం నుండి ఇదే పరిస్థితి అధికారులు వస్తున్నారు. ప్రజాప్రతినిధులు చూస్తున్నారు. సమస్య మాత్రం తీరటం లేదు. దీనికి తోడు రైల్వే అండర్ బ్రిడ్జి కింద నీళ్లు నిలిచి ఉండటంతో రాత్రి వేళల్లో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు గురై క్షతగాత్రులైన సందర్భాలు ఉన్నాయి. ప్రస్తుత ఎమ్మెల్యే జారే ఆదినారాయణ నియోజకవర్గ వ్యాప్తంగా అభివృద్ధి చేస్తూ ప్రజల ఆదరాభిమానాలు పొందుతున్న వేళ ఈ సమస్య ఆయన దృష్టికి వెళితే ఇట్టే పరిష్కారం అవుతుందని కంపెడాశతో ఇరు గ్రామాల ప్రజలు ఎదురుచూస్తున్నారు. ఈ విషయంలో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ సమస్య పరిష్కరిస్తారని ఆశతో చంద్రుగొండ, గుర్రాయి గూడెం ప్రజలు గంపెడు ఆశలు పెట్టుకున్నారు.



# ఐటీడీఏలో గిరిజన దర్బార్

భద్రాచలం, అక్టోబర్ 14(ప్రజా జ్యోతి):
భద్రాచల పట్టణంలోని ఐటిడిఏ కార్యాలయంలో సోమవారం గిరిజన దర్బార్ ను నిర్వహించారు. ఐటీడీఏ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జరిగిన ఈ గిరిజన దర్బార్ కార్యక్రమంలో ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి (జనరల్) డేవిడ్ రాజ్ పాల్గొని వివిధ శాఖలకు చెందిన యూనిట్ అధికారుల సమక్షంలో గిరిజనుల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన పరిధిలో ఉన్నవి వెంటనే పరిష్కరించి మిగతా వాటిని సంబంధిత అధికారులకు పంపుతూ అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అందించడానికి కృషి చేయాలని ఆయన అన్నారు. ఈ గిరిజన దర్బార్ లో ముఖ్యంగా పోడుభూముల సమస్యలు, వ్యక్తిగత సమస్యలు, భూ సమస్యలు, స్వయం ఉపాధి పథకాల రుణాల కొరకు, పట్టా భూములకు రైతుబంధు రుణాల కొరకు, జీవనోపాధి పెంపొందించుకోవడానికి ఆర్థిక సహాయం కొరకు, దీర్ఘకాలిక రోగాలకు వైద్యం చేయించుకోవడానికి ఆర్థిక వేసులుబాటు కల్పించుట కొరకు, ట్రైకార్ రుణాలు, గురుకులం కళాశాల, పాఠశాలల్లో సీట్ల కొరకు, పై చదువులు చదవడానికి ఆర్థిక సహాయం కొరకు, వ్యవసాయ భూములకు కరెంటు బోరు మోటార్ ఇప్పించుట కొరకు, మరియు ఇతర ఆర్థిక ప్రయోజనాల కొరకు వివిధ ప్రాంతాలకు చెందిన గిరిజనులు దరఖాస్తులు చేసుకున్నారని ఆయన అన్నారు. ఇదిలా ఉండగా గిరిజన దర్బార్ లో వచ్చిన అర్జీలు అన్ని ఆన్లైన్ ద్వారా ప్రత్యేక రిజిస్టర్ లో నమోదు చేసి, అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు విడతల వారీగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడానికి చర్యలు చేపడతామని ఆయన తెలియజేశారు. ఈ



కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ, ఆర్.సి.ఓ గురుకులం నాగార్జున రావు, ఎస్ డి సి రవీంద్రనాథ్, ఎస్ఓ , ఏపీఓ పవర్ మునీర్ పాషా, డి టి ఆర్ ఓ ఎఫ్ ఆర్ శ్రీనివాస్, ఉద్యానవనాధికారి ఉదయ్, ఎడి అగ్రికల్చర్ భాస్కర్, కొండ రెడ్ల అధికారి నరేష్, మేనేజర్ ఆదినారాయణ, మిషన్ భగీరథ ఏఈ నారాయణరావు, జేడీఎం హరికృష్ణ, హెచ్ ఈ ఓ లింగా నాయక్, ఐసిడిఎస్ సూపర్వైజర్ సౌమ్య,మరియు ఇతర విభాగాల సిబ్బంది సుగుణ, భద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్.ఎస్.ఎన్ ఓబి కంపెనీని బ్లాక్ లిస్టులో పెట్టాలి: జేఏసీ నేతలు

## కే ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ కు వినతి పత్రం అందజేత

టేకులపల్లి,అక్టోబర్14,ప్రజాజ్యోతి :
ఇల్లందు ఏరియా కోయగూడెం ఓపెన్ కాస్ట్ లో ఎల్ ఎస్ ఎన్ ఓబి కంపెనీ ను బ్లాక్ లిస్టులో పెట్టాలని టేకులపల్లి రాజకీయ కార్మిక ప్రజాసంఘాల జేఏసీ



నాయకులు ప్రాజెక్ట్ ఆఫీసర్ శ్రీనివాస్ కు వినతి పత్రం అందజేశారు. అనంతరం జేఏసీ నాయకులు మాట్లాడుతూకోయగూడెం ఓపెన్ కాస్ట్ లో పనిచేస్తున్న ఎల్.ఎస్.ఎన్.ఓబి కార్మికుల వేతనాలను సకాలంలో ఇవ్వడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఇదే వైఖరిని గత సంవత్సరంగా కొనసాగటంతో కార్మికులు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని మానసిక ఒత్తిడికి గురవుతున్నారని టేకులపల్లి రాజకీయ కార్మిక ప్రజా సంఘాల జేఏసీ నాయకులు ఆరోపించారు. కార్మికులకు సకాలంలో వేతనాలు చెల్లించలేని ఎల్ ఎస్.ఎన్ కంపెనీని బ్లాక్ లిస్టులో పెట్టి నూతన టెండర్లు పిలవాలని జేఏసీ నాయకులు కోరారు.ఎల్ఎస్ఎన్ కంపెనీకార్మికులజీవితాలతో ఆడుకుంటుందని వారిని మానసిక వేదనకు గురి చేస్తుందని కార్మికులపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని అన్నారు.ఈ కంపెనీ కార్మికుల ఎడలనియంతలవ్యవహరిస్తుందని వారి ఇష్టం వచ్చినట్లుగా వ్యవహరిస్తే సరిపోతుందని అని ప్రశ్నించిన ప్రతీ కార్మికుని వేధించి ఉద్యోగం నుండి తొలగిస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.కార్మికుల వేతనము నుండి ఈపీఎఫ్ పేరుతో కట్ చేసి వారి ఈపీఎఫ్ ఖాతాలో జమ చేయకుండా ఆరు నెలల నుండి వారు ఇష్టానుసారంగా చేస్తుందని వారు ఆరోపించారు. అయితే ఆరు నెలల ఈపీఎఫ్ డబ్బులకు వడ్డీతో సహా చెల్లించాలని జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. అదేవిధంగా అనేక రకాల సమస్యల చిట్టాగా ఎల్.ఎస్.ఎన్ కంపెనీ ఉందని వాటి సమస్యల పరిష్కారం కోసం అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో లక్కినేని సురేందర్రావు భూక్య దళిసింగ్ నాయక్.డి.ప్రసాద్. ధర్మపురి వీరబ్రహ్మాచారి.మాలోత్ శివ నాయక్.బొమ్మెర్ల వరప్రసాద్. భూక్య హర్జ,కల్తి వెంకటేశ్వర్లు చీమల సత్యనారాయణ,డి కృష్ణ,బి. ఈర్య, జరుపల సుందర్,కొక్కు సారంగపాణి, తోడేటి నాగేశ్వరరావు, ఎస్.కే యాకూబ్ షా వలి,పాయం వెంకటేశ్వర్లు,బి.రామ్ సింగ్, బి.రాందాస్ తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ వత్తిళ్లకు అధికారులదే బాధ్యత

## -బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్రెడ్డి

బూర్గంపహాడ్, అక్టోబర్ 14 ప్రజాజ్యోతి
జిల్లాలో రాజకీయ వత్తిళ్లు అధికమయ్యాయని... రాజకీయంగా ఉన్న వత్తిళ్లకు అధికారులు తలొగ్గకుండా




సామాన్య ప్రజలకు న్యాయం జరిగేలా చూడాలని, రాజకీయ వత్తిళ్లు ఉన్నాయంటూ అధికారులు సామాన్యులను ఇబ్బందులకు గురిచేస్తే రాబోయే రోజుల్లో పరిణామాలు తీవ్రంగా ఉంటాయని దానికి మీరే బాధ్యత వహించాల్సి ఉంటుందని బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రమైన బూర్గంపహాడ్ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పోలీసు శాఖలో ఎందుకు ఆత్మహత్యలు జరుగుతున్నాయి... దానికి కారణమెవరు ఎస్పీ, ఉన్నతాధికారులు దృష్టిపెట్టాలి... ప్రతి పోలీస్టేషన్లో ఏం జరుగుతుందో నివేదికలు తెప్పించుకోవాలని డిమాండ్ చేశారు. పోలీసులు రాజకీయ నాయకుల కోసం పనిచేస్తున్నారా... ప్రజల కోసం పనిచేస్తున్నారా అంటూ మండిపడ్డారు. పోలీసుశాఖలో వరుస ఆత్మహత్యలపై పోలీసుశాఖ ఉన్నతాధికారులు దర్యాప్తు చేయాలని... పోలీసులే ఆత్మహత్యలు చేసుకుంటే ప్రజలకు ఎలాంటి రక్షణ కల్పిస్తారని పోలీసుశాఖ తీరుపై మండిపడ్డారు. తాజాగా జరిగిన కానిస్టేబుల్ సాగర్ ఆత్మహత్యకు కారకులైన వారిపై ఉన్నతాధికారులు కఠినచర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సంఘటనలపై దృష్టి సారించకపోతే బీజేపీ ద్వారా రాబోయే రోజుల్లో ఎస్సీ, ఎస్టీ కమీషన్, మానవహక్కుల కమీషన్, మహిళా కమీషన్తో పాటు కేంద్రంలో ఉన్న మా మంత్రులు బండి సంజయ్, కిషన్రెడ్డి వంటి వారికి నివేదికలు అందించి న్యాయం జరిగేలా చూస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో కిసాన్మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి ఏనుగుల వెంకటరెడ్డి, బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గుగులోతు బాలునాయక్, బీజేపీ మండల అధ్యక్షుడు బీరక సాయిశ్రీసు, చుక్కపల్లి బాలాజీ, రవినాయక్లు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యబద్ధంగా కాంగ్రెస్ పాలన నడుస్తుంది:గోపగాని

గుండాల 15. ప్రజా జ్యోతి.
రాష్ట్రంలో రేవంత్ రెడ్డి పాలన ప్రజాస్వామ్య బద్దంగా



నడుస్తుందని ఈ ప్రభుత్వాన్ని కాపాడుకోవాల్సిన అవసరం అందరిపై ఉందని జన సమితి రాష్ట్ర నాయకులు గోపగాని శంకర్రావు అన్నారు సోమవారం నాడు గుండాల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సభ్యత కార్యక్రమం నడుస్తుందని అందులో భాగంగా గుండాల మండల పార్టీ సమావేశం నిర్వహించి సభ్యత్వ నమోదును త్వరతగా పూర్తి చేయాలని కోరినట్లు ఆయన తెలిపారు ప్రతి నియోజకవర్గంలో 1000 క్రియాశీలక సభ్యత్వాలు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమాలతో పాటు అభివృద్ధికి నడుము కట్టిందని ప్రజలు మేధావులు కాంగ్రెస్ ప్రభుత్వాన్నికాపాడుకుంటూ ప్రభుత్వాన్ని మోయాలన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు రెడ్డి మండల నాయకులు గొల్లపల్లి రమేష్ భద్రం రాములు, రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# నేడు తాళ్లగొమ్మూరులో నూతన భవనాలు ప్రారంభించనున్న మంత్రి పొంగులేటి

బూర్గంపహాడ్, అక్టోబర్ 14 ప్రజాజ్యోతి :
మండల పరిధిలోని తాళ్లగొమ్మూరులో రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖామంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మధ్యాహ్నం 2.45 గంటలకు పర్యటించనున్నట్లు ఎంపీడీవో కుడుముల జమలారెడ్డి సోమవారం తెలిపారు. గ్రామంలో రూ.20లక్షలతో నూతనంగా నిర్మించిన పంచాయతీ భవనాన్ని, ఐటీసీ, పంచాయతీ నిధులు రూ.10లక్షలతో నిర్మించిన అంగన్వాడీ భవనాలను ఆయన ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన అనంతరం మణుగూరు పర్యటనకు వెళ్లనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి సంబంధిత శాఖల అధికారులు, రాజకీయ పార్టీల నాయకులు పాల్గొనాలని ఎంపీడీవో కోరారు.



# భద్రాద్రిలో కన్నుల పండువగా సాగిన సీతారాముల కళ్యాణం

భద్రాచలం, అక్టోబర్ 14(ప్రజాజ్యోతి) :
భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానంలో సోమవారం స్వామివారు ముత్తంగి (ముత్యాల) అలంకరణలో భక్తులకు



దర్శనమిచ్చారు. ఈ నేపద్యంలో ముందుగా నాలుగున్నర గంటలకు ఆలయ తలుపులు తెరిచి సుప్రభాతం పలికి, అనంతరం ఆరాధన తదితర కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం శ్రీ స్వామివారికి ఘనంగా నిత్య కళ్యాణం సేవను అర్చక స్వాములు నిర్వహించారు. ఈ క్రమంలో ముందుగా నిత్య కల్యాణ మూర్తులను నిత్య కల్యాణ మండప వేదిక వద్దకు తీసుకొచ్చారు. నిత్యకల్యాణ ప్రక్రియలో భాగంగా విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనం, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, యోక్రబంధనం, కన్యాదానాన్ని సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు అనంతరం శుభ ముహూర్తాన జీలకర్ర బెల్లం మాంగల్యధారణ తలంబ్రాలు వేద ఆశీర్వచనంతో కల్యాణ ప్రక్రియ ముగిసింది. ఈ సందర్భంగా కల్యాణంలో పాల్గొన్న ఉభయ దాతలకు స్వామివారి తీర్థ ప్రసాదాలకు అందజేశారు.

# ఏపీఓ పవర్ గా వేణు ..

## డి.టి ఆర్. ఓ ఎఫ్ఆర్ గా లక్ష్మీనారాయణ

భద్రాచలం, అక్టోబర్ 14 (ప్రజా జ్యోతి): భద్రాచల పట్టణంలోని ఐటీడీఏ కార్యాలయంలో సోమవారం పలువురు అధికారులు నూతనంగా





బాధ్యతలు స్వీకరించారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. ఐటీడీఏ కార్యాలయంలోని విద్యుత్ శాఖ విభాగంలో ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి (పవర్)గా టి వేణు బాధ్యతలు స్వీకరించారు. భద్రాచలంలోని విద్యుత్ శాఖ సబ్ స్టేషన్ లో ఏడిఈ ఆపరేషన్లో విధులు నిర్వహిస్తూ బదిలీలలో భాగంగా ఏపిఓ పవర్ గా విధులలో చేరి బాధ్యతలు తీసుకున్నారు. అనంతరం సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఏపీవో జనరల్ డేవిడ్ రాజ్ మరియు విద్యుత్ విభాగం ఏ ఈ మునీర్ పాషా, చలపతి, సుమన్ తదితరులు అభినందనలు తెలిపారు. అంతేకాకుండా అటవీ హక్కు చట్టం విభాగంలో డి టి ఆర్ ఓ ఎఫ్ ఆర్ (ఎఫ్ ఏ సి) గా ఎం. లక్ష్మీనారాయణ బాధ్యతలు స్వీకరించారు. కొత్తగూడెంలోని తాసిల్దార్ కార్యాలయంలో సీనియర్ సహాయకులు (ఎలక్షన్) విభాగంలో విధులు నిర్వహిస్తూ, కొత్తగూడెం తాసిల్దార్ వారి ఉత్తర్వుల ద్వారా డి టి ఆర్ ఓ ఎఫ్ ఆర్ గా విధులలో చేరి బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆర్ ఓ ఎఫ్ ఆర్ విభాగంలోని సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

# ఉపాధి కొరకు ఉచిత శిక్షణ

భద్రాచలం, అక్టోబర్ 14 (ప్రజా జ్యోతి): సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ, భద్రాచలం వారి ఆధ్వర్యంలో ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల పరిధిలోని గిరిజన ప్రాంత నిరుద్యోగ



యువతకు అసిస్టెంట్ ఎలక్ట్రీషియన్, బ్యూటీషియన్, టైలరింగ్ (మహిళలకు మాత్రమే), రైతులకు తేనెటీగల పెంపకం కోర్సులలో ఉచిత శిక్షణను కల్పించుటకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఒక ప్రకటనలో తెలిపారు. టైలరింగ్ శిక్షణకు ఐదో తరగతి లేదా ఆపైన విద్యార్హత కలిగి ఉండాలని, బ్యూటీషియన్ శిక్షణకు ఎనిమిదో తరగతి పాస్/ఫెయిల్ అయిన మహిళలు వయస్సు 18 నుండి 35 సంవత్సరములు కలిగి ఉండాలని, అసిస్టెంట్ ఎలక్ట్రీషియన్ శిక్షణకు ఎనిమిదో తరగతి పాస్/ఫెయిల్ అయిన పురుషులు వయసు 18 నుండి 35 సంవత్సరములు కలిగి ఉండాలని, తేనెటీగల పెంపకం శిక్షణకు ఆసక్తి గల యువత మరియు ఆసక్తి గల రైతులు, స్త్రీలు/పురుషులు 18 సంవత్సరముల నుండి 35 సంవత్సరముల వయసు కలిగి ఉండాలని ఆయన అన్నారు. ఆసక్తిగల నిరుద్యోగ గిరిజన యువత మరియు రైతులు, విద్యార్హత పత్రాలు, ఆధార్ కార్డు, కుల ధ్రువీకరణ జిరాక్స్, రేషన్ కార్డ్/ఉపాధి హామీ బుక్, బ్యాంకు పాస్ బుక్ జిరాక్స్ పత్రాలు రెండు ఫొటోస్ తో ఈ నెల 18న ఉదయం 9 గంటలకు ఐటిడిఏ భద్రాచలం యూత్ ట్రైనింగ్ సెంటర్ నందు కౌన్సిలింగ్ కి హాజరు కావాలని ఆయన తెలుపుతూ పూర్తి సమాచారం కొరకు 6302608905, 81 43 84 0 9 0 6 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని ఆయన కోరారు.

# ఐద్వా మహాసభలను విజయవంతం చేయాలని కరపత్రాలు పంపిణీ

బూర్గంపహాడ్, అక్టోబర్ 14 ప్రజాజ్యోతి
కొత్తగూడెంలో ఈనెల 21, 22, 23 తేదీల్లో ఐద్వా ఆధ్వర్యంలో జరపతలపెట్టిన రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ సోమవారం ఐద్వా మహిళా సంఘం నాయకురాళ్లు ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. నందరయ్యనగర్లో ఇంటింటికి వెళ్లి ఈ కరపత్రాలు పంచుతూ మహాసభలకు వేలాదిగా తరలివచ్చి మహిళా సమస్యల పరిష్కారంలో



భాగస్వాములు కావాలన్నారు. ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలుచేయాలని, మహిళలపై జరుగుతున్న దాడులు, అత్యాచారాలు దేశంలో తీవ్రంగా పెరిగిపోతున్నాయని వాటికి అరికట్టేందుకు ఈ మహాసభల్లో చర్చించడం జరుగుతుందని, ఈ సభల్లో సీపీఎం పొలిట్బ్యూరో సభ్యులు బృందాకారత్ పాల్గొంటారని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కవులూరి నాగమణి, నూర్జన్, సుజాత, శ్రీదేవి, కుమారి, వెంకటరమణ, లలిత తదితరులు పాల్గొన్నారు.

# ఫ్లట్టర్ డిజిమేట్‌లో పెట్టుబడి పెట్టిన జీ మీడియా లిమిటెడ్

సోమాజిగూడ,అక్టోబర్14(ప్రజాజ్యోతి) : భారతదేశంలోని ప్రముఖ అతిపెద్ద న్యూస్ నెట్‌వర్క్‌లలో ఒకటైన జీ మీడియా కార్పొరేషన్ లిమిటెడ్ కంపెనీ పూర్తి యాజమాన్యంలోని అనుబంధ సంస్థ జీ ఆకాష్ న్యూస్ ప్రైవేట్ లిమిటెడ్, అవసరమైన అనుమతులు పొందిన తర్వాత, ఫ్లట్టర్‌హాడిజిమేట్ ప్రైవేట్ లిమిటెడ్లోహాపెట్టుబడి పెట్టడానికి ఒప్పందం కుదుర్చుకుందని సంస్థ ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఫ్లట్టర్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ సొల్యూషన్స్ టెక్నాలజీ ఎనేబుల్డ్ సేవలను అందించే వ్యాపారంలో ఉందని, పెట్టుబడి డిసెంబర్ 31, 2024 నాటికి పూర్తవుతుందని భావిస్తున్నట్లుగా కంపెనీ తెలిపిందని పేర్కొన్నారు. జీ మీడియా కార్పొరేషన్ లిమిటెడ్ 13.33 లక్షల వరకు కన్వర్టిబుల్ వారెంట్ల జారీ ద్వారా రూ. 200 కోట్ల వరకు నిధుల సమీకరణకు ఆమోదించిందని గుర్తుచేశారు. జీ మీడియా కార్పొరేషన్ లిమిటెడ్ భారతదేశంలోని ప్రముఖ అతిపెద్ద న్యూస్ నెట్‌వర్క్‌లలో ఒకటిగా 1 గ్లోబల్, 4 నేషనల్ 11 ప్రాంతీయ భాషా ఛానెల్‌లతో పాటు 3 డిజిటల్–ఓన్లీ ఛానెల్‌లు బహుళ డిజిటల్ బ్రాండ్‌లతో కూడిన 19 టీవీ న్యూస్ ఛానెల్‌ల ప్రత్యేక క్లస్టర్‌ను కలిగి ఉందన్నారు.

# మాల్డా డివిజన్ నుండి ఎమ్ఐసి ఎలక్ట్రానిక్స్ రైల్వే ఆర్డర్

ఖైరతాబాద్,అక్టోబర్14(ప్రజాజ్యోతి) : ఎల్ఈడీ వీడియో డిస్‌ప్లేల రూపకల్పన, అభివృద్ధి, తయారీలో ప్రపంచ అగ్రగామి సంస్థ ఎంఐసీ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ అభయ్‌పూర్‌లో సీఐబీని అందించడానికి తూర్పు రైల్వే జోన్‌లోని మాల్డా డివిజన్ నుండి అంగీకార పత్రాన్ని అందుకున్నట్లు ప్రకటించిందని సంస్థ ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గతంలో ఎస్జిఈ, ఎస్ఎ వద్ద టెలికాం ఆధారిత ప్రయాణీకుల సౌకర్యాల ఏర్పాటుకు ఈరోడ్‌లోని ఈఎల్ఎస్ లో ఫియోస్నెట్ ని అందించడానికి దక్షిణ రైల్వే జోన్‌లోని సేలం డివిజన్ నుండి అంగీకార పత్రాన్ని అందుకుందని, అమిరిత్ భారత్ స్టేషన్ స్కీమ్ కింద ఫిఎఫ్ ని కనెక్ట్ చేయడానికి 12 మీటర్ల వెడల్పు గల ఫుట్ ఓవర్‌బ్రిడ్జ్‌ను అందించడానికి సంబంధించి టెలికాం మెటీరియల్‌ని సరఫరా, ఇన్‌స్టాలేషన్, టెస్టింగ్ కమీషన్ కోసం కంపెనీ పశ్చిమ రైల్వే జోన్‌లోని రత్లాం డివిజన్ నుండి అంగీకార పత్రాన్ని అందుకుందని పేర్కొన్నారు. 30 జూన్ 2024 తో ముగిసిన త్రైమాసిక ఆదాయాలను నివేదించిందని, కంపెనీ కార్యకలాపాల నుండి దాని ఆదాయాన్ని రూ. 1071.46 లక్షలు, సంవత్సరానికి 53శాతం వృద్ధిని నమోదు చేసిందని పేర్కొన్నారు.

# ఉపాధి రంగాల్లో దివ్యాంగులకు అవకాశాలు తక్కువ

ఎదురవుతున్నాయని, శారీరకంగా వచ్చే లోపం మన చేతిలో లేదని అన్నారు. పోషకాహార లోపం, ప్రమాదం వల్ల వికలాంగులుగా మారే ప్రమాదం వుందన్నారు. అందుకే వాళ్లకు ఉపాది అవకాశాలు కల్పించేందుకు ఆన్‌లైన్ జాబ్ పోర్టల్‌ను ప్రారంభించామని మంత్రి




తెలిపారు. ప్రైవేటు ఉద్యోగాల్లో వికలాంగులకు రిజర్వేషన్లు పాటించాలని, దివ్యాంగులు కంపెనీల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదని, ఆన్‌లైన్ జాబ్ పోర్టల్‌లో రిజిస్టర్ చేసుకుంటే చాలని అన్నారు. సచివాలయంలో తెలంగాణ వికలాంగుల జాబ్ పోర్టల్‌ను మంత్రి సీతక్క ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మహిళా సంక్షేమ శాఖ డైరెక్టరెట్ హెల్ప్ లైన్‌లో పదిమందికి అపాయింట్మెంట్ ఆర్డర్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి వాకాటి కరుణ, వికలాంగుల సహకార కార్పొరేషన్ చైర్మన్ వీరయ్య, దివ్యాంగులు, వయోవృద్ధులు, సాధికారత శాఖా జేడీ శైలజ, వికలాంగ సంఘాల ప్రతినిధులు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. వారి అర్హతను బట్టి ఉద్యోగాలు వస్తాయని, అందుకోసమే పోస్టల్‌లో అందుబాటులోకి తెచ్చామని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. సంక్షేమ నిధుల నుంచి ఐదు శాతం దివ్యాంగులకు కేటాయిస్తున్నామని, ప్రైవేట్ ఉద్యోగాల్లో నాలుగు శాతం రిజర్వేషన్లు కల్పించాలని ప్రయత్నిస్తున్నామని మంత్రి సీతక్క అన్నారు. గతంలో ఒక శాతం ఉంటే దాన్ని నాలుగు శాతానికి పెంచెందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. ఇందిరమ్మ ఇండ్లు వంటి సంక్షేమ పథకాల్లో దివ్యాంగులకు రిజర్వేషన్లు పాటిస్తామని చెప్పారు. సంక్షేమం, విద్యా, ఉద్యోగ రంగంలో దివ్యాంగులకు చేయూతనిచ్చేందుకు ప్రభుత్వం కట్టుబడి వుందని స్పష్టం చేశారు. దివ్యాంగుల పరికరాల కోసం ఈ ఏడాది బ్జడెట్లో రూ. 50 కోట్లు వెచ్చిస్తున్నామన్నారు. దివ్యాంగులు అధికారుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదన్నారు. నేరుగా మాకే.. వారి సమస్యలను షేర్ చేయొచ్చునని, మెసేజ్ పాస్ చేస్తే చాలని.. వారి సమస్యలు పరిష్కరిస్తామని అన్నారు. బ్యాక్ లాగ్ పోస్టులను త్వరలో భర్తీ చేస్తామని, చాల కాలంగా పెండింగ్‌లో ఉన్న బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీ పక్రియ మొదలుపెట్టామని మంత్రి సీతక్క తెలిపారు. దివ్యాంగుల స్వయం ఉపాధి కోసం చేయూతనిస్తామని చెప్పారు. కాగా మహిళా శిశు సంక్షేమ డైరెక్టరేట్ కాల్ సెంటర్లో పదిమంది దివ్యాంగులకు మంత్రి సీతక్క అపాయింట్‌మెంట్ ఆర్డర్స్ అందజేశారు.

# మీ షోతో కుదిరిన మామ్ ఎర్త్ భాగస్వామ్య ఒప్పందం

## 12 నెలల్లో రూ.100కోట్ల ఎఆర్ఆర్ లక్ష్యం

జూబ్లీహిల్స్,అక్టోబర్14(ప్రజాజ్యోతి) : భారతదేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న వ్యక్తిగత సంరక్షణ బ్రాండ్‌లలో ఒకటైన మామ్ ఎర్త్ సంస్థ మీషోతో భాగస్వామ్యం కలిగి ఉందని సంస్థ ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా హొనాసా కన్స్యూమర్ లిమిటెడ్ సహ వ్యవస్థాపకుడు సీఈఓ వరుణ్ అలఘ్ మాట్లాడుతూ.. మామ్ ఎర్త్‌లో, మా వినియోగదారులకు అత్యంత అవసరమైన చోట మేము ఎల్లప్పుడూ ఉండటానికి ప్రయత్నిస్తున్నామని, నాణ్యత టాక్సిన్ లేని అందం వ్యక్తిగత సంరక్షణ కోసం మేము ఎక్కువ డిమాండ్‌ను చూస్తున్నామని, టైర్ 3 చిన్న మార్కెట్‌ల నుండి ఉత్పత్తులు మీషోతో ఈ భాగస్వామ్యం ఈ అంతరాన్ని మరింత తగ్గించడంలో మాకు సహాయపడుతోందన్నారు. కొత్త ప్రాంతాలలో ప్రాప్యత వినియోగదారుల నమ్మకాన్ని పెంపొందించడం ద్వారా మీషోపై 100 కోట్ల ఎఆర్ఆర్ సాధించాలనే మా లక్ష్యం కోసం మేము పని చేస్తున్నప్పుడు ఇది గణనీయంగా దోహదపడుతుందని పేర్కొన్నారు. సహ వ్యవస్థాపకుడు సీఈఓ విదిత్ ఆత్రే మాట్లాడుతూ.. మీషోలో, మా లక్ష్యం ఇంటర్నెట్ వాణిజ్యాన్ని ప్రజాస్వామ్యం చేయడం, ప్రతి భారతీయుడు ఎక్కడ నివసించినా, వారికి అధిక–నాణ్యత ఉత్పత్తులు అందుబాటులో ఉండేలా చూసుకోవడం అన్నారు. మీషో మాల్ ప్రారంభం అందం వ్యక్తిగత సంరక్షణ వంటి విభాగాల్లో బ్రాండెడ్ ఉత్పత్తులకు పెరుగుతున్న డిమాండ్‌కు వ్యూహాత్మక ప్రతిస్పందనగా మామ్ ఎర్త్ ని మా ప్లాట్‌ఫారమ్‌కు స్వాగతించినప్పటి నుండి, మేము మా దుకాణదారులతో అద్భుతమైన దర్‌లలో అద్భుతమైన పెరుగుదలను చూశామని పేర్కొన్నారు. ఇటీవల ముగిసిన మెగా బ్లాక్‌బస్టర్ సేల్ సమయంలో ఆర్డర్‌లలో 226% పెరుగుదలతో, మీషోలో మామార్త్ అసాధారణమైన వృద్ధిని సాధించింది. మామ్ ఎర్త్ రైస్ ఫేస్ వాష్, మామార్త్ విటమిన్ సి డైలీ గ్లో ఫేస్ క్రీమ్ మామ్ ఎర్త్ ఆనియన్ షాంపూ వంటి ప్రసిద్ధ ఉత్పత్తుల ద్వారా మా ఆఫర్‌ల యొక్క బలమైన ఆకర్షణను ప్రదర్శించడం ద్వారా ఈ డిమాండ్ పెరిగిందన్నారు.

# రూ.100కోట్ల క్యూఐపిని ఆమోదించిన శ్రేష్ఠ ఫిన్‌వెస్ట్ బోర్డ్

ఖైరతాబాద్,అక్టోబర్14(ప్రజాజ్యోతి): రసీదుకు లోబడి రూ.100కోట్లకు మించని మొత్తానికి ఈక్విటీ షేర్లను జారీ చేయడం ద్వారా నిధుల సమీకరణకు ఆర్థిక పరిష్కారాలలో అగ్రగామిగా ఉన్న శ్రేష్ఠ ఫిన్‌వెస్ట్ లిమిటెడ్ బోర్డు ఆమోదం తెలిపిందని సంస్థ ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కంపెనీ సభ్యుల ఆమోదం, ఇతర నియంత్రణ చట్టబద్ధమైన ఆమోదాలతో సహా అవసరమైన రూ.93కోట్ల ఇష్యూ ధర కన్వర్టిబుల్ వరకు ఇష్యూని బోర్డు ఆమోదించిందని తెలిపారు. సంస్థ వాటాదారులకు ఇతర అవసరమైన ఆమోదాలకు లోబడి, ప్రాధాన్యత ఆధారంగా పెట్టుబడిదారులకు వారెంట్‌కు రూ.1.05 చొప్పన రూ. 200 కోట్ల వరకు ఉన్న మొత్తం మొత్తానికి ఒక్కోదానికి రూ 1/- ముఖ విలువ కలిగిన ఈక్విటీ షేర్ల సంఖ్యను జారీ చేయడం ద్వారా నిధుల సమీకరణకు తమ బోర్డు ఆమోదం తెలిపిందని కంపెనీ ప్రకటించిందని పేర్కొన్నారు. కంపెనీ 30 జూన్ 2024తో ముగిసిన త్రైమాసికానికి అద్భుతమైన ఆదాయాలను ప్రకటించిందని తెలిపారు. శ్రేష్ఠ ఫిన్‌వెస్ట్ లిమిటెడ్ (శ్రేష్ఠ) ఫెలిక్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (ఫెలిక్స్) మధ్య ఇప్పటికే ఉన్న వ్యాపార ఏర్పాటుకు కొనసాగింపుగా, పునరుత్పాదక ఇంధనం సుస్థిరత కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లే లక్ష్యంతో ఫెసిలిటీ అగ్రిమెంట్‌పై సంతకం చేయడం ద్వారా మళ్లీ చేతులు కలిపినట్లు కంపెనీ ఇంతకుముందు ప్రకటించిందని, సుస్థిర అభివృద్ధి లక్ష్యంగా పునరుత్పాదక ఇంధనం స్వచ్ఛమైన నీటి సంబంధిత ప్రాజెక్టులలో రుణాలు ఇవ్వడానికి శ్రేష్ఠ మరింత విస్తరిస్తుందని పేర్కొన్నారు. సురక్షితమైన అధిక నాణ్యత కలిగిన టోకు రుణాల పోర్ట్‌ఫోలియోను నిర్ధారిస్తూ, బలమైన నగదు ప్రవాహాల మద్దతుతో నిర్మాణాత్మక క్రెడిట్ ఉత్పత్తులకు కంపెనీ ప్రాధాన్యతనిస్తుందని పేర్కొన్నారు.

# హెజ్బొల్లా భీకర దాడి..

మొదటిపేజీ తరువాయి..

ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్ (ఐడీఎఫ్) మాత్రం అత్యంత మేటి అని చెప్పక తప్పదు. చాలా చిన్న దేశానికి చెందినదే అయినా..ఐడీఎఫ్ చూపే తెగువ మామూలు స్థాయిలో ఉండదు. అయితే, తాజాగా ఐడీఎఫ్ చీఫ్ నే హతమార్చింది హెజ్బొల్లా అని అంటున్నారు. ఆ దేశంలోని బిన్యమిన ప్రాంతంలో ఉన్న సైనిక స్థావరమే లక్ష్యంగా హెజ్‌బొల్లా మానవ రహిత విమానాలు చేసిన దాడిలో నలుగురు ఇజ్రాయెల్ సైనికులు చనిపోయారని, దాదాపు 67 మంది గాయపడినట్లు తెలుస్తోంది. అయితే, ఐడీఫ్ అధిపతి, లెఫ్టినెంట్ జనరల్ హెర్జిహాలేవి కూడా మృతుల్లో ఉన్నట్లు ప్రచారం మొదలైంది. అమెరికా కామెంటేటర్ జాక్సన్ హింక్లె సైతం దీనిని ప్రస్తావించడంతో గగ్గోలు రేగింది. ధ్రువీకరించిన (వెరిఫైడ్) ఎక్స్ ఖాతాల్లోనూ ఇదే ప్రచారమైంది. అయితే, కొద్దిసేపటి తర్వాత ఈ ప్రచారం తప్పంటూ జెరూసలెం పోస్టు కథనం ప్రచురించింది. హెజ్బొల్లా మానవ రహిత విమానాలు/డ్రోన్లు చేసిన దాడి ఇప్పటివరకు ఇజ్రాయెల్ పై జరిగిన అతిపెద్ద దాడుల్లో ఒకటిగా పేర్కొంటున్నారు. ఈ ప్రదేశం ఐడీఎఫ్ గోలాన్ బ్రిగేడ్ ట్రైనిస్ సెంటర్ లోని మెస్ గా చెబుతున్నారు. కాగా, డ్రోన్ల దండుగా రావడంతో ఇజ్రాయెల్ ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలు ఏం చేయలేకపోయినట్లు తెలుస్తోంది. ఐడీఎఫ్ ప్రతినిధి హగారీ మాత్రం.. యుద్ధంపై తమకు పూర్తిగా పట్టు ఉందని ప్రకటించారు. ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థను మానవ రహిత విమానం ఎలా తప్పించుకొందో దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు. లక్షన్నర రాకెట్లు హెజ్బొల్లా సొంతం. అయితే, దాని దగ్గర ఉన్న మిర్సాద్–1 రకం చాలా కీలకంగా చెబుతారు. దీంతోనే తాజాగా దాడి చేసిందని తెలుస్తోంది. 3 వేల మీటర్ల ఎత్తు దాకా ఎగురుతూ 40 కేజీల పేలుడు పదార్థాలతో ఈ డ్రోన్ 120 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలపై గంటకు 370 కిలోమీటర్ల వేగంతో దాడి చేస్తుందట. ఇరాన్ సూసైడ్ డ్రోన్ మొహాజిర్–2 శ్రేణికి చెందినది మిర్సాద్–1.. హెజ్‌బొల్లా



ప్రధాన డ్రోన్. రెండేళ్లుగా వాడుతోంది. ఉగ్ర సంస్థ భారీ సంఖ్యలో రాకెట్లతో కలిపి మిర్సాద్–1 డ్రోన్లను ప్రయోగించిందని.. అందుకే ఇజ్రాయెల్ అడ్డుకోలేకపోయిందని నిపుణులు చెబుతున్నారు. ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలను డ్రోన్లు తప్పించుకోవడం తొలిసారి అని ఇజ్రాయెల్ చెప్పింది. తమ డిఫెన్స్ ఫోర్స్ చీఫ్ చనిపోతే ఇజ్రాయెల్ ప్రతీకారం ఎలా ఉంటుందో ఊహించలేం.. దీనికి అమెరికా కూడా తోడుగా వస్తుంది. అసలే ఇరాన్ పై రేపోమాపో దాడి చేసేలా, వారి అణు స్థావరాలను లక్ష్యం చేసుకునేలా ఉంది ఇజ్రాయెల్. ఈ క్రమంలో ఐడీఎఫ్ చీఫ్ మరణం వారిని విపరీతంగా రెచ్చగొట్టినట్లే అవుతుంది.

# క్యాట్‌ను ఆశ్రయించిన ఐఏఎస్‌లు

మొదటిపేజీ తరువాయి..

ఆశ్రయించారు. ఈ మేరకు వాకాటి కరుణ, వాణి ప్రసాద్, ఆమ్రపాలి, సృజన వేర్వురుగా క్యాట్‌లో పిటిషన్లు దాఖలు చేశారు. డీవోపీటీ ఉత్తర్వులను రద్దు చేయాలని ఐఏఎస్ అధికారులు కోరారు. తెలంగాణలోనే కొనసాగేలా ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. అధికారుల పిటిషన్లపై క్యాట్ మంగళవారం విచారించే అవకాశం ఉన్నట్లు తెలుస్తున్నది. ఏపీ విభజన నేపథ్యంలో తెలంగాణ, ఏపీ రాష్ట్రాలకు కేంద్రం ఐఏఎస్, ఐపీఎస్ అధికారులను కేంద్రం సర్దుబాటు చేసింది. ఈ సమయంలో ఐఏఎస్ అధికారులను ఏపీ, తెలంగాణ కేడర్‌లకు కేటాయించింది. అయితే, ఇందులో కొందరు అధికారులు తమను ఏపీ కేడర్‌కు కేటాయించడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. తెలంగాణ కేడర్‌గా గుర్తించాలని కోరుతూ పలు కారణాలను చూపించారు. అయితే, ఈ విషయంలో సెంట్రల్ అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ క్యాట్‌ను ఆశ్రయించగా.. అధికారుల అభ్యర్థనను క్యాట్ పరిగణలోకి తీసుకున్నది. అయితే, ఈ తీర్పును డీఓపీటీ తెలంగాణ హైకోర్టు సవాల్ చేసింది. 2023 మార్చిలో పిటిషన్‌పై విచారించింది. అధికారుల అభ్యర్థనను పరిశీలించాలని కేంద్రాన్ని ఆదేశించింది. దీంతో దీపక్ ఖండేకర్ ఏకసభ్య కమిషన్‌ను కేంద్రం ఈ ఏడాది మార్చి 21న ఏర్పాటు చేసింది. కమిటీ ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల అభ్యర్థనలను పరిశీలించింది. వ్యక్తిగతంగానూ విచారించి.. అభ్యర్థనలను తిరస్కరించింది. ఈ క్రమంలో డీఓపీటీ ఏపీ కేడర్‌కు కేటాయించిన ఆలిండియా సర్వీస్ అధికారులను ఏపీ కేడర్‌కు వెళ్లాల్సిందిగా ఇటీవల ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నెల 16లోగా ఏపీలో రిపోర్ట్ చేయాలని డీఓపీటీ స్పష్టం చేసింది. అయితే, డీఓపీటీ ఆదేశాలను సవాల్ చేస్తూ నలుగురు అధికారులు క్యాట్‌ని ఆశ్రయించారు.

# బిఆర్ఎస్ బాటలోనే కాంగ్రెస్ పాలన

మొదటిపేజీ తరువాయి..

బీఆర్ఎస్ తరహాలోనే వ్యవహరిస్తుందని కేంద్ర మంత్రి విమర్శించారు. ప్రతి 10 సంవత్సరాలకు ఒకసారి బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహిస్తామని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. 2014 లో బీజేపీ సభ్యత్వ సేకరణ తర్వాత 2024 లో చేస్తున్నామన్నారు. సభ్యత్వ నమోదు సమీక్ష సమావేశానికి హాజరైన మంత్రి మాట్లాడారు. నూతనంగా గ్రామీణ మండల జిల్లా వ్యాప్తంగా నూతన కమిటీ సేకరణ ఏర్పాటు చేస్తామన్నారు. పేదలకు ఇళ్లు కట్టకుండా పేదల ఇళ్లను కూల్చేన్న ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీదన్నారు. అతి తక్కువ సమయంలో ప్రజల వ్యతిరేకతను కాంగ్రెస్ ప్రభుత్వం కూడగట్టుకుందని తెలిపారు. మిగులు బడ్జెట్ ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని కెసిఆర్ అప్పుల పాలు చేశారని కాంగ్రెస్ ప్రభుత్వం మూసి సుందరీకరణ పేరుతో రూ.లక్ష 80 వేల కోట్ల బడ్జెట్ కేటాయించి ఇంతవరకు డీపీఆర్ తయారు చేయలేదన్నారు. కాంగ్రెస్‌పై వ్యతిరేకతతోనే హర్యానా రాష్ట్రంలో బీజేపీకి ప్రజలు పట్టం కట్టారన్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ సహకరించకుండా ముందుకు పోనున్నట్లు తెలిపారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత జమ్మూ కాశ్మీర్ లో బీజేపీకి గణనీయంగా ఓట్ల శాతం పెరిగిందని పార్టీని కొనియాడారు.

ముస్లింలు అధికంగా ఉన్న ప్రాంతాల్లో బీజేపీకి అధిక ఓట్లు రావడం విశేషమన్నారు. దేశవ్యాప్తంగా ఆధ్యాత్మిక పర్యాటకం పెరుగుతోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. మోదీ ప్రధాని అయ్యాక ఆలయాల రూపురేఖలు మారుతున్నాయని చెప్పారు. భద్రాచలం, రామప్ప, జోగులాంబ, బల్కంపేట ఆలయాలను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. వరంగల్ భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న అనంతరం కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. వెయ్యి స్తంభాల మండపంలో పూజా కార్యక్రమాలు ప్రారంభించామన్నారు. దేశ వ్యాప్తంగా 150



దేవాలయాలకు పూర్వవైభవం తీసుకొస్తున్నాం. ఇప్పుడు యువత కూడా పెద్ద సంఖ్యలో ఆలయాలకు వస్తున్నారు. దేశవ్యాప్తంగా ఆధ్యాత్మిక వాతావరణం పెరుగుతోంది. పెద్దలపై గౌరవం, దేశభక్తి, సమాజంపై బాధ్యత పెంచుకోవాలి. మరింత అంకితభావం, చిత్తశుద్ధితో దేశాభివృద్ధికి కృషి చేస్తాం. మోదీ ప్రభుత్వ హయాంలోనే రామప్ప దేవాలయానికి యునెస్కో గుర్తింపు వచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో భద్రకాళి ఆలయాన్ని అభివృద్ధి చేస్తామని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

# నేడు దామగుండం అడవిలో రాడార్ స్టేషన్ శంకుస్థాపన

శంకుస్థాపన కార్యక్రమం చేపట్టనున్నారు. ముందుగా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జాతీయ భద్రత, ఇంటలిజెన్స్ సెక్యూరిటీ బృందాలతో జిల్లా కలెక్టర్



ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి, నావికాదళ అధికారులు సమావేశాన్ని నిర్వహించి తగు సూచనలు, సలహాలు చేశారు. శంకుస్థాపన చేపట్టే కార్య స్థలాన్ని, వికారాబాద్ కలెక్టరేట్లోని హెలిప్యాడ్ పనులను అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్ , సుధీర్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి లు పాల్గొన్నారు.

# డోనాల్డ్ ట్రంప్‌పై మరోమారు హత్యాయత్నం

మొదటిపేజీ తరువాయి..

రెండు గన్‌లతో సంచరిస్తున్నట్లుగా తమకు సమాచారం అందిందని సీక్రెట్ సర్వీసెస్ పేర్కొన్నాయి. నిందితుడిని అదుపులోకి తీసుకున్నామని, అతడిని లాస్‌వెగాస్‌కు చెందిన వేం మిల్లర్(49)గా గుర్తించామని పోలీసులు పోలీసులు పేర్కొన్నారు. అయితే ట్రంప్‌నకు, ర్యాలీకి హాజరైన వారికి గానీ ఎలాంటి ముప్పు వాటిల్లలేదని వెల్లడించారు. నిందితుడు నకిలీ ప్రెస్‌కార్డు, ఎంట్రీ పాస్‌తో ర్యాలీ వేదికకు సమీపంలో లోడ్ చేసిన షాట్‌గన్, హ్యాండ్‌గన్, హై కెపాసిటీ గల మ్యాగజైన్‌తో తిరుగుతుండగా, అతడిని అదుపులోకి తీసుకున్నామని పోలీసులు తెలిపారు. అంతేకాకుండా నిందితుడు ప్రభుత్వానికి వ్యతిరేకంగా పనిచేసే మితవాద సంస్థలో సభ్యుడిగా ఉన్నట్లు గుర్తించామన్నారు. సీక్రెట్ సర్వీసెస్ సహాయంతో ట్రంప్‌పై జరగబోయే మరో హత్యాయత్నాన్ని ఆపగలిగామని అన్నారు.

రివర్‌సైడ్ కౌంటీ షెరీఫ్ డిపార్ట్‌మెంట్ వెల్లడించిన వివరాల ప్రకారం నిందితుడు శనివారమే జైలు నుంచి బెయిల్‌పై విడుదలయ్యాడని, అతడి వాహనానికి కూడా రిజిస్ట్రేషన్ లేదని పేర్కొన్నారు. కారులో మందుగుండు సామగ్రి, తుపాకులు లభించాయన్నారు. నకిలీ పాస్‌పోర్ట్, డ్రైవింగ్ లైసెన్స్ సైతం ఉండటం తో హత్య అనంతరం విదేశాలకు పారిపోవడానికి ఏర్పాట్లు చేసుకున్నట్లు పోలీసులు అనుమాని స్తున్నారు. అయితే విచారణలో భాగంగా నిందితుడు మాట్లాడుతూ.. తనపై వస్తున్న ఆరోపణలను కొట్టిపడేశాడు. తాను ట్రంప్‌నకు మద్దతుదారుడినని పేర్కొన్నాడు. తన వద్ద ఉన్న ఆయుధాలను 2022లో వ్యక్తిగత రక్షణ కోసం కొనుగోలు చేసినట్లు వెల్లడించాడు. వాటిని తీసుకొని బట్లర్ ప్రాంతం మీదుగా వెళ్తున్న సమయంలో పోలీసులు దాడి చేసి, బలవంతంగా తన వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారని నిందితుడు ఆరోపించాడు. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేస్తున్న అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై దుండగులు పలుమార్లు హత్యాయత్నానికి పాల్పడ్డారు. గత జులైలో అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పెన్సిల్వేనియాలోని బట్లర్‌లో ప్రచార సభ నిర్వహించారు. ఆ సమయంలో థామస్ మాథ్యూ క్రూక్స్ అనే యువకుడు ట్రంప్‌పై కాల్పులు జరిపాడు. ఆ కాల్పుల్లో ట్రంప్ కుడి చెవి పైభాగం నుంచి తూటా దూసుకెళ్లింది. వేగంగా స్పందించిన అమెరికా సీక్రెట్ సర్వీస్ సిబ్బంది ఆయన్ను కాపాడారు. మరోసారి ఎ÷–లోరిడాలోని వెస్ట్ పామ్‌బీచ్‌లో ట్రంప్ గోల్ఫ్ ఆడుతుండగా ట్రంప్‌పై హత్యాయత్నం చోటుచేసుకుంది. ఫెన్సింగ్ నుంచి నిందితుడు తుపాకీతో రావడాన్ని గమనించి భద్రతా బలగాలు కాల్పులు జరిపారు. ఆ వెంటనే నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు.

# సమాజ శ్రేయస్సులో సంస్థల పాత్ర

మొదటిపేజీ తరువాయి..

అకాడమీ ఆఫ్ సైన్సెస్ ఈ అవార్డును ప్రకటించింది. మసాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీకి చెందిన డారన్ ఏస్‌మోగ్లు, సిమన్ జాన్సన్, యూనివర్సిటీ ఆఫ్ చికాగోకు చెందిన జేమ్స్.ఎ.రోబిన్‌సన్‌లకు ఈ యేటి ఎకనామిక్స్ నోబెల్ దక్కింది. సమాజ శ్రేయస్సును నిర్ణయించడంలో సంస్థల పాత్రపై వీరు చేసిన అధ్యయనానికి గానూ నోబెల్ బహుమతి దక్కింది. గతేడాది కూడా ఆర్థికశాస్త్రంలో ముగ్గురికి నోబెల్ పురస్కారం దక్కింది. బెన్ ఎస్ బెర్నాంకి, డగ్లస్ డబ్ల్యూ. డైమండ్, ఫిలిప్ హెచ్.దిబ్విగ్‌లు నోబెల్‌ను అందుకున్నారు. బ్యాంకులు, ఆర్థిక సంక్షోభాలపై ఈ ముగ్గురు పరిశోధనలు చేశారు. ఆర్థిక సంక్షోభాల వేళ బ్యాంకుల పాత్ర ఎంత ముఖ్యమైందన్న విషయాన్ని ఈ ముగ్గురూ తమ పరిశోధనల్లో వెల్లడించారు. బ్యాంకులు దివాళా తీయకుండా ఉండేందుకు ఈ స్టడీ చాలా కీలకమైందని నోబెల్ కమిటీ అభిప్రాయపడింది. కాగా, స్వీడన్‌కు చెందిన శాస్త్రవేత్త ఆల్‌ఫ్రెడ్ నోబెల్ పేరు మీదుగా ప్రపంచంలో వివిధ రంగాల్లో విశేష సేవలందించిన వారికి ఏటా ఈ అవార్డును ప్రదానం చేస్తోన్న విషయం తెలిసిందే. 1896లో ఆల్‌ఫ్రెడ్ నెబెల్ మరణించగా.. 1901 నుంచి ఆయన జ్ఞపకార్థం ఆయన ట్రస్ట్ ద్వారా ఈ అవార్డులను ప్రదానం చేస్తున్నారు. ఈ ఏడాది ఇప్పటికే వైద్య, భౌతిక, రసాయన శాస్త్రాల్లో, సాహిత్యంలో నోబెల్ గ్రహీతల పేర్లను ప్రకటించిన విషయం తెలిసిందే. ఇవాళ అర్థశాస్త్రంలో నోబెల్ బహుమతిని ప్రకటించారు. ఈ అవార్డు గ్రహీతలకు 11 లక్షల స్వీడిష్ క్రోనర్ (10 లక్షల డాలర్లు) నగదు అందుతుంది.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967